ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారము, జూలై 19, 2002

11శా. స. VIII స. వాల్యూం -- *VI* నంబరు -- 5

శకసంవత్సరము - 1924, ఆషాఢం - 28

**FRIDAY, THE 19th JULY, 2002**

**11 L.A. VIII S. VOL-- VI No. - 5**

***28- ASHADH , 1924 - S.E.***

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ షాబాష్ఖాన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( ఎనిమిదవ సమావేశము : ఐదవరోజు )**

**శుక్రవారము, జూలై 19, 2002**

**సభ ఉ. గం. 8 .30 ని. లకు సమావేశమైంది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. సభా కార్యక్రమము
5. జీరో అవర్
6. అర్జీల సమర్పణ
7. సభాసమక్షంలో ఉంచిన పత్రములు
8. ప్రభుత్వ బిల్లులు
    1. 2002, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలు కలిగించు (సవరణ) బిల్లు
    2. 2002, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (రెండవ సవరణ)

(ప్రవేశపెట్టబడినవి)

9. అనధికార తీర్మానము

    నీటిపారుదల ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేయుట గురించి

10. 304 వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

    హైదరాబాదు జిల్లాలో మెట్రిక్ అనంతం విద్యార్థి వేతనాల వమొత్తాలను దుర్వినియోగ పరచుట గురించి

-------

## సభా కార్యక్రమము

**(సభ సమావేశమవగానే కాంగ్రెస్, సి.పి.ఐ.(ఎం), టి.ఆర్.ఎస్. పార్టీల సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలుచుని, తాము ఇచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్లపై మాట్లాడటానికి ప్రయత్నించారు)**

MADAM SPEAKER: 1) There is an adjournment motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding misuse of M.P. Constituency development funds by Sri B.Vnkateswarlu, M.P., Hanamkonda and Sri Chada Suresh Reddy, M.P., Warangal, by constructing guest house, swimming pool etc., for their personal use, denying the development of the Constituency,

2) There is another adjournment motion given notice of by Sri K.Chandrasekhara Rao and others, regarding misuse of M.P. Constituency development funds by Sri B.Venkateswarlu, M.P., Hanamkonda and Sri Chada Suresh Reddy, M.P., Warangal, by constructing guest house, swimming pool etc., for their personal use, denying the development of the Constituency, and

3) There is also another adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah and another regarding forcible collection of electricity charges and recovery of loans by Cooperative Banks in 900 and above Mandals declared as drought areas in spite of Central Bank directions, thereby making the farmers agitate besides attempting to commit suicides.

All the adjournment motions are disallowed.

**( కాంగ్రెస్, టి.ఆర్.ఎస్. పార్టీల సభ్యులు 'ఆంధ్ర భూమి' దిన పత్రిక జిరాక్స్ ప్రతులను అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శించారు.)**

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్) : రైతులను నిర్బంధ వసూళ్లతో చంపేస్తున్నారు. మేము ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్ పై చర్చకు అనుమతించండి.

MADAM SPEAKER: I will not allow. Please come in another form. I will examine. 24వ తేదీన ఎట్లాగూ డిస్కషన్ వుంది కదా.

శ్రీ ఎన్.రఘు వీరా రెడ్డి (మడకశిర): మేడమ్, హనుమ కొండ, వరంగల్లు ఎం.పి.లు కాన్స్టిట్యువెన్సీ డెవలప్మెంట్ ఫండ్స్ను మిస్ యూజ్ చేసి, వారు స్విమ్మింగ్ పూల్స్ పెట్టుకుని ఇళ్లు కట్టుకున్నారు. ఇదెంత అన్యాయమో చూడండి. పేపర్లలో వచ్చింది జస్ట్ ఎపిసోడ్ నెం.1 మాత్రమే. ఇంత ఓపెన్గా, ఇంత బ్లాటెంట్గా వారు ఫండ్స్ మిస్యూజ్ చేస్తుంటే, ఈ విషయంపైన మీరు చర్చకు అనుమతించాలి.

SRI PONNALA LAKSHMAIAH (Jangaon): Madam, we want to discuss. This is only a tip of an iceberg of their misdeeds.

MADAM SPEAKER: Please come in another form. I will look into it. You have important points to discuss on the Floor of the House today.

శ్రీ కె.చంద్రశేఖర రావు (సిద్ధిపేట) : నేను సబ్జక్ట్ మాట్లాడను. I want to communicate to you some important issue. Please give me mike.

శ్రీ ఎన్.రఘు వీరా రెడ్డి : ప్రభుత్వాన్ని కనీసం స్టేట్మెంట్ అయినా ఇవ్వమనండి.

MADAM SPEAKER: Please come in another form. I will examine it. There are so many important issues to be discussed. స్కాలర్షిప్స్ మీద, పనికి ఆహార పథకం మీద, మాట్లాడవలసిన ఇంపార్టెంట్ ఇష్యూస్ ఇంకా చాలా వున్నాయి. Let us go to Question Hour. Please coopeate with the Chair.

శ్రీ ఎన్.రఘు వీరా రెడ్డి : వారిని కనీసం స్టేట్మెంట్ అయినా ఇవ్వమని చెప్పండి.

MADAM SPEAKER: Please come in another form.

శ్రీ ఎన్.దివాకర రావు (తాడిపత్రి): నియోజక వర్గం కోసం ఇచ్చిన డబ్బులతో ఆయన స్విమ్మింగ్ పూల్ కట్టించుకున్నాడు. ఎంత అన్యాయమండీ ఇది.

SRI N. RAGHUVEERA REDDY: We know very well that it will not come. Is it not the responsibility of the Government to react on this?

MADAM SPEAKER: Please come in another form. Let me examine it. I cannot compel them to give a statement.

శ్రీ ఎన్.దివాకర రావు ః అది రాష్ట్ర ప్రజలకు సంబంధించింది, నియోజక వర్గ ప్రజల అభివృద్ధికి సంబంధించింది. మన దేశంలో ప్రజాస్వామ్యం ఎట్లా వుందో చూడ ండి. మీరు అవకాశం ఇవ్వకపోవడం ఎంత వరకూ న్యాయమండి?

మేడమ్ స్పీకర్ ః మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి. ఐ డోన్ట్ అలౌ యు. అప్పుడే 5 నిమిషాలు అయిపోయింది. ప్లీజ్ కోపరేట్ విత్ ది చెయిర్.

శ్రీ ఎన్.దివాకర రావు ః చాలా ప్రాంతాలలో ఈ విధంగా మిస్ యూజ్ అవుతున్నాయి. అభివృద్ధి నిధులు నిరుపయోగంగా మారుతున్నాయి. దీని మీద చర్చ జరగాలి. ఏ ప్రజా ప్రతినిధీ, ఎం.పీ., తప్పు చేయకుండా వుండే విధంగా ఇక్కడ డిస్కస్ చేయాలి.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః ప్రభుత్వం ప్రతి చిన్న పాయింట్‌కీ రియాక్ట్ అవుతుంది. ఇక్కడ ఇంత పెద్ద తప్పు జరిగితే, is it not the responsibility of the Government to give at least a statement? మీకు ఇవన్నీ తెలుసు. You please direct the Government to come out with a statement. You please assure us. We will see.

మేడమ్ స్పీకర్ ః మీరు ఇంకొక ఫార్మ్‌లో వస్తే, ఐ విల్ ఎగ్జామిన్ ఇట్. ప్రయారిటీస్ వున్నాయి. మీరే ఆలోచించండి. నేను ఆల్‌రెడీ చెప్పాను, ఇంకొక ఫార్మ్‌లో రమ్మని. నిన్న ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తే చెప్పాను. ఈవాళ 304 క్రింద ఇస్తానని నిన్నే చెప్పాను.

SRI N. RAGHUVEERA REDDY: Please direct the Government to give a statement.

శ్రీ ఆర్. పాపారావు(సిరిసిల్ల) ః పోనీ ఈవాళ కాకపోతే రేపైనా ఇవ్వండి. అన్‌నెససరీగా టైమ్ వేస్ట్ అవుతోంది.

మేడమ్ స్పీకర్ ః మీరు ఇంకొక ఫార్మ్‌లో వస్తే కదా ఇచ్చేది. ఎవరు టైమ్ వేస్ట్ చేస్తున్నారో ఆలోచించండి. మీరు ఇంకొక ఫార్మ్‌లో రాకపోతే ఎట్లా ?

SRI PONNALA LAKSHMAIAH: If we come in another form, there is no chance of getting it.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః మీరు స్టేట్‌మెంట్ ఇప్పించండి.

ఉ.8.40

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- ఉ.9.30 కి సింగల్ సప్లిమెంటరీలను అలౌ చేయను. మీరు మరో ఫామ్‌లో రండి. నేను ఎగ్జామిన్ చేస్తాను.

SRI PONNALA LAKSHAMAIAH: Let us not send a wrong signal from this House. Let the Govenment make a statement, Madam.

శ్రీ కె.చంద్రశేఖరరావు :- మాకు మైక్ ఇవ్వండి. మేము మీకు ఏ విషయమైనా కమ్యునికేటచేయాలంటే ఎట్లా చేయాలి.

( అంతరాయం )

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి :- ఎమ్.పి. ఫండ్స్‌ని మిస్‌యూజ్ చేస్తున్నారు. మంత్రి గార్ని స్టేట్‌మెంట్ ఇవ్వమంటున్నాను.

డా.జి.చిన్నారెడ్డి (వనపర్తి):- పేద వారికి మంచినీటి సౌకర్యాలు కల్పించమంటే డబ్బు లేదంటారు. ఎమ్.పి.లు స్విమ్మింగ్‌పూల్స్ కట్టుకొంటున్నారు.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- క్వశ్చన్ అవర్‌ని నేను ఉ. 9.30 ని. లకు ముగిస్తాను. I will close exactly at 9.30 a.m. I will not allow even single supplementaries. Please come in another form.

శ్రీ ఆర్.సాపారావు :- మీరు అస్యూరెన్స్ ఇస్తే మేము అనథర్ ఫామ్ లో వస్తాము.

DR. M. THIPPESWAMY (Palamaner): Let the Hon'ble Chief Minister come. Let him give a statement.

( అంతరాయం )

DR. Y.S.RAJASEKHARA REDDY(Pulivendula): I do'nt want to speak on the subject. I will give a suggestion. అధ్యక్షా, ఇటువంటి సమస్య వచ్చినప్పుడు ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడమన్నది ఆనవాయితి గా జరిగేది. I definitely think that the Government will come forward with a statement. ఒకవేళ అది వీలుకాకపోతే, మీరు మరో ఫామ్‌లో రండి అని అనడం కుడా సబబే. కానీ, మీరు గమనిస్తున్నారు, ఈ సభలో క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత ఏదో ఒక్క 304 కంటె మరొకటి రావడం లేదు. ఆ 304లు by way of rotation వస్తే ఒకటో, రెండో తప్ప మా పార్టీకి రావు. ఎందుకంటే డ్రౌట్ విషయమ్మై ఒకరోజు, ముఖ్యమంత్రి గారి పెండింగ్ హామీల పై మరో రోజు చర్చకు వస్తాయి. మీరు ఈ అంశాన్ని చర్చించడానికి మరో ఫామ్‌లో రమ్మంటే ఎస్.ఎన్.క్యు. రూపకంగానే రావాల్సి ఉంటుంది. ఎస్.ఎన్.క్యూ. నిమిత్తం వారం రోజుల ముందు నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. నేడు మేము నోటీసు ఇస్తాము. వచ్చే శుక్రవారము అది వస్తుంది. First option is ఒకవేళ స్టేట్‌మెంట్‌కి if the Government is not coming forward only option left to us is S.N.Q. నేడు మేము నోటీసు ఇస్తాము. వచ్చే శుక్రవారము అది వస్తుంది. అప్పుడైనా అది వచ్చేట్లు చూడండి.

మేడమ్ స్పీకర్ :- ఎస్.ఎన్.క్యు. విషయమ్మై ఎప్పుడు వస్తుంది, ఎన్ని రోజుల ముందు నోటీసు ఇవ్వాలి, ఎట్లా ఇవ్వాలి అన్న విషయాలన్ని మీకు బాగా తెలుసు. You come in another form. I will definitely examine it. మీకు రూల్ 74, 304లో ఉన్నాయి. హౌజ్ అంతా కో-ఆపరేట్ చేస్తే మనము అనుకొన్న ప్రకారంగా ఎజండా పూర్తి చేయవచ్చు. మనం రోజూ, రెండు 304లు, రూల్ 74లపై డిస్కస్ చేసుకోవచ్చు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మీరు చూస్తున్నారు. నిన్న 304 పై చర్చను మూడు గంటలకుపైగా లాగారు. కావాలనే రోజూ ఒక 304 పైనే చర్చ జరపాలని, మరో 304 చర్చకు రాకుడదనేది నిర్ణయమ్మైపోయినట్టుగా ఈ సభ వ్యవహరిస్తోంది.

MADAM SPEAKER: You can do one thing. After Zero Hour I will call all the Floor Leaders to my chamber. ఎంత సమయం మనం రూల్ 304,74 నిబంధనలపై చర్చించడానికి కేటాయించుకోవాలి, చర్చించుకొని ఆ ప్రకారంగా సభని నడిపించుకొందాము. అప్పుడు ప్రతి రోజు రెండు 304 అంశాలు, రెండు రూల్ 74 అంశాలు ప్రస్తావించుకోవచ్చు. I wil call all the Floor Leaders to my chamber.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

## హాఫీజ్‌పేట రైల్వే లైను మీదుగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం

ప్రశ్న నెం. 31(4552-జడ్)

శ్రీ కె. సత్యనారాయణ (సంగారెడ్డి) - గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాం తెలియజేస్తారా :

అ) 9వ నెంబరు జాతీయ రహదారి నుండి హైటెక్ సిటీకి వెళుతున్న హాఫీజ్‌పేట రోడ్డులోన రైల్వే లైనుపై ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలనే ప్రతిపాదన ఏ దైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా ?
ఆ) అయితే, ఈ పథకాన్ని ఎప్పుడు అమలు చేస్తారు?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ):**

అ) అవునండి.
ఆ) ఈ వంతెనను పూర్తి చేయడానికి 18 మాసాల కాలాన్ని తగు విధంగా నిర్ణయిస్తూ, 26.2.2002 తేదీన పనిని ప్రారం భించడమయింది. 2003 ఆగస్టు 25వ తేదీ నాటికి పనిని పూర్తిచయడానికి ప్రణాళికను రూపొందించడమయింది.

*****

శ్రీ కె.సత్యనారాయణ:- అధ్యక్షా, 9వ నెంబరు జాతీయ రహదారి నుండి హైటెక్ సిటీకి వెళుతున్న హాఫీజ్‌పేట రోడ్డులోని రైల్వే లైనుపై ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్ పట్టణంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హైటెక్ సిటీ, హైదరాబాద్ నగర పేరుని 'సైబరాబాద్' గా మార్చిన ప్రఖ్యాత ప్రాంతములో ఈ బ్రిడ్జీ ఉంది. కూకట్ పల్లి, ఎర్రగడ్డ ప్రాంతాల మీదుగా రావాలంటే ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ బిడ్జీ నిర్మాణ విషయమై రైల్వే శాఖ నుండి డబ్బు వచ్చినా మన రాష్ట్ర ప్రభుత్వం డబ్బుని విడుదల చేయకపోవడం వల్ల చాలా కాలంగా బ్రిడ్జీ నిర్మాణ పనులు పెండింగ్ పడ్డాయి. ఈ మధ్యనే పనులు ప్రారంభమయ్యాయి. ఇది సంతోషించదగ్గ విషయం. త్వర త్వరగా ఆ పనులు పూర్తిచేస్తే చాలా వరకు ట్రాఫిక్ సమస్య లేకుండా పోతుంది.

మేడమ్ స్పీకర్ :- ప్రశ్న అడగండి. ఉపోద్ఘాతాలుఎక్కువైతే ప్రశ్నలకు సమయం ఉండడం లేదు.

శ్రీ కె. సత్యనారాయణ :- ఇది ముఖ్యమైన బ్రిడ్జీ.

MADAM SPEAKER: Every thing is important to the Members.

శ్రీ కె. సత్యనారాయణ :- ఈ బ్రిడ్జీ చాలా ముఖ్యమైనది కాబట్టి తొందరగా పూర్తి చేయాలి. ఈ ప్రశ్న వేసినతరువాత అక్కడ పనులు బాగా వేగముగా జరుగుతున్నాయని అనుకొంటున్నాను. ఈ బ్రిడ్జీకి ప్రియారిటీ ఇచ్చి తొందరగా పూర్తి చేస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన ఇంపార్టెన్స్‌ని దృష్టిలో పెట్టుకొని ఈ బ్రిడ్జీని టేకప్ చేశాము. ఇది డబుల్ లైన్‌గా మంజూరు చేయడం జరిగింది. ట్రాఫిక్‌ని దృష్టిలో పెట్టుకొని నాలుగు లైన్స్ బ్రిడ్జీగా కన్‌స్ట్రక్షన్ చేస్తున్నాము. నాలుగు లైన్స్ బ్రిడ్జీకి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రావు. రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. అయినప్పటికి బ్రిడ్జీ యొక్క ఇంపార్టెన్స్‌ని దృష్టిలో పెట్టుకొని డబుల్ లైన్ నుండి ఫోర్ లైన్స్‌గా మార్చాము. బ్రిడ్జీ కన్‌స్ట్రక్షన్ వేగముగా జరుగుతోంది. సభ్యులు అనుకొన్న సమయం కంటే ముందుగానే పనులు పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. సాంబశివరాజు (సత్తివేడ):- అధ్యక్షా, విజయనగరం జిల్లా నెలిమర్ల, గరివిడి ఓవర్ బ్రిడ్జీ మంజూరు చేస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వ షేర్ కట్టారా? లేదా? తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం 46 ఆర్.ఓ.బి. లకు ఆర్..డబ్లు.బి. లకు పర్మిషన్ ఇచ్చింది. అందులో ఈ సంవత్సరం ఎనిమిదింటిని ప్రారంభించాము. పదహారు బ్రిడ్జీలు టెండర్ స్టేజీలో ఉన్నాయి. మిగతావి ఇన్‌వెస్టిగేషన్ స్థాయిలో ఉన్నాయి. తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పింది, కేంద్ర ప్రభుత్వ అనుమతి ఇచ్చిన వాటిని టేకప్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.
ఉ.8.50

## సేద్య యోగ్యమైన భూములలో జింకు, గంధకం లోపం

ప్రశ్న నెం.32(4541-క్యు)

సర్వ శ్రీ కొండబాల కోటేశ్వరరావు(మధిర), కె.విశ్వనాథం(ఉంగుటూరు), బి. సత్యానందరావు(కొత్తపేట), డి. శివరామ్ (కందుకూరు) మరియు శ్రీమతి హైమవతీదేవి , శోభా (శృంగవరపుకోట)- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) మన రాష్ట్రంలో పంటలు వేసిన భూముల్లోని అధిక విస్తీర్ణంలో జింకు, సల్ఫరు ఇతర మైక్రో న్యూట్రియంట్లు తగినంతగా లేని విషయం వాస్తవమేనా ?
ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి ?
ఇ) ఈ కొరతను సరిదిద్దడానికి ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకొంటున్నదా?
ఈ) అయితే, వాటి వివరాలు ఏమిటి ?

**వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు ):**

అ)ఆ) అవునండి. క్షార స్వభావం గల భూముల సాగు ప్రాంతాలలో జింకు లోపాన్ని గుర్తించడం జరిగింది. రంగారెడ్డి, కర్నూలు, చిత్తూరు, నిజామాబాదు, కరీంనగరు, నల్గొండలోని ఎస్.ఎస్.పి. ప్రాంతాలు, గుంటూరు, అనంతపురం, కడప, వరంగల్లు, పశ్చిమ గోదావరి, నెల్లురు, మెదక్, ఖమ్మం, తూర్పు గోదావరి, ప్రకాశం, మహబూబ్‌నగర్, జిల్లాల్లో జింకు లోపం వుంది. ఇనుము, రాగి వంటి మైక్రో న్యూట్రియంట్ల లోపం అతి తక్కువ ప్రాంతాలలో ఉంది.

అయితే, ఎర్రమట్టి నేలల్లో, కోస్తా, ఇసుక నేలల్లో సల్ఫరు లోపాన్ని రికార్డు చేయడం జరిగింది. చిత్తూరు, గుంటూరు కర్నూలు, అనంతపురం, శ్రీకాకుళం, ప్రకాశం, రంగారెడ్డి, పశ్చిమ గోదావరి జిల్లాలు సల్ఫరు లోపం కలిగివున్నాయి.

ఇ)-ఈ) అవునండి. భూముల సారాన్ని మెరుగుపరచి, వాటిని నిర్వహించేందుకు 2002-03 సంవత్సరంలో ప్రభుత్వం ఈ క్రింద చర్యలు తీసుకుంటున్నది.

ఎ) 4.72 లక్షల మట్టి నమూనాలను సేకరించి, విశ్లేషించడం జరిగింది. వీటిలో 22,000 మట్టి నమూనాలు మైక్రో న్యూట్రియంట్ విశ్లేషణకు మాత్రమే సేకరించడం జరిగింది. (బి) రూ.3.18 కోట్ల పెట్టుబడి వ్యయంతో 1,28,407 హెక్టార్లకు సబ్సిడీ మీద పచ్చి ఎరువు విత్తనాలను సమకూర్చడం, (సి) రూ.20 లక్షల పెట్టుబడి వ్యయంతో 400 యూనిట్లలో వర్మీకంపోస్టును అభివృద్ధిపరచడం (డి) రూ.50 లక్షల పెట్టుబడి వ్యయంతో వెయ్యి హెక్టార్లలో భూమి సవరణల గుర్తింపు ద్వారా సమస్యాత్మక భూములను సేద్యార్హం చేయడం, (ఇ) కాల్షియం, సల్ఫరు, న్యూట్రియంట్లను సమకూర్చేందుకు రూ.5 కోట్ల పెట్టుబడి వ్యయంతో వేరుశెనగ పంటలకు 50,000 మెట్రిక్ టన్నుల జిప్సంను సరఫరా చేయడం (ఎఫ్) రూ.75 లక్షల పెట్టుబడి వ్యయంతో 5000 హెక్టార్లలో 50,000 మెట్రిక్ టన్నుల ఫ్లైయాష్‌ను చల్లడం వంటి కార్యక్రమాల ద్వారా మైక్రో న్యూట్రియంట్లను తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ కొండబాల కోటేశ్వరరావు :- అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన సమాధానములో చాలా జిల్లాల్లో ఈ మైక్రో న్యూట్రియంట్ల డెఫీషియెన్సీ ఉన్నట్లు కనిపిస్తోంది. తగినన్ని భూసార కేంద్రాలు రాష్ట్రములో లేవని నేను అభిప్రాయపడుతున్నాను. దాదాపు 70 వరకే భూ పరిరక్షణ కేంద్రాలు ఉన్నాయి. వీటి సంఖ్యని ఇంకా పెంచాలి. ఆ ఆలోచనను ప్రభుత్వం ఏమైనా చేస్తోందా? ఎప్పటి లోపు భూసార పరిరక్షణ కేంద్రాలను ఇంకా విస్తృత స్థాయిలో ఏర్పాటుచేయడానికి ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను.

మైక్రో న్యూట్రియంట్ ఎరువులు కూడా రైతులకు ఉపయోగపడేట్లు చేయడానికి, వీటి వ్యయం కొంత ఎక్కువగా ఔతున్న దృష్ట్యా సబ్సిడీ ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా. ఉంటే సబ్సిడీని ఎంత, ఏ రూపంలో ఇస్తారో చెప్పాల్సినదిగా కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు:- అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సాయిల్ టెస్టింగ్ ల్యాబొరెటరీలను......

(అంతరాయం)

మీరు చెప్పేది వినాలి. భూసార లోపాలను కంపల్‌సరీగా గుర్తించాలి. సాయిల్ హెల్త్ ఉంటేనే ప్రొడక్టివిటీ ఎక్కువగా ఉండి పర్ ఏకర్ ఈల్డ్ ఎక్కువగా వస్తుంది. ఆ ఉద్దేశ్యముతో అగ్రికల్చర్ మార్కెటు కమిటీల్లో 52 ల్యాబొరెటరీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇంతకు ముందున్న 27కి అదనముగా వీటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా ఎక్కువగా సాయిల్ టెస్టింగ్ ల్యాబొరెటరీలను ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా ఉందని కొండబాల కోటేశ్వరరావు గారు చెప్పారు. ఎక్కడైన అగ్రికల్చర్ గ్ర్యాడ్యుయేట్స్ గానీ, డిప్లమా హోల్డర్స్ గాని అగ్రీ క్లీనిక్ వారు గానీ, అగ్రీ బిజినెస్ సెంటర్లకి ఉన్న పథకాల ద్వారా సాయిల్ టెస్టింగ్ ల్యాబ్స్ పెట్టుకొడానికి ముందుకు వస్తే, వారికి ప్రభుత్వ పక్షంగా ప్రోత్సాహం కల్పిస్తాము. మైక్రో న్యూటియంట్ల విషయం గురించి సభ్యులు చెప్పారు. దీని గురించి ఆలోచించకపోయినట్లయితే పంట దిగుబడి సరిగా రాదు. అందువలన గౌరవ సభ్యులు చేసిన సూచనను తప్పనిసరిగా పరిశీలిస్తాము.

డా.డి.శివరామ్ :- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెపుతూ, ఫ్లై యాష్ చల్లడానికి రూ.75 లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పారు. నాకు తెలిసినంత వరకు థర్మల్ పవర్ స్టేషన్స్‌లో ఈ ఫ్లైయాష్ ఎక్కువగా వస్తుందని అనుకొంటున్నాము. వారు కూడా దాన్ని డిస్‌పోజ్ చేయడానికి ఎక్కువ మొత్తాన్ని ఖర్చు పెడుతున్నట్లు తెలిసింది. అదే ఫ్లైయాష్‌ని అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వారు

ఉపయోగిస్తుంటే, వారితో కో–ఆర్డినేట్ చేసుకొంటే కొంత డబ్బు తగ్గే అవకాశం ఉంటుంది. సబ్సిడరీ సీడ్స్, గ్రీన్ మెన్యూర్ అవి ఇస్తున్నారు. వీటికి సబ్సిడీ ఇచ్చే విషయంలో కొంత రేటుని పెంచి మళ్లా తగ్గించి ఇస్తుండడం వల్ల అది బయట రేటుతో సమానమౌతోంది. కాబట్టి సబ్సిడీని ఎక్కువ చేయాలి. అగ్రికల్చరల్ ఆఫీసర్లు మండల లెవల్లో అనేక చోట్ల లేరు. ఈ మధ్య 500 మందిని వేస్తామని మంత్రి గారు సభలో వాగ్దానం చేశారు. దీన్ని తొందరగా చేస్తే, టెక్నికల్ యాస్పెక్ట్స్‌లో రైతులకు అవగాహన కల్పిస్తే వచ్చే లోపాలను సరిదిద్దుకొనే అవకాశం ఉంటుంది. ప్రజలు బాగా మెచ్చుకోవడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఉ.9.00

శ్రీ నోముల నర్సింహయ్య ః– అధ్యక్షా, తమరి ద్వారా మంత్రి గారిని కోరేది ఈ మట్టి శాంపిల్స్ తీసుకొనడానికి వచ్చిన అగ్రికల్చర్ ఆఫీసర్స్ ' మార్చి ' నెల తర్వాత నమూనాలు తీసుకు పోతున్నారు. తేమ ఎక్కువ తక్కువ అని చెబుతున్నారు. రిపోర్ట్‌లు తర్వాత ఇస్తామంటున్నారు. మంత్రి గారిని కోరేదేమంటే వ్యవసాయాధికారులకు సంబంధించినంత వరకు సరైన ప్రణాళికను తయారుచేయడం జరిగిందా? అలాగే భూసార పరీక్షల నిమిత్తం మట్టి నమూనాలను తీసుకున్న తర్వాత రిపోర్ట్‌ను ఇంత కాలంలోపు ఇవ్వాలనే ఒక టైమ్ అన్నది ఫిక్స్ చేయాలి. అలాంటివి ఏమైనా చేశారా? గ్రామీణ వ్యవస్థకు సంబంధించి గ్రౌండ్ రియాలిటీని గురించి అగ్రికల్చర్ అధికారులు నమూనాలను పరీక్షించిన వ్రాత పూర్వక రిపోర్ట్‌లను రైతాంగానికి పంపాము అంటున్నారు. అలా పంపిన దాఖలాలు వ్రాత పూర్వకమైనవి తమ వద్ద ఉన్నాయా? రైతాంగానికి సంబంధిత రిపోర్ట్‌లు రాకపోవడం మూలంగా వారు సరైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. వ్యవసాయ అధికారులు క్యాటగారికల్‌గా సరైన రిపోర్ట్‌లను రైతులకు ఇవ్వక పోవడం వల్ల అక్కడ రైతుల పరిస్థితి ' న ఘర్‌కా, న ఘాట్‌కా ' అన్నట్లుగా ఉంది. ఈ వాస్తవాన్ని మంత్రి గారు గమనించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః– అధ్యక్షా, జింక్, సల్ఫర్ మరియు మైక్రో న్యూట్రియంట్స్ డెఫిషియన్సీ ఉన్న ఎక్స్‌టెంట్ ఎన్ని ఎకరాలు అన్నది గుర్తించడం జరిగిందా? అందులో ఎంత ఎక్స్‌టెంట్‌ను ట్రీట్ చేయడం జరిగింది? మొత్తం భూమిని ట్రీట్ చేయడానికి ఎంత టైమ్ బౌండ్ ప్రోగ్రాం పెట్టుకున్నారు?

తర్వాత, జిప్సం విషయంలో చాలా అవినీతి జరుగుతోంది. చిన్నకారు, సన్నకారు రైతులకు ఇస్తున్నాం అంటున్నారు. కానీ కొందరు పెద్ద వారే కాజేస్తున్నారన్న సమాచారం ఉంది. అది తమ దృష్టికి వచ్చిందా? అలాగే భూసార పరీక్షల నిమిత్తం మొబైల్ టెస్టింగ్ ల్యాబొరేటరీలను ఏర్పాటు చేసే ఆలోచన ఏదైనా ఉందా? ఉన్నట్లయితే తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం)ః– అధ్యక్షా, ఇటీవల ప్రభుత్వం భూసార పరీక్షల నిమిత్తం శాంపిల్స్‌ను కలెక్టు చేసే దినోత్సవాలు, వారోత్సవాలను జరిపింది. అయితే అందులో కూడా సల్ఫర్ ఎక్కువగా ఉన్న భూములలో మళ్లీ సల్ఫర్ వచ్చే విధంగా చేయడం జరిగినట్లుగా గుర్తించడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాలో ఈ డెఫిషియన్సీ ఉన్న చోట వేయకుండా , ఉన్న ప్రాంతంలోనే దీనిని మరల వేయడం వల్ల పంటలు పాడౌతున్నాయని తెలిసింది. అటువంటి పరిస్థితులలో వ్యవసాయ యూనివర్శిటీ వారి చేత సాయిల్ టెస్ట్ మరల చేయించి, తగు చర్యలు తీసుకోవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి ఆర్. శోభ (మదనపల్లి) ః– అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ మన రాష్ట్రంలో సేద్యపు భూములలో మైక్రో న్యూట్రియంట్స్ లోపించిన వాటిని మరల సాధించడానకి గ్రీన్ మెన్యూర్, కంపోస్ట్ జిప్సంలను వాడుతున్నారని చెబుతున్నారు. అయితే నేను మంత్రి గారిని అడిగేది బయో టెక్నాలజీ రీసెర్చ్ ద్వారా బయో ఫర్టిలైజర్స్‌ను వాడుతున్నాము.

అలాగే మైక్రో న్యూట్రియంట్స్ డెఫిషియన్సీ తొలగించడం కోసం బయోఫర్టిలైజర్స్‌ను కనుగొన్నారా? వాటి వాడకం, వాటిని హ్యాండిల్ చేయడం అతి సులభమే కాకుండా బ్యాలెన్స్‌డ్ న్యూట్రియంట్స్‌ను ఇచ్చేందుకు అనుకూలంగా ఉంటుంది. కనుక బయో ఫర్టిలైజర్స్‌ను కనుగొనడం జరిగిందా? కనుగొని ఉంటే ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఫార్మర్స్‌కి ఇస్తున్నదీ లేనిదీ తెలుపవలసిందిగా కోరుతున్నాను.

డా. జి. చిన్నా రెడ్డి :- అధ్యక్షా, ఈ నాడు రాష్ట్రంలోని భూసార పరీక్షా కేంద్రాలలో వ్యవసాయ అధికారులు, మిగతా సిబ్బంది లేక అవి మూతపడుతున్నాయి. అలాంటివి ఎన్ని అన్నది చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. 2002-03 సంవత్సరానికి మైక్రో న్యూట్రియంట్స్ డెఫిషియన్సీ తీర్చడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటో తెలుపవలసిందిగా కోరుతున్నాను. నిన్నటి రోజున 'దున్నే వానిదే భూమి ' అనే అంశం మీద చర్చ జరిగినపుడు టిడిపి సభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి గారు కేవలం మిగిలిపోయిన చచ్చు భూములను పేద వానికి ఇవ్వడం మూలంగా ఏమి ఉపయోగం ఉందన్నారు? కనుక మంచి మిగులు భూములను సర్వే చేసి పేదలకు పంచడానికి ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ బి.సత్యానంద రావు :- అధ్యక్షా, మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో రాష్ట్రంలో సుమారు 18 జిల్లాలలో ఈ విధమైన లోపం ఉన్న భూములు ఉన్నాయని చెప్పారు. వాటిని సరిచేసేందుకు చర్యలు తీసుకున్నట్లుగా కూడా వారు చెప్పారు. అయితే వారు తీసుకున్న చర్యలు రైతాంగం అవసరాలను ఎంతమాత్రం తీర్చడం లేదు. సేద్య యోగ్యమైన భూములలో మైక్రో న్యూట్రియంట్స్ వాడకపోవడం వల్ల పంట దిగుబడులు తగ్గుతున్నాయి. అవి ఏ మేరకు తగ్గుతున్నాయి? జింక్ లోపం ఉన్న చోట్ల ఉత్పత్తులు ఆరోగ్యకరం కాదని ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? అలాగే క్వాలిటీ లేని సూక్ష్మ భూసార పరీక్షలు రైతులకు ఉపయోగపడటం లేదు. కనుక రీజనబుల్ భూసార పరీక్షా ఫలితాలను అందించడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో తెలుప వలసిందిగా కోరుతున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా మైక్రో న్యూట్రియంట్స్‌ను ఉపయోగించే విధంగా రైతులను ప్రోత్సహించడానికి ప్రత్యేకమైన ప్యాకేజ్ కొరకు ఏవైనా ఏర్పాట్లు చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. పాపారావు :- అధ్యక్షా, భూములలో మైక్రో న్యూట్రియంట్స్ డెఫిషియన్సీగానీ, జింక్ గానీ, ఇతర ధాతులోపం వల్ల పంటలు సరిగా పండటం లేదన్న విషయం మనందరికీ తెలుసు. ముఖ్యంగా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలు ఏర్పాటు చేసిన సాయిల్ టెస్టింగ్ లేబొరేటరీస్ స్టాఫ్ లేకపోవడం మూలంగా సరిగా పని చేయడం లేదు. వ్యవసాయ మంత్రి గారు అన్ని ప్రతి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలలో సాయిల్ టెస్టింగ్ ల్యాబొరేటరీస్‌ను ఏర్పాటు చేసే విధంగా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గద్దె బాబూ రావు (చీపురుపల్లి):- అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో చవిటి భూములు, జింక్ లోపం ఉన్న భూములు చాలా ఎక్కువగా ఉన్నాయి. పొడువూరు, అడపాక, పొందూరు తదితర గ్రామాలలో సాయిల్ టెస్ట్ చేయడం జరిగిందని తెలిసింది. అయితే శ్రీకాకుళం జిల్లాలో జింక్ లోపం ఉన్న భూమి ఎన్ని ఎకరాలో గుర్తించారా? తర్వాత గంధకం లోపం ఉన్న ఆకులు అన్నీ పసుపు పచ్చగా మారిపోతున్నాయి. అలాంటి భూములు ఎన్ని ఎకరాలన్నది తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు (నాగూరు):- మేడమ్ స్పీకర్, విజయనగరం జిల్లా బొబ్బిలి, పార్వతీపురాలలో సాయిల్ కన్సర్వేషన్ కొరకు ల్యాబ్స్ పెట్టారు. సాయిల్ కన్సర్వేషన్ టెస్ట్ చేసే ల్యాబ్స్‌లో ఉన్నటువంటి టెక్నీషియన్స్ సరైన అవగాహన లేని వారు. కనుక రాంగ్ ఎనాలిసెస్ ఇవ్వడం జరుగుతోంది. అందువల్ల రైతులు చాలా నష్ట పోతున్నారు. నాకు సంబంధించి

రెండు సార్లు ఈ విధంగా టెస్ట్ చేయించినప్పటికీ రెండు సార్లూ సరైన ఎనాలిసెస్ రాలేదు. దయచేసి పర్ఫెక్ట్‌గా యనాలిసిస్ చేయగలిగిన, శిక్షణ పొందిన వారిని అక్కడ ఏర్పాటు చేసే ఆలోచన ఉందా? అలాంటి ఏర్పాటు చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు :- అధ్యక్షా, పెద్ద ఎత్తున మైక్రో న్యూట్రియంట్స్ డెఫిషియన్సీని పూరించేందుకు , అలాగే సాయిల్ హెల్త్ ఇంప్రూవ్ చేసేందుకు మొట్టమొదటి సారిగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది. అందులోని భాగంగానే జిప్సంను ఈ సంవత్సరం 100 శాతం ట్రాన్స్‌పోర్ట్ సబ్సిడీని భరించి రైతులకు అందించాలని కృషిచేయడం జరుగుతోంది. ముఖ్యంగా ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, మహబూబ్ నగర్ , నల్గొండ వంటి కొన్ని జిల్లాలలో ప్రాబ్లమేటిక్ సాయిల్స్ ఉన్నాయి. వాటిని మళ్లీ సరి చేసేందుకు జిప్సంను యాడ్ చేసి సాయిల్ హెల్త్ ఇంప్రూవ్ చేయడం కొరకు ఒక పెద్ద ఎత్తున కార్యక్రమం పెట్టాలని నిర్ణయించాము. ఒక్కొక్క జిల్లాకు 200 హెక్టార్స్ చొప్పున, ఈ సంవత్సరం వేయి హెక్టార్స్‌లో ఈ కార్యక్ర మాన్ని పెట్టాము. ఈ సంవత్సరం కలిగిన అనుభవంతో ముందు ముందు ఇంకా పెద్ద ఎత్తున చేయాలని అనుకుంటున్నాము.

గౌరవ సభ్యులు వ్యవసాయ అధికారులలో లోపం ఉందని చెప్పారు. 79 సాయిల్ టెస్టింగ్ లేబొరేటరీస్ ఉన్నాయి. అందులో 67 పనిచేస్తున్నాయి. వ్యవసాయ అధికారుల లోపం వల్ల, లేదా లేబొరేటరీస్‌లోని మెషనరీ లోపం వల్ల 12 ల్యాబొరేటరీస్ మాత్రమే పని చేయడంలేదు. తతిమ్మా వన్నీ పని చేస్తున్నాయి.

ఉ.9.10

నరసింహయ్యగారు సాయిల్ శాంపుల్సు ఎనలైజ్ చేసిన తరువాత రైతులకు అందడం లేదని చెప్పారు అది కరక్టు కాదు. ఒక కార్డు మీద ప్రతి సాయిల్ శాంపులు ఎనలైజ్ రైతుకు తెలియపర్చడం జరుగుతోంది. సాయల్ ఎనాలసిస్ వీక్‌గా ఏప్రియల్ నెలలో ప్రత్యేకంగా వారోత్సవాలుగా పెట్టి పెద్దఎత్తున కలక్టు చేస్తున్నాము. రైతులకు తెలియపరుస్తున్నాము. అట్లాగే రఘువీరారెడ్డిగారు సాయిల్ శాంపుల్సు ఎనలైజ్ చేసిన తరువాత పర్టిక్యులర్లీ మైక్రో న్యూట్రిషియన్సీ డిఫిషియన్సీ ఎనలైజ్ చేసింది ఎగ్జాక్టు ఎక్స్టెటెండ్ మనం ఒక నిర్ధారణకు రాగలము. ఆ విధ ంగా డిఫిషియన్సీ ఉన్నటువంటి వాటిని సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. వీటిలో కూడా సాయిల్సు కొన్ని జిల్లాలో డిఫిషియన్సీ హైగా వుంది కొన్నిట్లో రెస్పాన్సు హైగా ఉంటుంది. అందులో కూడా క్యాటగిరైజేషన్ చేయడం జరిగింది. ముఖ్యంగా రంగారెడ్డి, కర్నూలు, చిత్తూరు, నిజామాబాదు, కరీంనగర్ ఎన్ఎస్‌పి ఏరియా నల్గొండ, గుంటూరులో డిఫిషియన్సీ హైగా వుంది. వాటిని మంచి హైరెస్పాన్సు వస్తావుంది. అనంతపూర్, కడప, వరంగల్, తూర్పు గోదావరి, నెల్లూరు, మెదక్, గుంటూరులో డిఫిషియన్సీ హైగా వుంది కాని రెస్పాన్సు మోడరేట్‌గా వచ్చే పరిస్థితి వుంటుంది. కొన్ని చోట్ల డిఫిషియన్సీ హైగా ఉన్నా రెస్పాన్సు డౌట్‌ఫుల్‌గా ఖమ్మం, ఈస్టు గోదావరి ప్రకాశం, మహబూబ్‌నగర్ ఇట్లా ఉన్నాయి. నెగ్లిజిబుల్ ఎక్సెటెంట్ డిఫిషియన్సీ విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం, అదిలాబాదు ఇట్లా వేరియస్ క్యాటగిరిస్‌గా ఉన్నాయి. ఆ విధంగా ప్రయత్నం చేస్తున్నాము. జిప్సమ్ కూడా 100 శాతం ట్రాన్సుపోర్టు సబ్సిడీ + 50 శాతం కాస్టు అక్కడ తీసుకున్నటువంటి మెటిరీయల్ కొనుగోలు విలువలో 50 శాతం సబ్సిడీ మీద ఇస్తున్నాము. అది కూడా పెద్ద ఎత్తున ఈ సంవత్సరం అనంతపురం జిల్లాలో అట్లాగే వేరుశనగ పండించినటువంటి ప్రాంతాలకు పంపిస్తున్నాము. అప్పల సూర్యనారాయణగారు మాట్లాడుతూ సల్ఫర్ ఎక్కువగా ఉన్న ప్రాంతంలోనే మళ్లా సల్ఫర్ రికమెండు చేస్తున్నారు అని చెప్పారు. తప్పనిసరిగా వారు చెప్పిన సూచనను మా సెక్రటరీగారికి, కమీషనర్‌గారికి చెప్పి వెంటనే దానిపైన తగు చర్య తీసుకుంటాము. శ్రీమతి శోభగారు బయోఫర్టిలైజర్సు గురించి చెప్పారు. బయో ఫర్టిలజైర్సు చాలా మంచి ఎన్వైరన్‌మెంటు పొల్యూషన్ కాని సాయిల్ హెల్తు డిగ్రేడిషన్ కాకుండా బయోఫర్టిలైజర్సు చాలా ఉపయోగపడతాయి. అయితే ధర ఎక్కువగా ఉన్న మాట వాస్తవమే. దానిపైన సెంట్రల్ గవర్నమెంటు ఒక సమావేశం ఏర్పాటు చేశారు. యూరియా, పాస్టేటు ఫర్టిలైజర్సు ఇటువంటి వాటిలో కూడా గవర్నమెంటు ఆఫ్ ఇండియా కొంత సబ్సిడీ ఎరువుల మీద ఇస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం తరుపున బయోఫర్టిలైజర్సు కూడా

ఇది ఎక్స్‌టెండ్ చేసి బయోఫర్టిలైజర్సు ప్రయిసెస్ తక్కువకు తీసుకొచ్చి చిన్న రైతులకు అందేటట్లు గా చేయాల్సిన అవసరం వుందని చెప్పి సూచించడం జరిగింది. గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు చెప్పింది ఆల్‌రెడీ చెప్పాను. పోయిన సంవత్సరం కూడా మైక్రోన్యూట్రిషియన్సు ముఖ్యంగా వీటికి సంబంధించి గ్రీన్‌మెన్యూర్ ఖరీఫ్ క్రాప్‌కు సంబంధించిన అంతకు ముందు సంవత్సరం 3,700 క్వింటాళ్లు ఇచ్చాము. పోయిన సంవత్సరం 11వేల క్వింటాళ్లు ఇచ్చాము, ఈ సంవత్సరం 58వేల క్వింటాళ్లు ఇస్తున్నాము ఇప్పటికే 42వేల క్వింటాళ్లు డిస్ట్రిబ్యూట్ అయినది. ముఖ్యంగా రైతు జన్మభూమి కార్యక్రమంలో కరపత్రాలు వేసి పెద్ద ఎత్తున ప్రచారం చేయడంతో సాయిల్ హెల్తు ఇంప్రూవ్‌మెంటుకి గ్రీన్ మెన్యూర్ బాగా వాడుకోవాలని అవగాహన చేసుకొని రైతులు వాడుకుంటున్నారు. అంతర్‌పంటలు పెసర, మినుము, సోయాచిక్కుడు వీటిని ప్రోత్సహించడం దాని ఖరీదులో 25 శాతం సబ్సిడీ ఇస్తున్నాము. ఆ విధంగా మైక్రోన్యూట్రీషియన్సు బాగా అందించాలని ప్రయత్నం చేస్తున్నాము. అట్లాగే విజయరామారావు మాట్లాడుతూ బొబ్బిలి పార్వతీపురంలో అధికారలు సరిగా పనిచేయడం లేదని చెప్పారు. నేను తప్పనిసరిగా ఆ విషయం తెలుసుకొని దాని పైన తగు చర్య తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## బెల్లంపల్లి పట్టణ సహకార బ్యాంకులో నిధుల దురుపయోగం

ప్రశ్న నెం .33 (4614)

సర్వశ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి(బాల్కొండ),డా. జి.చిన్నారెడ్డి, ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి (నిర్మల్)- గౌరవనీయులైన సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అదిలాబాద్ జిల్లా బెల్లంపల్లిలోని బెల్లంపల్లి పట్టణ సహకార బ్యాంకు చైర్మన్, ఛీప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు బెల్లంపల్లి మున్సిపల్ అధారిటీలు డిపాజిట్ చేసిన రూ.13 లక్షల మొత్తం మేర ప్రభుత్వం నిధులను దుర్వినియోగపర్చి, బినామి లబ్దిదారులకు మోసపూరితంగా పంపిణీ చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) విచారణాధికారి అట్టి పట్టణ బ్యాంకు చైర్మన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ల తప్పిదం వున్నట్లు కనుగొనిన విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, సదరు బ్యాంక్ నుండి మొత్తాన్ని వసూలు చేయడానికి ఏదేని చర్యను ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?
ఈ ) ఆ మొత్తాన్ని ఎప్పటిలోగా వసూలు చేయాలని నిర్దేశించడమయింది?

**సహకార శాఖ మంత్రి ( శ్రీ చిక్కాల రామచంద్రరావు):**

అ) అవునండీ.
ఆ) అవునండీ.
ఇ,ఈ ) దుర్వినియోగం అయిన రూ.13 లక్షల మొత్తంలో బెల్లంపల్లి మున్సిపాలిటీ డిపాజిట్ చేసిన రూ.5.70 లక్షల సబ్సిడీ మెత్తం అంతటిని బెల్లంపల్లి సహకార అర్బన్ బ్యాంకు తిరిగి చెల్లించింది . అవకతవకలపైన దుర్వినియోగం అయిన రూ.7.43 లక్షల మొత్తం వసూలు చేయడానికి సహకార చట్టం క్రింద చర్యను తీసుకోవడమవుతున్నది. అంతేకాకుండా క్రిమినల్ లా క్రింద ప్రాసిక్యూషన్ చేయడం జరుగుతుంది.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి: అధ్యక్షా, మిస్‌యూజ్‌అంతా కూడా స్వర్ణజయంతి సహెరి ప్రోగ్రాము అంటే పట్టణ ప్రాంతాలలో, గ్రామాలలో డాక్వా మహిళలకు రుణాలు పట్టణాలలో ఈ పథకం క్రింద డాక్వా అనే కార్యక్రమం క్రింద 4 గ్రూపులను ఐడింటిఫై

చేసి 13 లక్షల రూపాయలు ఆ గ్రూప్పుకు కేటాయించబడే కార్యక్రమం ఇది. వారి సమాధానంలో మొదటి ప్రశ్నకు వారు అంగీకరించారు. అక్కడ ఉన్న చైర్మన్‌గారు, సి.ఇ.ఒ. గారు 13 లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారు అంటే చేశారు అన్నారు. మరి యాక్షన్ టేకెన్ అనే విషయానికి వస్తే మేము కోపరేట్ యాక్టు క్రింద లేకుంటే క్రిమినల్ లా క్రింద ఎవరైతే డబ్బు తీసుకున్నారో వారి పైన చర్య తీసుకుంటామని చెప్పారు. ఇక్కడ మెయిన్ ఉద్దేశ్యం ఏమంటే ఈ ఎమౌంట్ చాలా గ్లేరింగ్ మిస్‌యూజ్ అయినాయి. మహిళలకు ఇచ్చే డబ్బు బ్యాంకుకు వెళ్లి మగవాళ్లు తీసుకున్నారని ఎంక్వైరీలో తేలింది. ఇది ఎట్లా జరిగింది అక్కడ ఉన్న చైర్మన్‌గారు సిఇఒగారు వారితో కుమ్మక్కై చేశారు. ప్రత్యేకంగా మహిళలకు సంబంధంచిన కార్యక్రమం గ్లేరింగ్‌గా మిస్‌యూజ్ అయినప్పుడు సిఇఒ మీద, చైర్మన్‌గారి పైన వెంటనే యాక్షన్ ఎందుకు తీసుకోలేదు? ఇప్పటికైన వారిని వెంటనే సస్పెండు చేస్తే భవిష్యత్తులో ఎక్కడా జరగకుండా చూడడానికి వీలు వుంటుంది. ఇదే శాసన సభలో 2 సంవత్సరాల క్రితం బ్యాంక్‌ల స్కామ్‌లు ఒకటి తరువాత ఒకటి వచ్చినప్పుడు అన్‌షెడ్యూలుబ్యాంక్‌లో ప్ర భుత్వం డబ్బు డిపాజిట్ చేయమని అనే మాట చెప్పారు. బెల్లంపల్లి మున్సిపాలిటి వారు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన తరువాత అన్‌షెడ్యూలు బ్యాంక్‌లో డిపాజిట్‌చేశారు. ఆ మాట వాస్తవం అయితే అక్కడ ఉన్న మున్సిపాలిటి వారి పైన మీరు ఏమి యాక్షన్ తీసుకుంటారు? 8 మాసాల క్రితం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం కూడా జరిగింది. కంపల్‌సరీ వుయివిల్ టేకెన్ యాక్షన్ అని వారు కూడా హామీ ఇచ్చారు. కాని ఇంతవరకు కూడా అక్కడ ఉన్న సిఇఒ, చైర్మన్ మీద ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. ఇప్పుడు సమాధానంలో మాత్రం కేవలం 5 లక్షల రూపాయలు రికవరీ చేసి మున్సిపాలిటికి ఇచ్చామని అనే మాట చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారు వెంటనే అక్కడ ఉన్న చైర్మన్, సిఇఒను ఎందుకు సస్పెండు చేయరు? వారు, మీరు ఆదేశాల ఇచ్చినతరువాత అన్‌షెడ్యూలు బ్యాంక్‌లో ఈ ఎమౌంట్ డిపాజిట్ చేశారు కాబట్టి వారి పైన ఏమి యాక్షన్ తీసుకుంటారు?

శ్రీ చిక్కాల రామచంద్రరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు సురేష్‌రెడ్డిగారు సిఇఒపైన మేనేజింగ్ కమిటి పైన యాక్షన్ తీసుకోలేదనిచెప్పారు. సిఇఒను సస్పెండు చేశాము, మేనేజింగ్ కమిటిని రద్దు చేయడం జరిగింది. మీరు కంప్లైంట్ ఇచ్చిన తరువాతనే చర్య తీసుకోవడం జరిగింది. స్పెషల్ ఆఫీసర్‌ను అపాయింట్ చేయడం జరిగింది, సేల్ ఆఫీసర్‌ను అపాయింట్ చేయడం జరిగింది. లబ్దిదారుల మీద లీగల్ యాక్షన్ తీసుకోవడం జరుగుతోంది. సిఇఒ ఖర్చు పెట్టిన 13 లక్షల రూపాయలు, 5 లక్షల 70 వేల రూపాయలు డ్వాక్రా సంఘం వారు బెల్లంపల్లి మున్సిపాలటి వారిది వారికి తిరిగి చెల్లించడం జరిగింది.అందులో 7 లక్షల 50 వేల రూపాయలు మిస్‌యూజ్ ఫండ్సు ఉన్నటువంటి దానిని సిఇఒగారు పైన క్రిమినల్, సివిల్‌యాక్షన్ తీసుకోవడం జరిగింది. క్రిమినల్ సర్‌చార్జ్ అన్నీ రకాలైన చర్యలు తీసుకుంటాము. మున్సిపాలిటి వారు అన్‌షెడ్యూలు బ్యాంక్ డిపాజిట్ విధానంలో ఏమి కనపడలేదు. మున్సిపాలిటి ఇచ్చింది రూ. 5 లక్షల 70 వేల మాత్రమే మాకు ఇచ్చారు. రూ. 5లక్షల 70 వేల రూపాయలు వారికి చెల్లించడం జరిగింది. డ్వాక్రా సంఘంలో ఉన్నటువంటి వారు మున్సిపాలిటి వారు చూసుకోవాలి . మున్సిపాలిటి వారికి సబ్సిడి డబ్బు తిరిగి వారికి పే చేయడం జరిగింది. గత ఫిబ్రవరి నెలలో మొత్తరిపేచేయడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.
ఉ.9.20

డా. జి. చిన్నారెడ్డి: మేడమ్, బెల్లంపల్లి పట్టణ సహకారబ్యాంక్‌లో రూ.13 లక్షల డబ్బు మునిసిపాలిటివారు డిపాజిట్ చేశారు. ఇవి బినామీ లబ్దిదారులకు మోసపూరితంగా పంపిణా అయ్యాయా అని అడిగితే అవునని మంత్రిగారు సమాధానం చెప్పారు. అసలు లబ్దిదారుల పేర్లు ఏమిటి? బినామీ లబ్దిదారుల పేర్లు ఏమిటి? మంత్రిగారివద్ద వారి వివరాలు ఉంటే సభకు తెలియచేయాలి. బినామీ లబ్దిదారులకు ఈ డబ్బు ఇచ్చి ఉంటే వారిపై తీసుకున్న చర్యలేమిటి?

శ్రీ చిక్కాల రామచంద్రరావు: మునిసిపాలిటివారు డిపాజిట్ చేసిన రూ.5.70 లక్షల సబ్సిడీ డబ్బు మొత్తం తిరిగి పే చేశాము. మేము తిరిగి పే చేశాము కాబట్టి బెల్లంపల్లి మునిసిపాలిటివారు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది.

అవకతవకలకు గురైన సుమారు రూ.7.50 లక్షలు మొత్తం వసూలుచేయటానికి చట్టపరంగా యాక్షన్ తీసుకుంటున్నాము. సి.ఇ.ఓ., అకౌంటెంట్, మేనేజింగ్ కమిటి ఛైర్మన్ మరియు ఆరుగురు డైరెక్టర్లను సస్పెండ్ చేయటమైనది.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: ఈ రూ.13 లక్షల స్కీమ్ నాలుగు మహిళా గ్రూప్‌లకు సంబంధించిన కార్యక్రమం. డబ్బు దుర్వినియోగమైనది, యాక్షన్ తీసుకున్నామని చెప్పారు. ఈ నాలుగు మహిళా గ్రూప్‌ల పరిస్థితి ఏమిటి? వారికి ఇతరత్రా ఏదైనా స్కీమ్‌క్రింద సహకారం అందించారా?

శ్రీ చిక్కాల రామచంద్రరావు: మునిసిపాలిటివారు మా బ్యాంక్‌లో పెట్టారు. సబ్సిడి మునిసిపాలిటివారికి తిరిగి ఇచ్చాము. మునిసిపాలిటివారు దీనిపై యాక్షన్ తీసుకోవాలి, వారికి మేము డైరెక్షన్స్ ఇస్తాము.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: అధ్యక్షా, మా కన్‌సర్న్ అంతా ఆ నాలుగు గ్రూప్‌లకు రావలసిన డబ్బు రాలేదని మాత్రమే. డబ్బు మిస్‌యూజ్ అయిన చోట మేము యాక్షన్ తీసుకుంటామని వారు చెబుతున్నారు. ఏవైతే లబ్ధి పొందవలసిన నాలుగు గ్రూప్‌లు ఉన్నాయో అవి లబ్ధి పొందాయా? అది తన శాఖకు సంబంధం లేదని అంటే ఎట్లా?

శ్రీ చిక్కాల రామచంద్రరావు: మునిసిపాలిటివారికి దానిపై మేము డైరెక్షన్స్ ఇస్తామని చెప్పాను.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి(పెదపల్లి): ఇక్కడ జరిగిన అవినీతి అంతా సి.ఇ.ఓ. చేశారు. దాని మీద యాక్షన్ తీసుకోవాలి. సి.ఇ.ఓ., ప్రెసిడెంట్‌లపైన యాక్షన్ తీసుకోవాలి. ఆవిధంగా కాకుండా టోటల్ బాడీని రద్దుచేశారు. ఇది సరైనది కాదు. ఈ బాడి క్రొత్తది. ఈ బాడి ఎలక్ట్ కాకముంది ఈ అవినీతి కార్యక్రమాలు జరిగాయి. ఈ బాడిపై యాక్షన్ తీసుకుని దీనిని రద్దుచేయటం జరిగింది. ఇది ఎంతవరకు సమంజసం?

శ్రీ చిక్కాల రామచంద్రరావు: సి.ఇ.ఓ.గారు చేసిన పొరపాట్లలో కొంతవరకు మేనేజింగ్ కమిటీకి కూడా సంబంధం ఉన్నది. కాబట్టే కమిటి ఛైర్మన్, ఆరుగురు డైరెక్టర్స్‌ను సస్పెండ్ చేశాము, కమిటీని రద్దుచేశాము. అంతకుముందే నలుగురు డైరెక్టర్లు రాజీనామా చేశారు.

## విద్యుచ్ఛక్తి శాఖ నడిపే ఆసుపత్రుల ప్రైవేటీకరణ

ప్రశ్న సంఖ్య.34 (4548-సి)

సర్వశ్రీ ఎస్. వెంకటేశ్వరరావు( తుంగతుర్తి), కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) - గౌరవనీయులైన ఇంధనశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) అప్పర్ సీలేరు, మోతుగూడెం, శ్రీశైలంవద్ద విద్యుత్‌శాఖ నిర్వహిస్తున్న ఆసుపత్రులను ప్రైవేటీకరణ చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**ఇంధనశాఖామంత్రి (శ్రీ కె. సుబ్బారాయుడు):**

అ,ఆ) మారుమూల ప్రాంతాలలో ఉన్న ఎ.పి.జెన్‌కో ఆసుపత్రులను నిర్వహించటానికై అర్హత కలిగిన అనుభవజ్ఞులైన వైద్య, వైద్యేతర సిబ్బంది సేవలను పొందడంలో ఎదురవుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకుని, అట్టి మారుమూల ప్రాంతాలలో పనిచేస్తున్న ఉద్యోగుల కోసం ప్రాథమిక వైద్య సేవలను మరింత మెరుగుపరచాలనే దృష్టితో సీలేరు, శ్రీశైలం కాంప్లెక్సులలో ఉన్న ఆసుపత్రుల నిర్వహణా బాధ్యతలను 3 సంవత్సరాల కాలంపాటు మెరుగైన వైద్య సేవలను అందించడానికి వృత్తిపరంగా సామర్థ్యం ఉన్న కార్పొరేట్ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రులలో ఒకదానికి అప్పగించాలని ఎ.పి.జెన్‌కో నిర్ణయించినది. అవసరం కాగల సర్వీసుల నిర్దేశం ప్రకారం కాంపిటీటివ్ బిడ్ ఇవ్వజూపిన రాష్ట్రంలోని ప్రతిష్టాత్మకమైన ఆసుపత్రులలో ఒకటైన మెస్సర్స్ కామినేని ఆసుపత్రిని ఎ.పి.జెన్‌కో ఎంపిక చేసింది. ఎంపిక చేసిన ఆసుపత్రి 1-3-2002 నుండి సేవలను అందించటం ప్రారంభించినది. ఒప్పందం 3 సంవత్సరాల కాలంపాటు ఉన్నప్పటికీ 3 నెలల నోటీసు ఇచ్చి ఏర్పాటును రద్దుచేసుకునే వీలున్నది.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు: మేడమ్ స్పీకర్, ఎ.పి.జెన్‌కో ఆసుపత్రులన్నింటినీ కామినేని ఆసుపత్రివారికి మూడు సంవత్సరాలపాటు నిర్వహించటానికి ఇచ్చారా? మారుమూల ప్రాంతాలైన మోతుగూడెం, ఎగువ సీలేరులలో గవర్నమెంట్ ఆసుపత్రులు లేవు. అక్కడ ప్రజలకు వైద్య సేవలు లేవు. ఇచ్చట కామినేని ఆసుపత్రికి ఇవ్వటంవలన ప్రజానీకానికి వైద్యసేవలు అందటంలేదు, ఉద్యోగులకు కూడా వైద్య సేవలు అందటంలేదు. ఉమా కాంతారావు అనే ఎస్.ఇ. సతీమణి కూడా సరైన వైద్య సేవలు సరైన సమయంలో అందక మరణించారు. అచ్చటి ప్రజలకు, ఉద్యోగులకు సరైన వైద్య సదుపాయాలు అందిస్తారా? అక్కడ పనిచేసే వైద్య సిబ్బందిని అదే ఆసుపత్రిలో కొనసాగిస్తారా?

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, గతంలో కూడా ఈ ప్రశ్న రావటం జరిగింది. మారుమూల ఏజన్సీ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు వైద్య సదుపాయాన్ని అందించే అవకాశం కామినేని హాస్పటల్స్‌వారికి ఇచ్చారు, చాలా మంచిది. మంత్రిగారు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి ఆయా ప్రాంతాలలో ఈ కామినేని హాస్పటల్‌ద్వారా సరైన వైద్య సేవలు అందుతున్నాయో, లేదో చూడాలి. ఒప్పందం రద్దుచేసుకునే అధికారం మనకు ఉంది కాబట్టి గతంలో అక్కడ వైద్యశాఖలో పనిచేసిన అధికారులను అక్కడే నియమించి పర్యవేక్షిస్తూ ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలకు, ఉద్యోగులకు పూర్తి స్థాయిలో వైద్యసేవలు అందించటానికి మంత్రిగారు ప్రత్యేకమైన చర్యలుతీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, విద్యుత్‌శాఖవారు గతంలో సీలేరు, మోతుగూడెం, శ్రీశైలంలవద్ద హాస్పటల్స్ నడిపేవారు. గత 25 సంవత్సరాలనుండి మోతుగూడెంలో బోర్డు హాస్పటల్ ఉండేది. గతంలో ఉద్యోగులందరికీ భార్యాపిల్లలతో సహా కుటుంబ సభ్యులందరికీ వైద్యం అందేది. ఇప్పుడు ప్రైవేటువ్యక్తులకు దీనిని అప్పచెప్పటంవల్ల ఒక కుటుంబంలో ఇద్దరికి మాత్రమే వైద్యం అందుతోంది. మిగిలినవారందరూ 300, 400 కిలోమీటర్లు దూరం ఉండే రాజమండ్రి లేక విశాఖపట్నం వెళ్లవలసి వస్తోంది. గతంలో సీలేరు, మోతుగూడెం, శ్రీశైలంలలో బోర్డు హాస్పటల్స్ ఉన్నప్పటి పద్ధతినే తిరిగి కొనసాగించాలని మంత్రిగారిని కోరుతున్నాను. గతంలో ఇతర ఉద్యోగస్తులకు కూడా వైద్య సదుపాయం అందుబాటులో ఉండేది. ఇప్పుడు కుటుంబంలోఇద్దరికి తప్ప వేరెవరికి వైద్య సదుపాయం అందటంలేదు. కనుక వెంటనే ఆ నియామకాన్ని రద్దుచేసి 25 సంవత్సరాలకు పూర్వం ఎటువంటి పద్ధతి ఉన్నదో అదే పునరుద్ధరించాలి. మోతుగూడెం హాస్పటల్ కొండలమధ్యన ఉన్నది. బోర్డు ఉద్యోగస్తులకే కాకుండా ఇతర ప్రజానీకానికి కూడా ఇది భారంగా తయారైనది. దీనివల్ల నష్టం జరుగుతున్నది. 3 నెలల నోటీసు ఇచ్చి ఏర్పాటును రద్దుచేసుకునే వీలున్నదని ఇప్పుడే మంత్రిగారు చెప్పారు. కనుక వెంటనే దీనిని రద్దుచేసుకుని గతంలో మాదిరిగా బోర్డు ఈ హాస్పటల్‌ను నిర్వహించిన ట్లయితే ప్రజలకు ఉపయోగపడుతుందని, ఆవిధమైన చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, కామినేని హాస్పటల్స్‌వారికి మోతుగూడెంవద్ద ఉన్న హాస్పటల్, లోయర్ సీలేరువద్ద ఉన్న రెండు హాస్పటల్స్, అప్పర్ సీలేరువద్ద ఉన్న 3 హాస్పటల్స్, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌వద్ద ఉన్న 4 హాస్పటల్స్, శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్‌వద్ద క్రొత్తగా ప్రారంభించిన ఒక హాస్పటల్‌లను 1-3-2002 నుండి అప్పగించటం జరిగింది. కేవలం మెయింటెనెన్స్ కొరకు మాత్రమే వారికి ఇవ్వటం జరిగింది, హాస్పటల్స్ అన్నీ పూర్తిగా మన పర్యవేక్షణలోనే ఉన్నాయి. ఇవి మారుమూల ప్రాంతాల్లో ఉండటంవల్ల డాక్టర్స్‌ను ఎవరినైనా అక్కడ పోస్ట్ చేసినప్పుడు వారు అక్కడ జాయిన్ అవ్వటానికి ముందుకురావటంలేదు. గడచిన 20, 25 సంవత్సరాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ, పరిసర ప్రాం తాల ప్రజలందరికీ సరైన వైద్య సదుపాయం అందించాలనే పవిత్ర లక్ష్యంతో ఈ విధంగా చేయటం జరిగింది. ఈ విధానంవల్ల ఈనాడు ప్రైవేటు వ్యక్తులకు వైద్య సేవలు అందటం లేదని గౌరవసభ్యులు చెప్పారు. కామినేని హాస్పటల్స్‌వారు ఈనాడు అక్కడ ఉన్న ప్రైవేటువారికి కూడా ఎటువంటి ఫీజు లేకుండా వైద్యసేవలు అందిస్తున్నారు. ప్రతి మూడు నెలలకొకసారి ఆ ప్రాంతంలో ఉన్నవారికొరకు హెల్త్ క్యాంప్స్ ఏర్పాటుచేసి మెడిసిన్స్, చిన్నచిన్న ఆపరేషన్స్ ఫ్రీగా చేస్తూ వైద్య సహాయం అందించే విషయం కూడా ఒప్పందంలో ఉన్నది. ఇప్పటివరకు 15 మంది డాక్టర్లు మూడు నెలలకాలంలో అక్కడకు వెళ్లి అక్కడ ఉన్నవారందరినీ చెక్‌చేశారు.

ఒక మంచి ఉద్దేశ్యంతో మనం ఈ విధానాన్ని ఏర్పాటుచేసుకున్నాము. మనం ఈ ఏర్పాటుచేసుకోకముందు లోయర్ సీలేరులో ఇద్దరు డాక్టర్లు, నలుగురు పారామెడికల్ స్టాఫ్ ఉండేవారు. ఈనాడు అక్కడ ఇద్దరు డాక్టర్లు, తొమ్మిదిమంది పారామెడికల్ స్టాఫ్ ఉన్నారు. అంటే అక్కడ అయిదుగురు పారామెడికల్ స్టాఫ్ అదనంగా వచ్చారు. అదేవిధంగా అప్పర్ సీలేరులో గతంలో ఒక డాక్టర్, నలుగురు పారామెడికల్ స్టాఫ్ స్థానే ఈనాడు ఒక డాక్టర్, ఆరుగురు పారామెడికల్ స్టాఫ్ ఉన్నారు. అదనంగా ఇద్దరు పారామెడికల్ స్టాఫ్ వచ్చారు. శ్రీశైలం లెఫ్ట్‌బ్యాంక్ కెనాల్‌వద్దగల హాస్పటల్‌లో గతంలో ఒక డాక్టర్ మాత్రమే ఉంటే ఈనాడు ఒక డాక్టర్, ఆరుగురు పారామెడికల్ స్టాఫ్ అదనంగా వచ్చారు. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్‌వద్దగల హాస్పటల్‌లో గతంలో ఒక్క డాక్టర్ కూడా లేకపోగా ఈనాడు ఒక డాక్టర్‌తోపాటు ఎనిమిదిమంది పారామెడికల్ స్టాఫ్ వచ్చారు. అచ్చన్నాయుడుగారు మాట్లాడుతూ బయటవారికి కూడా వైద్య సేవలు అందిస్తారా, లేదా అని అడిగారు. బయటవారిని కూడా ఎటువంటి ఫీజులేకుండానే చూడటం జరుగుతుంది. మూడు నెలలకొకసారి మెడికల్ క్యాంప్స్ పెట్టి మెడిసిన్స్ కూడా ఫ్రీగా ఇస్తున్నామని తెలియచేస్తున్నాను. అక్కడ పనిచేస్తున్న స్టాఫ్‌ను అక్కడే ఉంచుతారా, బదిలీ చేస్తారా అని అడిగారు. ఇప్పటివరకు అక్కడ పనిచేసిన నలుగురు డాక్టర్లలో ఒకరు ఆర్.టి.పి.పి. కడప, ఒకరు కొత్తగూడం, ఒకరు డొంకరాయి, మరొకరు వి.టి.పి.ఎస్.కు బదిలీ అయ్యారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు, ఉద్యోగస్తులకు సరైన వైద్య సదుపాయం అందించాలనే ఒక మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేశామని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

ఉ.9.30

## వక్ఫ్ సంస్థలకు సహాయక గ్రాంటు

ప్రశ్న సంఖ్య.35 (4540-జడ్)

శ్రీ కె. చంద్రశేఖరరావు - గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, అల్పసంఖ్యాకవర్గాల సంక్షేమశాఖామంత్రిగారూ దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌లో ప్రాంతంవారీగా రిజిష్టరైన వక్ఫ్ సంస్థల సంఖ్య ఎంత?

ఆ) 2000-01, 2001-02 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్‌కు ప్రభుత్వం మంజూరుచేసిన సహాయక గ్రాంటు మొత్తం ఎంత?

ఇ) వక్ఫ్ సంస్థలకు గ్రాంటును ప్రాంతంవారీగా పంపిణీ చేసిన వివరాలు ఏమిటి?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, అల్పసంఖ్యాకవర్గాల సంక్షేమశాఖామంత్రి (శ్రీ ఎస్.ఎమ్.డి. ఫరూక్):**

అ) ఆంధ్ర ---- 1,350
రాయలసీమ ---- 2,024
తెలంగాణా ---- 32,050

ఆ) 2000-01 సంవత్సరానికి : రూ.70,00,000
2001-02 సంవత్సరానికి : రూ.2,20,00,000

ఇ)

| | 2000-01 | | 2001-02 | |
|---|---|---|---|---|
| ప్రాంతాలు | ప్రయోజనం పొందిన సంస్థలు | విడుదల చేసిన మొత్తం | ప్రయోజనం పొందిన సంస్థలు | విడుదల చేసిన మొత్తం |
| ఆంధ్ర | 40 | రూ.23,34,571 | 99 | రూ.49,40,000 |
| రాయలసీమ | 46 | రూ.26,65,000 | 193 | రూ.99,17,000 |
| తెలంగాణా | 57 | రూ.20,00,429 | 158 | రూ.71,43,000 |
| మొత్తం | 143 | రూ.70,00,000 | 450 | రూ.2,20,00,000 |

శ్రీ కె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలోనే చాలా స్పష్టంగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్‌లో రిజిస్ట్రేషన్ చేపించుకున్న సం స్థలు ఆంధ్ర, రాయలసీమలలో కలిపి కేవలం 3,374 ఉన్నాయి. ఒక్క తెలంగాణా ప్రాంతంలోనే 32,050 సంస్థలు ఉన్నాయి. ఇన్ని సంస్థలు కలిగిన తెలంగాణా ప్రాంతానికి రెండు సంవత్సరాలకుగాను ఇచ్చిన గ్రాంటు కేవలం రూ.71 లక్షలు. ఆంధ్ర ప్రాంతానికి ఇచ్చిన గ్రాంటు సుమారు రూ.1.48 కోట్లు. ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు తెలంగాణా ప్రాంతాన్ని బ్రహ్మాండంగా చూస్తున్నామని రోజు చెబుతున్నారు. ఈ ఇన్ఫర్మేషన్ నేను ఇచ్చింది కాదు, మంత్రిగారే సభముందు పెట్టారు. తెలంగాణా అంటే ఇంత వివక్షత ఎందుకు? ఇంత డిస్‌ప్రపోర్షనేట్‌గా ఎందుకు కేటాయించారు? సుమారు 32,000 సంస్థలున్న తెలంగాణాకు రూ.71 లక్షలు, సుమారు 3,000 సంస్థలున్న కోటి రూపాయలకుపైన కేటాయించారు. This is the fate of Telangana. సరైన దామాషాలో కేటాయింపులు జరిపి తెలంగాణాకు న్యాయం జరిగేట్లు చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్.ఎమ్.డి. ఫరూక్: గౌరవసభ్యులు అర్థంచేసుకోవటంలో పొరపాటుపడ్డారు. ఈ డబ్బులు సంస్థలకు ఇవ్వటంలేదు. ఎన్ని సంస్థలు ఉన్నాయో చెప్పాము అంతే. మసీదులకు, ఈద్గా, కాంపౌండ్‌వాల్‌ల నిర్మాణం కొరకు గౌరవ శాసనసభ్యులు అప్లికేషన్స్ పెట్టుకున్నట్లయితే వారికి ఇస్తున్నాము. స్టాటిస్టిక్స్ ప్రకారం రాయలసీమ ప్రాంతంలో ముస్లింలు 14% నుండి 16%, తెలంగాణా ప్రాంతంలో 7% నుండి 8% మంది నివసిస్తున్నారు. 1947 వరకు తెలంగాణా ప్రాంతాన్ని నవాబుగారు ఏలారు కాబట్టి ఉచితంగా చాలా సంస్థలు మంజూరుచేశారు. రాయలసీమ, ఆంధ్రప్రాంతంలో 200 నుండి 300 వరకు సంస్థలు మాత్రమే ఉన్నాయి. ఇటువంటి సంస్థల వివరాలు మాత్రమే చెప్పటం జరిగింది. ఎవరైతే గౌరవసభ్యులు అప్లికేషన్స్ పెట్టుకుంటారో వారికి ఇవ్వటం జరిగింది. అది తెలంగాణా ప్రాంతమా, ఆంధ్ర ప్రాంతమా అనేది చూడలేదు. మసీదు, ఈద్గా, కాంపౌండ్ వాల్‌లకు ఇచ్చేదానికి కూడా తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలంటే ఎట్లా? ఈరోజువరకు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఈవిధంగా ఇవ్వటంలేదు. కేవలం తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే ఈవిధంగా ఇవ్వటం జరిగింది.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, మేము ఏమి మాట్లాడినా రాజకీయమే. వారు చెప్పిన ఫిగర్స్‌నే వారు ఒప్పుకోకుండా మాట్లాడటం, that is politics number one. ఇది నేను తెలియకుండా అడిగిన ప్రశ్న కాదు. నా సొంత నియోజకవర్గానికి సంబంధించి 39 అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. With full consciousness నేను అడుగుతున్నాను. తెలంగాణా ప్రాంతంనుండి ఎన్ని అప్లికేషన్స్ వక్ఫ్‌బోర్డ్‌కు వచ్చాయి? అందులో ఎన్ని క్లియర్ చేశారు? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? మిగిలిన ప్రాంతాలనుండి ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి? ఎన్ని క్లియర్ చేశారు?

శ్రీ ఎన్.ఎమ్.డి. ఫరూక్: నేను ప్రతిరోజు శాసనసభలోనే కూర్చుంటున్నాను. మీ అప్లికేషన్స్ నావద్దకు రాలేదు. మీరు సమర్పించిన 39 అప్లికేషన్స్ బహుశా ప్రిన్సిపల్ సెక్రటరీగారికో లేక వక్ఫ్ బోర్డ్‌కో పంపించి ఉండవచ్చు. వాటిని కలెక్టర్‌గారివద్దకు పంపించి వెరిఫికేషన్ అయిపోయిన తరువాత ఇస్తున్నాము. ఇన్‌స్టిట్యూషన్స్ ఎన్ని ఉన్నాయని అడిగారు, దానిగురించే చెప్పాము, డబ్బుగురించి చెప్పలేదు. వక్ఫ్‌బోర్డ్ బాగుపడాలనే ఉద్దేశ్యంతో, ఆస్తిపాస్తులను మెరుగుపర్చాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు రూ.350 లక్షలు ఇచ్చారు. షాపింగ్ కాంప్లెక్స్‌లలో అధికభాగం తెలంగాణాకే ఇచ్చారు.
ఉ.9.40

శ్రీ కె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, మేము అడుగుతుంటే దానిని రాజకీయం చేస్తున్నామంటారు.అన్ని ప్రాంతాల నుండి దరఖాస్తులు వస్తుంటాయి. ఆ దరఖాస్తులనుదామాషా ప్రకారం క్లియర్ చేస్తున్నామని చాల స్పష్టంగా చెప్పారు. ఎక్కడెక్కడ నుండి ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడిగితే మాత్రం చెప్పడం లేదు అధ్యక్షా, అది సభను మిస్‌లీడ్ చేయడం కాదా?

శ్రీ ఎన్. ఎం .డి. ఫరూఖ్: అధ్యక్షా, ప్రస్తుతం నా దగ్గర ఆ ఇన్‌ఫర్మేషన్ లేదు. గౌరవ సభ్యులకు ఆ సమాచారాన్ని పంపిస్తాను.

## విజయ విశాఖ డైరీలో నిధుల దుర్వినియోగం

ప్రశ్న సంఖ్య.36 (4910)

శ్రీ ఎమ్.వి.మైసూరారెడ్డి(కమలాపురం), శ్రీ జె.సి.దివాకర రెడ్డి – గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా?

అ. విజయ విశాఖ డైరీ, డైరీ ట్రస్ట్ చైర్మన్ తన అధికారాలను దుర్వినియోగపరుస్తూ ప్రజా నిధులను దురుపయోగం చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఆయనపై తీసుకున్న చర్య ఏమిటి?

**పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎస్.కిష్టప్ప):**

అ. మరియు ఆ. నిధుల దురుపయోగం, అధికారాల దుర్వినియోగం మొదలైన వాటిని ఆరోపిస్తూ విజయ విశాఖ డైరీ, డైరీ ట్రస్ట్ చైర్మన్‌పై కొన్ని ఫిర్యాదులు అందాయి. ఈ విషయంలో విచారణ జరిపి, నివేదికను సమర్పించమని సహకార సంస్థల రిజిస్ట్రారుకు ప్రభుత్వం సూచించింది.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి: స్పీకర్ మేడమ్, మంత్రి గారు కప్పదాటు సమాధానం చెప్పారు. ఆరోపణలు వచ్చాయన్నారు. కాని ఆ ఆరోపణలేమిటో తెలిపితే నేను తదుపరి ప్రశ్నలు అడుగగలను. కాబట్టి ఆ ఫిర్యాదులు, ఆరోపణల గురించి చెప్పమనండి.

శ్రీ ఎస్.కిష్టప్ప: అధ్యక్షా, అతని మీద ఆరు ఆరోపణలు చేస్తూ జడ్.పి.టి.సి. మెంబర్ ఒక రెప్రజెంటేషన్ ఇచ్చారు. అవి:

1. ఎ. తులసిరావ్‌పై యలమంచిలి న్యాయస్థానంలో పెండింగ్‌లో వున్న క్రిమినల్ కేసులు.

2. వ్యవహారంలో డైరీ ట్రస్ట్ అని పిలువబడే ఉద్యోగ సంక్షేమ ట్రస్ట్ ద్వారాపాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల సమాఖ్య నిర్వహిస్తూ నిధులను మళ్లించి పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య నిర్వహణ.

3. పాల ఉత్పత్తిదారుల, ఉద్యోగుల విద్య, వైద్య ఆరోగ్య మరియు వైద్య సంక్షేమ ట్రస్ట్ నిర్వహణ.

4.ఆస్తుల విలువలను తప్పుగా ప్రకటించుట.

5. బిల్డింగులు, సినిమాహాళ్ల నిర్మాణం.

6.పబ్లిక్‌ను వేధించుట మరియు మోసగించుట.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి: స్పీకర్ మేడమ్, పై ఆరోపణలు మాత్రమే కాదు. ఇంకా చాలా వున్నాయి. పాల కొనుగోలులో ఐదు పైసల ప్రకారం వసూలు చేశారు. అదిరు. 50 లక్షల పైన వస్తుంది. పాల అమ్మకాలపై పది పైసల చొప్పున అదొక రు. 50 లక్షలొస్తుంది. ఉత్పత్తిదారులకు చెల్లిస్తున్న ధరల వ్యత్యాసం అది ఒక మూడు కోట్ల రూపాయలు, బోనస్ 20 శాతం చొప్పున అదొక రు.25 లక్షలు ఈవిధంగా ప్రతి సంవత్సరం ఎనిమిది కోట్ల రూపాయలు వస్తుందని పేపర్లలో వచ్చిన వార్తలను బట్టి తెలుస్తుంది. ఉద్యోగుల అభ్యున్నతి కోసం ఎటువంటి కార్యక్రమాలు చేయకుండా డైరీకి అవసరం లేకపోయినా కంపెనీలకు లాభం చేకూర్చేవిధంగా వాహనాలు, యంత్రాలు కొనుగోలు చేయడం , ముఖ్యంగా 50 కోట్లతో బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్‌ను కొనుగోలు చేయడం లాంటివి వున్నాయి.ఈవిధంగా ఆయనమంచి కార్యక్రమాలు చేయడం కోసం ఏర్పాటు చేసిన ఒక ట్రస్టును ఆయనదుర్వినియోగం చేసి తన సొంత లాభాలకు వినియోగించుకున్నారు. అది ఒక రాజకీయ పునరావాస కేంద్రంగా మిగిలిపోయింది. ఉద్యోగుల సంక్షేమం కోసం ఈ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసుకొని ఏన్నో అక్రమాలు చేయడం ద్వారా కొన్ని కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగింది. ఇవన్నీ నేను చెప్పడం కాదు. ఈనాడు పేపర్లో వచ్చింది. గత 17 ఏళ్లుగా అధికారులను తన చెప్పుచేతల్లో పెట్టుకొని తన కార్యకలాపాలనుయథేచ్ఛగా కొనసాగిస్తున్న పాలకమండలి చైర్మన్‌గాఆయన అనుగ్రహం లేనిదే అక్కడ ఏమీ జరగదు. ఒక స్కూల్ బిల్డింగ్‌ను కట్టించి దానిని నారాయణ కోచింగ్ సెంటర్ వారికి రెంట్‌కు ఇవ్వడం వల్ల అక్కడి పాల ఉత్పత్తిదారుల పిల్లలు మాత్రం షెడ్లలో చదువుకుంటున్నారు. ఆట్రస్ట్‌కు జీవిత కాలం చైర్మన్‌గా ఆయనే ఉండేలా పాస్ చేసుకున్నారు. సహకార శాఖాధికారులను లోబరచుకొని ఆయనకు వత్తాసు పలికేవిధంగా ఆడిట్ రిపోర్టులను

కూడా తారుమారు చేశారన్న ఆరోపణలుకూడా ఉన్నాయి.ఆయన మీద వచ్చిన ఇన్ని ఆరోపణలపై ఆర్.సి.ఎస్. విచారణ చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్న నమ్మకం ఎంతమాత్రం లేదు. అధ్యక్షా, శాసన సభ్యులమైన మేము తమరి సహకారంతో విదేశీ పర్యటనలు చేసి అక్కడి విధానాలు గమనించడం జరిగింది. నేను అక్కడ అబ్జర్వ్ చేసిందేమిటంటే అక్కడ అవినీతి అన్నది ప్రజల్లో కాని ప్రభుత్వంలో కాని లేదు. చట్టాలను ప్రజలు తుచ తప్పకుండా పాటిస్తారు. అక్కడ ప్రజల్లోనూ, ప్రభుత్వంలోనూ చక్కటి డిసిప్లిన్ ఉంది. మంత్రి గారు సమాధానం చెబుతూ ఆయన మీద వచ్చిన ఆరోపణల మీద ఆర్.సి.ఎస్.తో విచారణకు ఆదేశించామని చెప్పారు. ఇన్ని ఆరోపణలు వున్న వ్యక్తిని విదేశీ పర్యటనకు ఎలా పంపించారు?

మేడమ్ స్పీకర్ః ఒక ప్రశ్న మీద ఎంత సేపు మాట్లాడతారండీ? ఇప్పటికే పావు గంట అయ్యింది.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః స్పీకర్ మేడమ్, సింగిల్ సప్లిమెంటరీ కదా మేడమ్. అందుకే అన్ని డీటెయిల్స్ చెబుతున్నాను.

మేడమ్ స్పీకర్ః త్వరగా పూర్తి చేయండి.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః ఇది నైతిక విలువలకు సంబంధించిన విషయం మేడమ్. అన్ని విషయాలు చెప్పాలి గదా. అన్ని ఆరోపణలున్న వ్యక్తిని, ఆర్.సి.ఎస్. విచారణలో వున్న వ్యక్తిని విదేశాలకు ఏవిధంగా పంపించారని అడుగుతున్నాను. పైగా ఆయన మీద ఒక క్రిమినల్ కేసు వుంది. ఒక ఎమ్.పి.డబ్ల్యు. కూడా వుంది. ఇన్ని ఆరోపణలున్న వ్యక్తిని, ఆర్.సి.ఎస్. విచారణను ఎదుర్కొంటున్న వ్యక్తిని విదేశాలకు పంపించారంటే ఆ ఆర్.సి.ఎస్. విచారణ వల్ల ఎంతవరకు ఉపయోగముంటుందో అందరికీ తెలిసిందే. అందుకే ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటేఈ విషయంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ కాని చీఫ్ సెక్రటరీ చేత గాని విచారణ చేయిస్తారా?

శ్రీ ఎన్.కిష్టప్పః మా దృష్టికి వచ్చిన ఆరోపణల మీద ఆర్.సి.ఎస్.ను విచారణ చేయమని సూచించాము. ఇంకా ఏమైనా ఆరోపణలుంటే వాటిని కూడా ఆయనను విచారణ చేయమని సూచిస్తాము. ఎందుకంటే ఈ డైరీని1995లో మ్యాక్స్ యాక్ట్ క్రిందకుబదలాయింపు చేయడం జరిగినందున ఎటువంటి విచారణలైనా కేవలం ఆర్.సి.ఎస్. మాత్రమే చేయవలసివుంటుంది. ఆర్.సి.ఎస్. విచారణపై ట్రిబ్యునల్‌కు వెళ్లే అవకాశముంటుంది కాని దానిలోప్రభుత్వానికికూడాజోక్యంచేసుకునేఅవకాశముండదు.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః మ్యాక్స్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోలేదంటే మరి ప్రజాధనాన్ని ఆయనకు దారాదత్తం చేయడమే అవుతుంది కదా? పైగా ఆయన జీవిత కాలం చైర్మన్‌గా వున్నారు కాబట్టి ఆయన జీవిత కాలం ఆ డైరీని ఆయనకు దారాదత్తం చేయడమేనా? మూడు జిల్లాలకు సంబంధించిన ఈ డైరీని ఒక వ్యక్తికి దారాదత్తం చేసి ప్రజల సొమ్ము దుర్వినియోగం అవుతుంటే చూస్తూ వూరకుండవలసిందేనా?

(అధికార పక్షం వైపు నుండి అభ్యంతరాలు)

మేడమ్ స్పీకర్ః ఇంకా ఏమైనా కంప్లెయింట్స్ వుంటే మినిస్టర్ గారికి పంపించండి. విచారణ జరిపిస్తారు.

శ్రీ ఎన్.కిష్టప్పః మేడమ్ స్పీకర్, ఆడిట్ చేయడం లేదనేది కరెక్ట్ కాదు. ప్రతి సంవత్సరం ఆడిట్ జరుగుతూనేవుంది. ఈ డైరీ మొదలుపెట్టినప్పటి నుండి 1992-93లో తప్ప ప్రతి సంవత్సరం లాభాలు వస్తునేవున్నాయి. ఆ చైర్మన్ కూడా చట్ట పరిధిలోనే ఎన్నికయ్యారు తప్ప అందులో ప్రభుత్వం యొక్క జోక్యం లేదు. ఆరోపణలు ఇంకా వున్నాయని చెప్పారు కనుక వాటిని మాకు ఇస్తే వాటిపై కూడా విచారణ చేయమని ఆర్‌సి.ఎస్.కు పంపించడం జరుగుతుంది.

ఉ. 9.50

డా. ఎం . వి. మైసూరారెడ్డిః ప్రభుత్వం చేసిన చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుని ఒక వ్యక్తి ట్రస్టును తన సొంతం చేసుకోవడం చాలా తప్పు . ముఖ్యమంత్రిగారు ఈ సభలోనే వున్నారు. ఏవిధంగా ఆ ఛైర్మన్‌ను విదేశాలకు పంపించారు? చెప్పమనండి. పంపించకూడదని నేను చెప్పడం లేదు. ఆయన మీద ఆరోపణలున్నాయి, ఒక క్రిమినల్ కేసు కూడా వుంది. ఫారెన్ టూర్‌లో నేను కూడా ఆయనతోబాటు ప్రయాణం చేశాను. ఆయన మీద నాకేమీ ద్వేషం లేదు. నేను వేసిన ప్రశ్న విదేశాలకు వెళ్లకు ముందు వేసిన ప్రశ్న. లాటరీలో అదృష్టవశాత్తు నాకు తగిలింది, ఆయనకు అది దురదృష్టం అయింది. ఇక్కడ రెండు అంశాలు మిళితమై వున్నాయి. విశాఖ డెయిరీలో కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్ ప్రకారం సహకార సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. డెయిరీకి సంబంధించి ఒక ట్రస్టు వుందని ప్రజలకు, సంఘాలకు తెలియనీయకుండా అంత గోప్యంగా పెట్టినపుడు, ఇక ఏవిధంగా ఇంటర్నల్ ఆడిట్, ఎక్స్‌టర్నల్ ఆడిట్ జరుగుతాయి? ఒక వ్యక్తి పాలనలోకి ఆస్తులు పోవడాన్ని ప్రభుత్వం చూస్తూ కూర్చోవడం అంటే అంతకన్నా దౌర్భాగ్యమైన పరిస్థితి మరొకటి వుండదు. ఏవిధంగా ఆయనను విదేశాలకు పంపించారు? చెప్పమనండి.

శ్రీ ఎన్. కిష్టప్పః అధ్యక్షా, జిల్లా యూనియన్లు చాలా వున్నాయి. విజయ విశాఖ డెయిరీను ప్రతి సంవత్సరం లాభాల్లో నడిపిస్తున్నారని, ఆ ఛైర్మన్ తీసుకున్నటువంటి స్టెప్స్ బాగా వున్నాయనే ఉద్దేశ్యంతో ఆయనను ఫారెన్ టూర్స్ కు ఎంపిక చేసి వుండవచ్చు గాని ప్రత్యేకమైన ప్రేమతోగాని ఇతరత్రా కారణాలతో కాదు. ప్రతి సంవత్సరం కూడా విజయ విశాఖ డెయిరీ లాభాల్లో రన్ అవుతోంది. ప్రతి సంవత్సరం డెయిరీను లాభాలలో నడిపిస్తూ సక్రమంగా ఆడిట్ చేయిస్తున్న ఛైర్మన్‌ను ఇతర దేశాలకు పంపిస్తే అక్కడ పాటిస్తున్న పద్ధతులను తెలుసుకుని, ఆ అనుభవంతో డెయిరీని ఇంకా ముందుకు తీసుకెళతారనే ఉద్దేశ్యంతో ఎంపిక చేశారే తప్ప మరొకటి కాదు. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఆడిట్ జరగడం లేదని అంటున్నారు, అదేమీ కాదు, ప్రతి సంవత్సరం ఆడిట్ చేస్తున్నారు. ఆవిధంగా విజయ విశాఖ డెయిరీ నడుస్తోంది. అదే విధంగా సభ్యులు కొన్ని ఆరోపణలు చేశారు. వివరాలను పంపిస్తే సహకార సంఘాల రిజిస్ట్రార్‌తో వాటిపై విచారణ చేయమని చెబుతాను. చట్టపరంగా ఏమి చర్యలు తీసుకోవాలో అవి తీసుకోమని సూచించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, ఇక్కడ లాభనష్టాలకు సంబంధించిన సమస్య కాదు. ప్రతి లీటరుకు 20పైసలో 50 పైసలో వసూలు చేస్తుంటే ట్రస్టులో డబ్బులు లేకుండా ఎలా పోతాయి? ట్రస్టు సంక్షేమ కార్యక్రమాలు చేయడానికే గాని వ్యాపారం చేయడానికి కాదు. సంక్షేమ కార్యక్రమాలు చేయమని చెప్పండి. సంక్షేమ కార్యక్రమాలు చేయలేని ట్రస్టు విషయంలో ప్రభుత్వం ఏమీ చేయకుండా చేతులు ముడుచుకుని కూర్చుంటే ఎలా? ఇది ఏవిధంగా సమంజసం అని అడుగుతున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఎన్. కిష్టప్పః అధ్యక్షా, డెయిరీ ట్రస్టుగా వ్యవహరించబడే ఈ మిల్క్ ప్రొడ్యూసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఎడ్యుకేషనల్, హెల్త్ అండ్ మెడికల్ వెల్ఫేర్ సొసైటీ, విశాఖపట్నం – రిజిస్ట్రేషన్ ఆఫ్ సొసైటీస్ యాక్ట్,1860 క్రింద 1989లో 504 నెంబర్ సొసైటీగా రిజిస్టర్ చేయబడింది. ప్రతి కిలో గేదె పాల ప్యాకెట్‌పై మరియు ప్రతి కిలో టోటల్ సాలిడ్స్ గల ఆవు పాలపై యాభై పైసల ప్రకారం వసూలు చేయుటకు మిల్క్ కమీషనర్ విశాఖ డెయిరీని 1992లో అనుమతించారు. కార్పస్ నిధి క్రింద రూ. 3కోట్లకు చేరుకునేంత వరకు సదరు వసూళ్లు కొనసాగించుటకు మిల్క్ కమీషనర్ పర్మిషన్ ఇచ్చిన తర్వాత, జనరల్ బాడీ మీటింగులో ఈ మేరకు ఒక రెజల్యూషన్ పాస్ చేసిన తర్వాత, ప్రతి లీటర్‌కు యాభై పైసలు వసూలు చేసుకునే విధంగా పర్మిషన్

ఎం .డి. గారు ఇచ్చిన తర్వాత ఆ మూడు కోట్ల రూపాయలను ఉపయోగించకోవడానికి ట్రస్టుకు పర్మిషన్ ఇచ్చారే తప్ప, ఎటువంటి పర్మిషన్ లేకుండా, జనరల్ బాడీలో రిజల్యూషన్ పాస్ చేయకుండా చేసినటువంటిది కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఒక ప్రశ్నను పట్టుకుని ఇంత టైము వృధా చేస్తే ఎలా? మీరంతా సీనియర్ సభ్యులు, సింగిల్ సప్లిమెంటరీలకు ఇంత టైము తీసుకుంటే ఎలా?

డా.ఎం .వి. మైసూరారెడ్డి: ఏమి చేయమంటారు మేడమ్? ఎక్కడ చూసినా కోట్ల రూపాయల కుంభకోణాలు జరుగుతున్నాయి.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయండి మేడమ్.

మేడమ్ స్పీకర్: అర్థ గంట చర్చ జరిగిన తర్వాత ఎలా పోస్ట్‌పోన్ చేస్తామండీ? ఏవైనా కాంప్లెయింట్స్ వుంటే మినిష్టర్‌గారికి పంపించండి, రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీ చే విచారణ జరిపిస్తామని మంత్రిగారు చెబుతున్నారు కదా. ముందు మంత్రిగారికి సమాచారం పంపించండి. సింగిల్ సప్లిమెంటరీలకు ఇంత సమయం తీసుకోవడం సమంజసం కాదు.

డా. ఎం . వి. మైసూరారెడ్డి: స్పీకర్ మేడమ్ మాకు ఒక నిముషం సమయం ఇవ్వండి. ట్రస్టు నడపడానికి ఆర్‌సిఎస్ మూడు కోట్ల రూపాయలను వసూలు చేయడానికి ఏవిధంగా పర్మిషన్ ఇచ్చారు? మూడు కోట్లు అయిన తర్వాత మళ్లీ ఏవిధంగా వసూలు చేస్తారు? ఆవిధంగా చేయవలసిన అవసరం ఏమిటి? ఎన్ని నిధులు వచ్చాయో చెప్పండి. ఆ ఛైర్మన్‌ను శాసనసభ్యులతోబాటు ఏవిధంగా విదేశాలకు పంపించారు? అసలు దాని పర్పస్ ఏమిటి? ముఖ్యమంత్రిగారు సభలోనే వున్నారు కాబట్టి చెప్పాలని కోరుతున్నాను. సభలో వుండి కూడా సమాధానం చెప్పకుంటే ఎలా మేడమ్?

శ్రీ నిమ్మల కిష్టప్ప: అధ్యక్షా, పాల ఉత్పత్తిదారులకు మరియు అందులో పని చేసే సిబ్బంది, ఉద్యోగులకు మెడికల్ ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి కార్పస్ ఫండ్‌ను ఉపయోగించి ఒక హాస్పిటల్‌ను కట్టాలనే సదుద్దేశ్యంతో అందరూ కలిసి చేసిన తీర్మానం మేరకు, ఎండి గారు ఇచ్చిన పర్మిషన్ మేరకు ఈ రూ. 3కోట్లను వసూలు చేయడానికి 1992లో పర్మిషన్ ఇచ్చారు. అయితే ఈ మూడు కోట్లు సరిపోవని, మరొక కోటి రూపాయలు అవసరం అవుతాయని చెబితే 27.11.97 నాడు దానికి ఎండి గారు పర్మిషన్ ఇచ్చారు. ఆవిధంగా కొనసాగుతోందే తప్ప మరొకటి కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. ఎం . వి. మైసూరారెడ్డి: మరి వాహనాల కొనుగోలు, కూలర్స్ ఇవన్నీ ఎలా వచ్చాయి? ఆయన చెప్పిన ప్రకారం హాస్పిటలకు మూడు కోట్లు సరిపోవని అనుకున్న తర్వాత మరొక కోటి రూపాయల వసూలు చేశారు. అయితే ఇప్పటి వరకూ వసూలు చేస్తూ వాహనాలు కొనుగోలు చేస్తున్నారు, బల్క్ మిల్క్ ఆర్డర్స్ చేస్తున్నారు. ఈ ట్రస్టు మీద పెత్తనం చేస్తున్నారు. ఇక్కడ వ్యాపార లావాదేవీలు ఉండవలసిన అవసరం లేదు. ఇక్కడ అవకతవకలు జరుగుతున్నాయి కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఒక హౌస్ కమిటీని వేయమనండి. లేకపోతే చీఫ్ సెక్రటరీతో విచారణ చేయించమనండి. దీనిపై ముఖ్యమంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

ఉ.10.00

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈ డెయిరీకి సంబంధించి సమాచారం ఇప్పుడే నాకు వచ్చింది. ఫిగర్స్ లేవు కాని కొంత సమాచారం వుంది. ఈ డెయిరీని మాక్స్ లోకి తీసుకుని రన్ చేయడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో వున్న అన్ని డెయిరీలలోకెల్లా బెస్ట్ డెయిరీ విశాఖపట్నం డెయిరీ . తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి రాజమండ్రిలో వున్న కోఆపరేటివ్ డెయిరీ ఫెయిల్ అయిన తర్వాత ప్రస్తుతం వున్న మూడు జిల్లాలతోబాటు ఈ రెండు జిల్లాలను కూడా విశాఖ డెయిరీలో ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. అక్కడి ఫార్మర్స్‌కు బెస్ట్ సర్వీసెస్ ఇస్తున్నారు. వాళ్లకు సంబంధించి స్కూల్ పెట్టిన మాట వాస్తవం . అదే మాదిరిగా హాస్పిటల్ కూడా కట్టారు. హాస్పిటల్ రేట్లు కూడా అందరికీ అందుబాటులో వున్నాయి. నేను స్కూల్‌కు వెళ్లి చూశాను, బెస్ట్ బిల్డింగ్ కట్టారు. ఎవరైనా మంచి పని చేస్తే దాన్ని చెడగొట్టడమే మీ ఏకైక కార్యక్రమం . మీకు మరొక కార్యక్రమం లేదు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను, ఈ విశాఖపట్నం డెయిరీ ఆంధ్రప్రదేశ్‌లో వున్న అన్ని డెయిరీల కంటె మెరుగైన సేవలు అందిస్తున్న మాట వాస్తవం . దాన్ని కూడా డ్యామేజీ చేసి, డీమోరలైజ్ చేసి, బాగా పని చేస్తున్న దాన్ని చెడగొట్టడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారే తప్ప ఇంకొకటి కాదు. దయచేసి ఇలాంటి ఆరోపణలు చేయడం మంచిది కాదు. ఆయనను మూడు సార్లు ప్రజలు, రైతులు యునానిమస్‌గా ఎన్నుకున్నారు. ఏవైతే డెయిరీలను రైతులకు అప్పజెప్పామో వాటిని మాక్స్ లో పెట్టాం . అధికార యంత్రాంగం యొక్క ప్రమేయం తగ్గించాలనే ఉద్దేశ్యంతోటే మాక్స్‌లో పెట్టాం . అందరినీ పొమ్మంటే ఎవ్వరూ పోలేదు. ఈరోజు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతోబాటు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు కూడా వారు మెరుగైన సర్వీసు చేస్తున్నారు. ట్రూ స్పిరిట్‌తో ఒక హాస్పిటల్, స్కూల్ కట్టారు, అదే విధంగా ఒక ఇంజినీరింగ్ కాలేజీ కూడా కట్టడానికి ప్రయత్నిస్తున్నారు. డెయిరీ సభ్యుల పిల్లలకు విద్య, ఆరోగ్య వసతులు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆవిధంగా చేస్తున్నారే తప్ప ఇంకొకటి కాదని తెలియజేసుకుంటున్నాను. మరొకసారి ఇలాంటి ఆరోపణలు చేయకూడదని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు పారదర్శకత గురించి చెబుతుంటారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ స్కూల్ బిల్డింగు చాలా గొప్పగా వుంటుందన్నారు. అయితే ఆ స్కూల్ బిల్డింగును నారాయణ కోచింగ్ సెంటర్‌కు నెలకు లక్ష రూపాయల అద్దెకు ఇచ్చిన విషయం వాస్తవం అవునా? కాదా? ఎక్కడైనా పూర్తిగా దేశానికి, ప్రపంచానికి, ఆ ప్రాంతానికి ఆ సమాజానికి ఉపయోగపడే గొప్ప ట్రస్టు అయితే, అంత గొప్ప ట్రస్టుకు లైఫ్‌టైమ్ ఛైర్మన్ వుండవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఈ పెద్ద మనిషి దానికి లైఫ్‌టైమ్ ఛైర్మన్. ఇది పబ్లిక్ ట్రస్టా లేకపోతే ఫ్యామిలీకి సంబంధించిన ట్రస్టా? ఇది ప్రైవేటు ట్రస్టా లేక వారి కుటుంబానికి సంబంధించిన ట్రస్టా? ఇంత పెద్ద డెయిరీకి, కోట్ల రూపాయల వ్యవహారానికి ఒక వ్యక్తి లైఫ్‌టైమ్ ఛైర్మన్ గా ఎలా వుంటారు? అలాంటి పెద్దమనిషిని శాసనసభ్యులతోబాటు విదేశీ పర్యటనకు పంపించవలసిన అవసరం ఏమి వచ్చింది. ప్రభుత్వ డబ్బు ప్రత్యేకంగా ఆయనకు ఖర్చు చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఇంతకంటె అన్యాయం మరొకటి వుండదు. ఇటువంటి వాళ్లను వెనకేసుకరావడం వంటి దౌర్భాగ్యం, దుర్మార్గం మరొకటి వుండదు. ఇటువంటి పరిస్థితి విదేశాలలో జరిగివుంటే, చైనా లాంటి దేశంలో జరిగివుంటే ఈపాటికి ఉరేసి వుండేవాళ్లు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నారాయణ కోచింగ్ సెంటరుకు సంబంధించి నాకు ఇప్పుడే అందిన సమాచారం ప్రకారం, ఎవరైతే డెయిరీలో పాలు పోస్తారో వాళ్ల పిల్లలకు కోచింగ్ ఇవ్వడానికి ఒక అండర్‌స్టాండింగ్ పెట్టుకున్నారని తెలిసింది. ఇలాంటి పని చేసిన వాళ్లందరికీ ఉరి శిక్ష వేస్తారని అసెంబ్లీలో కూర్చొని మాట్లాడడం సమంజసం కాదు. ఈవిధంగా మాట్లాడే వారిని వేరే దేశాలలో ఏమి చేస్తారో కూడా మనం స్టడీ చేసి తెలుసుకుంటే బాగుంటుంది. ఈ సొసైటీ చాలా బాగా పని చేస్తోంది, అందులో అనుమానమే లేదు. వారు చెప్పినట్టుగా లైఫ్ టైమ్ ఛైర్మన్ వుంటే దాన్ని ఎగ్జామిన్ చేస్తాను. డెయిరీకి ఎవరైతే ఛైర్మన్‌గా వుంటారో వారే ట్రస్ట్ బోర్డుకు ఛైర్మన్‌గా వుంటారు, కావాలంటే ఎగ్జామిన్ చేపిస్తాను. మంచి సొసైటీలను చెడగొట్టడానికి ప్రయత్నం చేయవద్దు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం డెయిరీ మెరుగైన సేవలు అందిస్తోందని మరొకసారి తెలియజేసుకుంటున్నాను. మైసూరారెడ్డిగారు, మీరు ఈవిధంగా మాట్లాడే మీ జిల్లాలో వుండే కోఆపరేటివ్ డెయిరీ, షుగర్

ఫ్యాక్టరీ లను మూసేసే విధంగా చేశారు.  వేరే వాటిని కూడా అదే విధంగా చెడగొట్టవద్దు.  మీరు రోజు ఆ జిల్లాల ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకోండి,  ఏవిధంగా సేవలు అందిస్తున్నారో ఎనలైజ్ చేయండి.  మీ పార్టీ అక్కడ ఎన్నికలలో అభ్యర్థిని కూడా పోటీ పెట్టలేదు.  ప్రజలందరూ ఆయనను యునానిమస్‌గా ఎన్నుకున్నారు.  అలాంటి వారి మీద ఆరోపణలు చేయడం సమంజసం కాదు.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః  అధ్యక్షా, నేను అంత బాధ్యతారహితంగా మాట్లాడే వ్యక్తిని కాదు.  ఈ ట్రస్టు రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని ''ఈనాడు'' పేపరులో వచ్చింది.  సంక్షేమ కార్యక్రమాలను ఈట్రస్టు చేపట్టలేదు.  ఒక రోజు కాదు, మూడు రోజుల పాటు పుంఖానుపుంఖలుగా ఈనాడు దినపత్రికలో ఈ ట్రస్టు గురించి వ్రాశారు.  ఈ ఆరోపణల గురించి వాస్తవాలు ఏమిటో చెప్పండి.  ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ట్రస్ట్ ఛైర్మన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని చెప్పారు. అసలు ఈట్రస్టులకు ఎన్నికలు ఫెయిర్‌గా జరుగుతాయా?  తన సొంత ఎన్నికల అధికారులను నియమించుకుంటారు.  ఈ ట్రస్టులో ఏమైనా న్యాయం జరుగుతోందా?  అక్కడ ఆడిట్ సరిగా జరగడం లేదు.  కోట్ల రూపాయల ప్రజాధనం వుందక్కడ. దానికి సంబంధించి చెప్పేది పోయి రాజకీయం చేస్తారెందుకండీ?  ఏవిధంగా ఈ ఛైర్మన్‌ను శాసనసభ్యులతోబాటు విదేశాలకు పంపించారు?  ఏ జీ.ఓ . ప్రకారం పంపించారో చెప్పండి ముఖ్యమంత్రిగారూ.  విదేశాలలో ఈవిధంగా జరిగితే ముఖ్యమంత్రి ఇలా వుండరు.  దీనికి సమాధానం చెప్పండి.  ట్రస్టును ప్రక్కన పెట్టండి.  శాసనసభ్యులతోబాటు ఈ ఛైర్మన్‌ను ఏవిధంగా విదేశాలకు పంపించారో చెప్పాలని ముఖ్యమంత్రిని కోరుతున్నాను.  ఆయనకు ఏమి సంబంధం?  శాసనసభ్యులను మాత్రమే పంపిస్తామన్నారు, మరి ఆయనను ఏవిధంగా పంపించారు?  ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః  అధ్యక్షా, సొసైటీ నుంచి ఎండి గారు వచ్చారు.  ప్రతి సంవత్సరం ట్రస్టుకు సంబంధించి ఆడిట్ జరుగుతోంది.  డెయిరీకి కూడా ఆడిట్ ప్రతి సంవత్సరం జరుగుతోంది.  రెగ్యులర్‌గా మీటింగులు కూడా పెడుతున్నారు.  డెయిరీకి ఛైర్మన్‌గా ఎవరైతే వున్నారో వారే ట్రస్టుకు లైఫ్‌టైమ్ ఛైర్మన్‌గా వుంటారు, తప్పేమిటి?  ఈయన ప్లేస్‌లో మరొక డెయిరీ ఛైర్మన్‌గా వస్తే ఆయనే లైఫ్‌టైమ్ ఛైర్మన్‌గా ట్రస్టుకు వుంటారు.  ఛైర్మన్‌ను విదేశాలకు ఎందుకు పంపించారని అడుగుతున్నారు.  డెయిరీ డబ్బులు పెట్టి ఆయనను పంపించడం జరిగింది.  ఈవిధంగా బాగా పని చేసే వాళ్లను అవసరమైతే వేరే దేశాలకు కూడా పంపిస్తే  అక్కడ నేర్చుకున్న  అనుభవాలను ఇక్కడ ఇంప్లిమెంట్ చేస్తారు, ఇందులో తప్పేమి లేదని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః  అధ్యక్షా, ప్రభుత్వం చాలా నిస్సిగ్గుగా వ్యవహరిస్తోంది.  నాకు తెలిసి అసలు చైనాలో  మిల్క్ ప్రొడక్షన్ లేదు.  మిల్క్ తాగేవాళ్లు చాలా తక్కువ అక్కడ .  థాయిలాండ్ వంటి దేశానికి డెయిరీ ఛైర్మన్‌ను పంపించామని, అక్కడ ఏవిధంగా మిల్క్ ప్రొడ్యూస్ చేస్తారో తెలుసకుంటారని  ప్రభుత్వం చెబుతుంటే,  ఇంతకంటే నిస్సిగ్గుగా వ్యవహరించే పరిస్థితి మరొకటి వుండదు.  ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, కడప జిల్లాలో  కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, డెయిరీలు పని చేయడం లేదని మైసూరారెడ్డిగారిని ఉద్దేశించి అన్నారు.  గడచిన అయిదారు సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రిగా వున్నది మైసూరారెడ్డి గారా? లేక మీరా?  వారి హయాంలో  కడప షుగర్ ఫ్యాక్టరీ, డెయిరీలు మూతపడ్డాయా? లేక కాంగ్రెస్ పార్టీ హయాంలో మూతపడ్డాయా?  మైకు వుంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం భావ్యం కాదు.  నిన్న మా కిరణ్‌కుమార్ రెడ్డిగారు చెప్పినట్లు,  కుప్పంలో రూ. 12కోట్లు బకాయిలు పడితే  ఏమీ లేదు కాని,  పులివెందుల, కమలాపురంలో కేవలం రూ. 2కోట్లు బకాయిలుంటే చాలా ఎక్కువగా వున్నాయంటారు.  అదేదో మేమే కారణం అయినట్లు మాట్లాడతారు.  ఇది చాలా తప్పు .

మేడమ్ స్పీకర్ః  రాజశేఖర్ రెడ్డిగారూ, పూర్తి చేయండి.  ఇప్పటికే గంట అయిపోయింది.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః  మైకు వాళ్లకు ఇచ్చినపుడు ఏమీ అనరు, మాకు ఇచ్చినపుడు మాత్రం చాలు, చాలు అని అంటారు? ఇదేమి న్యాయమమ్మా?

ఉ.10.10

ప్రభుత్వం ఇంత నిస్సిగ్గుగా ,బ్లాటెంట్‌గా జరుగుతున్న వ్యవహారాలకు స్పందించకుండా సమర్థించుకునే విషయం చాలా అన్యాయం .

(తెలుగు దేశం సభ్యుల నుండి అంతరాయం)

హౌస్ ఆర్డర్‌లోకి వస్తే మాట్లాడుతాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంత నిస్సిగ్గుగా వ్యవహరిస్తోంది. ఈ అడాల తులసీరావు ఐదుగురు తెలుగు దేశం ఎమ్.ఎల్.ఎ.లతో రికమండేషన్ చేయించుకొని, ఐదు విదేశాలకు వెళ్లిన విషయం అందరూ చెబుతున్నారు. నాకు తెలియదు. ప్రభుత్వం ఇంత నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా కాంగ్రెసు శాసనసభా పక్షం తీవ్రమైన ప్రొటెస్ట్ తెలుపుతుంది. ఏదో ఒక విధంగా కోపరేటివ్ రిజిస్ట్రార్‌కు సంబంధం ఉంది. దీని గురించి ఎంక్వైరీ చేయడానికి వీలు లేదని ప్రభుత్వం చెప్పే పద్ధతి చాలా అన్యాయంగా ఉంది. ట్రస్టుకు కోపరేటివ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధం లేదా? ట్రస్టుకు లైఫ్ టైమ్ ఛైర్మన్‌గా ఉంటే వారు చేస్తున్న నిర్వాకాలు ఇన్ని రకాలుగా ఈనాడు పేపర్‌లో పుంఖాను పుంఖాలుగా వస్తే, ఏ మాత్రం పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాధాకరం, దురదృష్టకరం, దుర్మార్గం . ఇటువంటి పరిస్థితికి నిరసనగా కాంగ్రెసు శాసనసభా పక్షం తీవ్రమైన ప్రొటెస్ట్ తెలియచేస్తుంది.

## పి.ఎం.జి.వై. పథకం ద్వారా ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం

ప్రశ్న నెం .37 (4541 – జె)

శ్రీ ఎ.వి.సూర్యనారాయణ రాజు(రాజోలు), శ్రీ కె.అచ్చన్నాయుడు, శ్రీ బి.సత్యానందరావు, శ్రీ కె.వెంకటరావు(మల్లేశ్వరం) – గౌరవనీయులైన రోడ్లు భవనాల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా?

అ. పిఎమ్‌జిఎస్‌వై పథకం ద్వారా రాష్ట్రంలోని రోడ్లు భవనాల శాఖ ప్రధాన రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే ఈ విషయం ప్రస్తుతం ఏ దశలో ఉన్నది?

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః**

అ. అవునండీ.

ఆ. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం అంగీకరించలేదు.

శ్రీ ఎ.వి.సూర్యనారాయణ రాజు ః అధ్యక్షా, పిఎమ్‌జిఎస్‌వై పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రధానమైన ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి కొన్ని ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. దానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఆమోదించలేదని మంత్రిగారు చెప్పారు. ప్రధానమైన రహదారుల నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం ఏమి చర్యలు

తీసుకుంటుంది? ఏ పథకం ద్వారా ఈ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తారు? కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకువచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా? తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజక వర్గంలో ఆర్ అండ్ బి రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. వాటికి సంబంధించిన ప్రతిపాదనలు ఆమోదిస్తారా? అని అడుగుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అధ్యక్షా, జిల్లాపరిషత్ రోడ్సు ఆధీనంలో ఉన్న 17,883 కిలోమీటర్లను ఆర్ అండ్ బి శాఖ వారు ఆధీనంలోకి తీసుకోవడం జరిగింది. పిఎమ్‌జిఎస్‌పై క్రింద రూరల్ రోడ్లు అనే ఉద్దేశ్యంతో ప్రపోజల్స్ కేంద్రానికి పంపించాము. కేంద్రప్రభుత్వం అసలు కనెక్టివిటీ లేని గ్రామాలకు ప్రియారిటీ ఇస్తున్నాము, ఇది రూరల్ రోడ్సులో ఆర్ అండ్ బి శాఖలో ఉన్నాయి కాబట్టి ఇవి మీరు చేయండి, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రోడ్లను చేస్తామని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వంతో సంప్రదించి ఒప్పించడానికి ప్రయత్నం చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడున్న నార్మ్స్ ప్రకారం అసలు కనెక్టివిటీ లేని గ్రామాలకు ప్రాధాన్యత ఇస్తుంది. పిఎమ్‌జిఎస్‌పై రోడ్సు అన్నీ పంచాయితీరాజ్ శాఖ చూస్తుంది. రాజుగారు అడిగిన టేకెన్ ఓవర్ రోడ్సు రాబోయే మూడు సంవత్సరాలలో ప్రపంచబ్యాంకు నిధులు రు.1061 కోట్లు, మార్కెట్ కమిటీ రు.500 కోట్లు, నాబార్డు నిధులు రు.960 కోట్లు మొత్తం కలిపి రు.2521కోట్లతో ఈ గ్రామీణ ప్రాంతాలలో రోడ్సును ఆర్ అండ్ బి రోడ్సును బిటి రోడ్సుగా మారుస్తామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

## మహబూబాబాద్ డివిజన్‌లో సహకార శాఖ భూమి దురాక్రమణ

ప్రశ్న నెం . 38(4548-సి)

శ్రీ శ్రీరామ్ భద్రయ్య (మహబూబాబాద్)- గౌరవనీయులైన సహకార శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ.మెహబూబాబాద్ రెవిన్యూ డివిజన్ ప్రధానం కేంద్రంలోని సహకార శాఖకు చెందిన భూమి ఆక్రమణకు గురి అవుతున్న విషయం వాస్తవమేనా?
ఆ. గతంలో సదరు భూమి అమ్మకానికి టెండర్లును పిలిచిన మాట కూడా వాస్తవమేనా?
ఇ. అయితే ఆ వివరాలు ఏమిటి?

**శ్రీ చిక్కాల రామ చంద్రరావు ః**

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ శ్రీరామ్ భద్రయ్యః అధ్యక్షా, మెహబూబాబాద్ నగరం నడిబొడ్డులో సహకార శాఖకు చెందిన అత్యంత విలువైన 2,165 గజాల స్థలం ఉంది. ఈ స్థలాన్ని అమ్మటం కొరకు 1997లో , 1998లో టెండర్ కమ్ ఓపెన్ ఆక్షన్‌ను సహకార శాఖ అధికారులు నిర్వహించడం జరిగింది. గజానికి రు.9,250 ధర వేలం పాటలో వచ్చినా ఆనాటి అధికారులు టెండర్ ఫైనల్ చేయకుండా తిరిగి రీ టెండర్ చేస్తామని వెళ్లిపోవడం జరిగింది. నేటికీ ఆ స్థలం ఆలనాపాలనా లేక ఎవరి ఆధీనంలో లేక కబ్జాలకు గురౌతున్న విషయం వాస్తవం . ఆ స్థలం నాలుగు రోడ్ల కూడలిలో ఉన్నది. అది అత్యంత విలువైనది. దానిని డెవలప్ చేసి

నాలుగు ప్రక్కల షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించినట్లయితే మా పట్టణానికి అందం వస్తుంది. ఆ స్థలం దురాక్రమణకు గురి కాకుండా డెవలప్‌మెంట్ చేయండి. లేదా టెండర్ అయినా పెట్టండి. లేదా బౌండరీ వాల్ అయినా నిర్మించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావుః గౌరవ సభ్యులు చెప్పిన ల్యాండ్ సహకార శాఖ డిపార్ట్‌మెంట్‌ది కాదు. అది కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్, వరంగల్ వారిది. మెహబూబాబాద్‌లో ఇందిరా చౌక్ సెంటర్‌లో 2545 చదరపు గజాల స్థలం ఉన్నది. అందులో రోడ్డు పోగా మిగిలిన స్థలం 2075 చదరపు గజాల స్థలం ఉంది. దానికి సంబంధించి 1996వ సంవత్సరంలో టెండర్సు పిలిచారు. అప్పుడు ఓపెన్ ఆక్షన్ పెట్టారు. ఆక్షన్‌లో కనిస ధర గజానికి రు.1100 వచ్చింది. గరిష్ట ధర రు.8000 వచ్చింది. బ్యాంకు వారు అనుకున్న రేటు రాలేదని వేలాన్ని రద్దు చేయడం జరిగింది. తేది.6.5.98లో మరల ఆక్షన్‌కు పిలిచారు. ఎవరూ అప్లికేషన్ కూడా పెట్టలేదు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఎటువంటి ఆక్రమణలు లేవు. మెహబూబా బాద్‌లో పంచాయితీ వారి స్థలంలో ఉత్తరం వైపు, తూర్పు వైపు 30 గుడిసెలు వేసుకొని ఉన్నారు. అది కోపరేటివ్ స్థలంలో లేదని మనవి చేస్తున్నాను. అయినప్పటికీ గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకొని దీనిని రీటెండర్ చేయాలా? లేక షాపింగ్ కాంప్లెక్సులు కట్టాలా అనే దాని మీద బ్యాంకు వారికి ఆదేశాలు ఇస్తాము.

## జంటనగరాలలో సెంట్రల్ లైటింగు సిస్టం

ప్రశ్న నెం .39 (4929 )

శ్రీ సి.హెచ్.రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)– గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. విజయవాడ జాతీయ రహదారిపై జంటనగరాలు, సబ్ అర్బన్ మున్సిపాలటీలలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ కొన్ని నెలలు మాత్రమే పని చేసిన విషయం వాస్తవమేనా?
ఆ. ఈ సిస్టమ్‌ను ఏ కార్యం కోసం ఏర్పాటు చేయడం జరిగిందో, ఆ కార్యాన్ని సాధించడం జరిగిందా?
ఇ. సదరు లైటింగ్ సిస్టమ్ కొన్ని నెలల్లోనే విఫలమవడానికి గల కారణాలేమిటి? ఎప్పటి లోగా వీటిని పునరుద్ధరిస్తారు?

**శ్రీ ఎస్.ఎమ్.డి.ఫరూఖ్ః**

అ. లేదండీ.
ఆ. అవునండీ.
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః అధ్యక్షా, మొదటి ప్రశ్నకు లేదని, రెండవ ప్రశ్నకు సగం సమాధానమే ఇచ్చారు. మూడవ ప్రశ్నకు సమాధానంగా ఈ ప్రశ్న ఉత్పన్నం కాదన్నారు. జంట నగరాలలో సబ్ అర్బన్ పురపాలక సంఘాలలో విజయవాడ జాతీయ రహదారి పైన ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ కొన్ని నెలల పాటు మాత్రమే పని చేసిన విషయం వాస్తవమేనా అంటే వాస్తవం కాదన్నారు. ఏ ప్రయోజనం కోసం చేశారంటే సమాధానం చెప్పలేదు. ఆ ప్రయోజనం సాధించారా? అంటే సాధించారు

అని చెప్పారు. నేను నిన్న ఆ ప్రాంతానికి స్వయంగా వెళ్లి చూసి వచ్చాను. విజయవాడ, నాగార్జున సాగర్ వెళ్లే జాతీయ రహదారి పైన జంటనగరాల పరిధిలో గడ్డి అన్నారం నుండి ఎల్‌బి నగర్ మున్సిపాలిటీ లిమిట్స్‌లో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం నిర్ణయించి, దానిని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రారంభించారు. ఆ తరువాత సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ దిల్‌సుఖ్‌నగర్‌లో రాజీవ్ చౌక్ నుండి హయత్‌నగర్ రేడియో స్టేషన్ వరకు నాలుగు దశలలో ఈ పనిని చేపడతామని చెప్పారు.
ఉ. 10.20

ఈ నాలుగు దశలు – రాజీవ్ చౌక్ నుంచి కొత్తపేట చౌరస్తా, కొత్తపేట చౌరస్తానుంచి ఎల్.బి. నగర్ రింగ్ రోడ్డువరకు, ఎల్.బి. నగర్ రింగ్ రోడ్డునుంచి సుష్మా థియేటర్‌వరకు, సుష్మా థియేటర్‌నుంచి హయత్‌నగర్ రేడియో స్టేషన్‌వరకు – ఈ నాలుగు దశలలో చేపడతామన్నారు. మొదటి దశ గడ్డిన్నారం మునిసిపాలిటీలో ఉంది, మిగిలిన మూడు ఎల్.బి. నగర్ మునిసిపాలిటీలో ఉన్నాయి. నేను చెప్పేది నిజమా కాదా అనేది బిజెపి ఫ్లోర్ లీడర్ ఇంద్రసేనారెడ్డిగారిని అడగండి. ఎందుకంటే ఆయనకు ఇంచ్ ఇంచ్ తెలిసేవుంటుంది. నిజమా కాదా అనేది ఆయననుంచి వేరిఫై చేసుకోవచ్చు. ఈ 8వ సెషన్‌లో నాలుగు రోజులలో ఇది మా మూడవ ప్రశ్న. మొదటి ప్రశ్నకు ఆర్.టి.ఎ. ఆఫీసులలో బ్రోకర్లే లేరని మంత్రిగారు చెప్పారు. ఇది హాస్యాస్పదమైన జవాబు......

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్ : గౌరవ సభ్యులు నిన్న రాత్రి పోయివచ్చానని చెపుతున్నారు. నేను రాత్రి మాత్రం పోలేదు కాని ఇంద్రసేనారెడ్డిగారికి బాగా తెలుసు. వారు ఏమి అడిగారో ఒకసారి ప్రశ్న చదువుకోవలసిన అవసరం ఉంది. జంట నగరాలలోను, సబర్బన్ పురపాలక సంఘాల లోని విజయవాడ జాతీయ రహదారిపై ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టం కొన్ని నెలలనుంచి పనిచేయడం లేదు అన్నారు. అది బ్రహ్మాండంగా పని చేస్తున్నది. అదేవిధంగా రెండవ ప్రశ్న అడిగారు. దీనిని ఏ ప్రయోజనం కోసం ఏర్పాటుచేసారని అడిగారు. ప్రజల ఉపయోగం కోసమే లైటింగ్ పెడతాం . దేనికోసం పెడతామో వారికి అర్థం కాకుంటే నన్ను ఏం చేయమంటారు? అదేవిధంగా గడ్డిన్నారంనుంచి ఎల్.బి. నగర్‌వరకు ఏర్పాటుచేసాం, ఇంద్రసేనారెడ్డిగారికి బాగా తెలుసు.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి : అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి, లేకుంటే నేను తప్పు చెప్పినట్టు అవుతుంది. ఇక్కడ స్థానిక ఎం .ఎల్. ఏ. ఉన్నారు.

మేడమ్ స్పీకర్ : ఉపోద్ఘాతం చెపితే ఎలా?....

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి : మంత్రిగారు వారి చెప్పింది కరెక్ట్ అన్నారు. అది కరెక్ట్ కాదని చెపుతున్నాను. నేను మీకు క్లియర్‌గా ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను, ఒక నిమిషం చాలు. మినిస్టరుగారు రైట్ అయినట్టు, సభ్యులమేమో తప్పు అయినట్టా? మొదటి దశ రాజీవ్ చౌక్‌నుంచి కొత్తపేట చౌరస్తావరకు అని చెప్పాము. కొత్తపేట చౌరస్తానుంచి ఎల్.బి. నగర్ రోడ్డువరకు లైట్స్ వెలుగుతున్నాయా అంటే వెలుగుతున్నాయి అంటున్నారు. లైట్స్ వెలగడం లేదని చెపుతున్నాను. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. అక్కడ సెంట్రల్ రోడ్డు డివైడర్ వుంది, దానిపై లైట్ పోల్స్ కొరకు దిమ్మెలు ఏర్పాటుచేసారు. అయితే ఒక మీటరు వెడల్పు వుండవలసిన డివైడర్ కేవలం
9 ఇంచులు మాత్రమే వుండడంవల్ల లైట్ పోల్స్ దిమ్మెలకు లారీలు తగిలి చాలావరకు పోల్స్ క్రింద పడి డామేజ్ అయ్యాయి. పోల్స్ లేకుండానే లైట్స్ వెలిగిస్తారా మునిసిపల్ మినిస్టరుగారు? ఏం జవాబు ఇది? ఇజ్ రైట్?

శ్రీ ఎన్.ఎం డి. ఫరూఖ్ : వారికి అవగాహనా లోపం ఉంది, నేనైతే అక్కడికి పోలేదు కాని ఎక్కడైనా లైట్స్ ఫెయిల్ అయినా, వైర్స్ తెగినా ఇమడియట్‌గా రెక్టిఫై చేయిస్తాను. అలాంటిది ఏమీ లేదు అధ్యక్షా.....

శ్రీ డి . నాగేందర్ (ఆసిఫ్‌నగర్)ః  ఇది  ఇంపార్టెంట్  క్వశ్చన్, పోస్ట్‌పోన్  చేయండి..

## మార్కెటు యార్డుల ప్రయివేటీకరణ

ప్రశ్న నెం . 40 (4950)

శ్రీ  డి.  ఉమామహేశ్వరరావు (నందిగామ)ః   గౌరవనీయులైన  మార్కెటింగ్, గిడ్డంగుల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ)  రాష్ట్రంలో ని సుమారు 860  మార్కెట్  యార్డులను ప్రయివేటీకరించాలనే ప్రతిపాదన ఏ దైనా ప్రభుత్వం వద్ద   ఉన్నదా?

ఆ)  ఆ మార్కెటు యార్డులలో వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలు, కొనుగోళ్లపై విధిస్తున్న మార్కెటు సెస్సు  రూపేణా ప్రభుత్వం  ప్రస్తుతం ఏడాదికి  దాదాపు రూ.200  కోట్ల ఆదాయం పొందుతున్న విషయం   వాస్తవమేనా?

ఇ)  అయితే, ప్రభుత్వం మార్కెట్   యార్డులను ప్రయివేటికరించే తమ ప్రతిపాదనను పునఃపరిశీలిస్తుందా?

**మార్కెటింగ్ శాఖా మంత్రి   (శ్రీ డి. ఆంజనేయులు) ః**

అ)  లేదండీ

ఆ)   గత మూడు సంవత్సరాలలో రాష్ట్రంలోని 294 వ్య వసాయ మార్కెటు  కమిటీల ద్వారా వసూలు చేసిన మొత్తం మార్కెటు రుసుం వివరాలను  ఈ  క్రింద  తెలియజేయడమయింది.

1999-2000  రూ. 164  కోట్లు
2000-2001   రూ. 207   కోట్లు
2001-2002   రూ. 168  కోట్లు

ఇ)  ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ  డి.  ఉమామహేశ్వరరావు ః  అధ్యక్షా,  రాష్ట్రంలో వ్యవసాయ  శాఖ చెక్‌పోస్టులు ఎన్ని ఉన్నాయి? ఎంత మంది సిబ్బంది పని చేస్తున్నారు?  ఎంత ఆదాయం వస్తోంది?  అదేవిధంగా  మార్కెట్  యార్డులలో మార్కెటింగ్ ఫీజును ఎగవేస్తున్న వారిని గుర్తించడానికి మార్కెట్‌యార్డ్  మరియు సేల్ టాక్స్ సిబ్బంది  మధ్య సమన్వయం కోసం ఏమైనా చేస్తున్నారా?   ఇక మార్కెట్ యార్డులలో  కొంతమంది కమిషన్   ఏజెంట్స్ కీలక పాత్ర పోషిస్తూ  మార్కెట్   యార్డులకు మరియు రైతులకు నష్టం కలుగజేస్తున్నారు.   దానిని నివారించడానికి డిపార్ట్‌మెంట్  ఏమి చర్యలు తీసుకొంటోంది?  ఇక మార్కెట్  యార్డులకు వస్తున్న ఆదాయాన్ని మార్కెట్   యార్డుల పరిధిలోని   రైతాంగానికి సాగు నీరు ఇవ్వడానికి లిఫ్ట్  సౌకర్యం ఏర్పాటుచేయడానికి డబ్బు ఇచ్చే ప్రతిపాదన గురించి మార్కెటింగ్ శాఖ ఏమైనా ఆలోచిస్తుందా అని  మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి. ఆంజనేయులు ః రాష్ట్రంలో 605 చెక్‌పోస్టులు ఉన్నాయి. కమర్షియల్ టాక్స్‌వారి ద్వారా వాటిని ఇంకా పటిష్టం చేయడానికి చర్యలు తీసుకొంటున్నాం . అదేవిధంగా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌గురించి అడుగుతున్నారు. అది ప్రస్తుతం పరిశీలనలో ఉంది. ఈమధ్యన దానిని పెడితే బాగుంటుందన్న ఆలోచనలో ఉన్నాం . అయితే ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. ఇక చెక్‌పోస్టులలో ఎంత మంది ఉద్యోగస్థులను పెట్టారని అడిగారు. ప్రతి చెక్ పోస్ట్‌లో ఇద్దరు, ముగ్గురు చొప్పున పెట్టడం జరిగింది. వాటిని ఇంకా పటిష్టం చేయడానికి చర్యలు తీసుకొంటున్నాం . రీసెంట్‌గా చెక్‌పోస్టులపై స్పెషల్ మొబైల్ స్క్వాడ్‌ను కూడా పెట్టడం జరిగింది. కమర్షియల్ టాక్స్ వారిని కూడా సంప్రదించి వాటిని ఇంకా పటిష్టం చేయడానికి కూడా చర్యలు తీసుకొంటున్నాం .

## తిరుపతిలో తుడా వేలం వేసిన ప్లాట్ల కేటాయింపులో జాప్యం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 40-ఎ (5205-సి)

డా. జి. కుతూహలమ్మ (వేపంజేరి)ః- గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) చిత్తూరు జిల్లా, తిరుపతిలోని రాజు నగర్‌లో గల ఇండ్ల స్థలాలను 'తుడా' వేలం వేసిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే , వీటిని ఎప్పుడు వేలం వేసారు?
ఇ) ఈ స్థలాల కొనుగోలదార్ల నుండి ఈ విషయరలో ' తుడా ' వసూలు చేసిన మొత్తం ఎంత?
ఈ) ఈ స్థలాలను కొనుగోలుదార్లకు ఇప్పటివరకు కేటాయించకపోవడానికి గల కారణాలు ఏమిటి?

**శ్రీ ఎస్.ఎండి. ఫరూఖ్ ః**

అ) అవునండీ
ఆ) 2001 , ఏప్రిల్ 13, 14, 15 వ తేదీలలో ఈ స్థలాలను వేలం వేయడమైనది
ఇ) రూ. 64, 76,325 /- లను వసూలుచేయడమైంది.
ఈ) గౌరవ సుప్రీంకోర్టు యథాపూరవ్వ స్థితిని కొనసాగించవలసిందిగా ఉత్తర్వు చేసింది కోర్టు ఉత్తర్వుల దృష్ట్యా స్థలాలను కేటాయించడం జరగలేదు.

డా. జి. కుతూహలమ్మ ః అధ్యక్షా, ఇది తిరుపతిలోని రాజీవ్‌నగర్ ఏరియా. వారు రాజునగర్ అన్నారు, దానిని సరిచేసుకోవలసిందిగా కోరుతున్నాను. నేను ప్రశ్న వేసింది రాజీవ్‌నగర్ గురించి, జవాబు కూడా రాజీవ్‌నగర్ గురించే ఇచ్చారు. అందువల్ల పేరును సరిచేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్లాట్లను వేలం వేసిన మాట వాస్తవమని మంత్రిగారు ఒప్పుకొన్నారు. ప్లాట్లను ఎన్ని దశలలో వేలం వేసారు? ఎంత మంది వేలం పాటలో పాల్గొన్నారు? ఎన్ని ఎకరాలకు వేలం పాట పాడబడింది అనేది ఒక ప్రశ్న. ఇక రెండవ ప్రశ్న ఏమిటంటే వేలం పాట వల్ల సుమారు రూ. 65 లక్షలు వసూలు అయిందని అన్నారు. కాని హుడా ఇన్‌ఫర్మేష్ ప్రకారం రూ. 8.5 కోట్ల డబ్బు వసూలు అయింది, అది కూడా వేరిఫై చేసుకోవాలని కోరుతున్నాను. ఇక సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు స్టేటస్‌కో మెయింటెయిన్ చేయాలి , అందువల్ల లబ్దిదారులకు స్థలాలు కేటాయించలేదని మంత్రిగారు చెప్పారు. సుప్రీం కోర్టు ఏ కారణం చేత స్టేటస్‌కో మెయింటెయిన్ చేయమని చెప్పింది? ఇప్పుడు

ఏమి ఆదేశాలు వచ్చాయి? ఈ వివాదాంమీద ప్రభుత్వం ఒక కమిటీని వేసింది, కమిటీ ఏమి రిపోర్టు ఇచ్చింది? దానిమీద ఏం చర్యలు తీసుకొన్నారో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్ : రాజీవ్‌నగర్‌లో 127 ఎకరాల పోరంబోకు చెరువు ఉంది. ఈ చెరువు భూమిలో 25 ఎకరాల భూమిని ప్రభుత్వ ప్రయోజనాలకు మిగిలించి మిగతా భూమిని 1992 లో ప్రభుత్వం 'తుడా' కు అప్పగించడం జరిగింది. 'తుడా' ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసిన తరువాత అక్కడి మేధావుల సంఘం – ఇంటలెక్చ్యువల్ ఎసోసియేషన్‌వారు అది చెరువు కాబట్టి చెరువును చెరువుగానే ఉంచవలసిన అవసరం వుందని అన్నారు.

ఉ. 10.30

భవిష్యత్తులో ఇది తిరుపతి మునిసిపాలిటికి డ్రింకింగు వాటర్‌కు పనికి వస్తుంది . హైకోర్టులో వెరిఫై చెసిన తరువాత టుడా క్లారిపై చేశారు . లబ్దిదారులు దాదాపుగా 65 లక్షల రూపాయలు జమచేశారు . మళ్లీ ఈ లబ్దిదారులకు వ్యతిరేకంగా మేధావుల సంఘంవారు సుప్రీంకోర్టుకు వెళ్లారు . సుప్రీంకోర్టు స్టేటస్‌కో మెయిన్‌టెయిన్ చేయాలని ఉత్తర్వులు ఇచ్చింది . తిరిగి సుప్రీంకోర్టులో అప్పీలు చేయడం జరిగింది . వెకెట్ చేసిన తరువాత లబ్దిదారులకు కేటాయించడం జరుగుతుందని తెలియచెస్తున్నాను .

డా .జి . కుతూహలమ్మ– అధ్యక్షా అది 184 ఎకరాల చెరువు ప్రాంతం వుంది . 92 ఎకరాలు అని చెప్పడం జరిగింది . తరువాత, 90 ఎకరాలు అంటున్నారు – అది తప్పు . ఎపిహౌసింగు బోర్డుకు 75 ఎకరాలు, టుడాకు 65 ఎకరాలు, గవర్నమెంటుకు 40 ఎకరాలుగా విభజన చేశారు . దీంట్లో 10 కోట్లు ఖర్చు చేసి బాలాజీ డేరీని కూడా నిర్మించారు . 30 కోట్లు ఖర్చు చేసి ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కూడా డెవలప్ చేశారు . ఈ మధ్య రింగు రోడ్డు రేణిగుంట నుండి చంద్రగిరి, రాజీవ్‌నగర్‌కు జరుగుతా వుంది . ఇన్‌ఫ్రాస్ట్రక్చరు డెవలప్ చే సి, రెసిడెన్షియల్ – శాటిలైట్ టౌనుగా 65 ఎకరాలలో ఏర్పాటుచేసి, టుడా ద్వారా వేలం పెట్టారు . ఎంఐజి, హెచ్‌ఐజి అని రెండు రకాల ఇన్‌కమ్ గ్రూపులను పెట్టడం జరిగింది . వేలం వేశారు . ఇంత ఖర్చు చేసిన తరువాత స్టేటస్‌కో చేశారంటున్నారు . చుట్టుప్రక్కల ఇళ్లు, పాఠశాలలు వచ్చాయి . రెసిడెన్షియల్ ఏరియాగా మారిపోయింది . నీటి పరివాహక ప్రాంతం అంతా ఇళ్లు కట్టారు . ఇంత డెవలప్ అయిన తరువాత చెరువు కోసం అని స్టెటస్‌కో మెయిన్‌టెయిన్ చేయాలని మేధావులు కోర్టుకు పోయారని, కోర్టు ఆదేశాలు ఇచ్చిందని అనడం సమంజసంగా లేదు . ఇళ్లస్థలాలుగా ఆ భూమిని అమ్మారు. ఇప్పుడు మంత్రిగారు రు . 65 లక్షలు అంటున్నారు . ఎకరాకు లక్షరూపాయలుకు అమ్మారు . తిరుపతి పట్టణంలో 50 అంకణాలు 4 లక్షలకు పోతున్నది . ఎకరా లక్ష రూపాయలకు పోతున్నది . వెరిపై చేసుకోవాలి . మాకు రిపోర్టు వుంది . రు . 8 కోట్లు చిల్లర దీని మీద వేలం పాటలో వచ్చింది . మీరు ఏమో రు . 65 లక్షలు చెప్పుతున్నారు . వెరిఫై చేయాలి . దీంట్లో రిటైర్ అయిన ఆఫీసర్లు చాలా మంది వున్నారు . మిడిల్‌క్లాసు వారు కూడా వున్నారు . శాటిలైట్ టౌన్‌షిప్ వస్తుందని, ప్రజానీకం వేలం పాటలో పాల్గొని ఒక్కొక్కరు సుమారు 15 వేలు దీని మీద పెట్టుబడి పెట్టి ఉన్నారు . అంటె ఎంతో బాధాకరంగా వుంది .

శ్రీ ఎన్ .ఎం .డి . ఫరూఖ్– గౌరవసభ్యులు చెప్పినట్లు 189 ఎకరాలు వుంది . టుడాకు 90 ఎకరాలు ఇవ్వడం జరిగింది . ఇన్‌ఫ్రాస్ట్రక్చుయ డెవలప్ చేశారు . కాదు అనడం లేదు . డెవలప్‌చేసిన తరువాత మేధావుల సంఘం వారు సుప్రీం కోర్టుకు వెళ్లారు . సుప్రీంకోర్టులో పెండింగు వుంది . సబ్‌జుడిస్ అవుతుంది . వెకెట్ చెయడానికి అప్పీలు చేయడం జరిగింది .

## తాండూరు నియోజకవర్గంలో ఇ.ఎస్.ఐ. ఆసుపత్రిని ఏర్పాటు చేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 40-బి (5206 - ఎస్ .)

శ్రీ పి. మహేందర్ రెడ్డి (తాండూర్)- గౌరవనీయులైన ముఖ్య మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

అ) తాండూరునియోజ కవ ర్గంలోని నాపరాయి పరిశ్రమలోను, సిమెంటు పరిశ్రమలలోనూ అనేక వేల మంది కార్మికులకు ఉపాధి కలిపంచబడుతున్నందున ఆ నియోదకవర్గంలో ఇ.ఎస్ . ఐ . ఆసుపత్రినిప్రభుత్వం మంజూరు చేసిందా?
ఆ) అయినచో, ఆది ప్రస్తుతం ఏ దశలోనున్నది .

**ముఖ్యమంత్రిగారి తరపున టూరిజం శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్)**

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ పి . మహేందర్‌రెడ్డి- రంగారెడ్డి జిల్లా, తాండూరు నియోజకవర్గంలో , కర్ణాటక సరిహద్దులో రెండు సిమెంటు ఫ్యాక్టరిలు వున్నాయి . దానితోబాటు షాబాదు క్వారిస్ కూడా వున్నాయి . అందులో వేల మంది పనిచేస్తున్నారు . అక్కడ ఇఎస్ఐ . హాస్పిటల్ అవసరం వుంది . గతంలో కుడా శ్రీ కృష్ణయాదవ్‌గారు కూడా లేబరు మినిష్టరుగా వున్నప్పుడు హామి ఇచ్చారు . తక్షణమే అక్కడ ఇఎస్ఐ . హాస్పిటల్‌ను ప్రారంభించాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్- గౌరవసభ్యులు చెప్పినట్లు అక్కడ సిమెంటు ఫ్యాక్టరీలు వుండడమే కాకుండా, షాబాదు స్టోన్సు క్వారిస్ వున్నాయి . అందులో కార్మికులు చాలా మంది పనిచేస్తున్న మాట వాస్తవం . కఈవిషయాన్ని దృష్టిలో వుంచుకుని, తప్పకుండా ఇఎస్ఐ . తరపున సర్వే చెరిలని ఆదేశాలు జారీచెయడం జరిగింది . తప్పకుండా భవిష్యత్తులో అక్కడ ఒ క డిస్పెన్సరిని ఏర్పాటు చేయడానికి కృషిచేస్తామని తెలియచేస్తున్నాను .

## సభా కార్యక్రమము

శ్రీ జె . కృష్ణమూర్తి (గురజాల)-- అధ్యక్షా, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైనటువంటి ప్రజాప్రతినిధులకు, ఏ ప్రభుత్వం వున్నా అభివృద్ధి కార్యక్రమాలలో పాలు పంచుకొనే అవకాశం కల్పించాలి . ఆ కార్యక్రమాలలో సముచిత స్థానం ఇవ్వడం జరుగుతోంది . కాని, అధ్యక్షా, ఈ రాష్ట్రప్రభుత్వం రెండు విధాలుగా పరిపాలన కొనసాగిస్తున్నది . ప్రతిపక్షాలు ఉన్న చోట ఇలాంటివి అనేక పర్యాయాలు తమరి దృష్టికి తీసుకువచ్చాము . ప్రోటొకాల్ లేకుండా కార్యక్రమాలు నడపడం జరుగుతోంది . అనేక పర్యాయాలు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది . ఇటీవల 11వ ఆం .ప్ర . లెజిస్లెటివ్ అసెంబ్లి కి సంబంధించిన ప్రివిలెజ్ కమిటి, 2002, సెకండ్ రిపోర్టులో ఇచ్చారు . In respect of the works taken up in the district with the Government funds by departments like R & B, Irrigation, RWS, Police, Medical & Health including PHCs and ICDS buildings etc. దీనికి సంబంధించి పంచాయతి ఫండ్సు అయితే సర్పంచ్ ఫంక్షన్స్ నిర్వహించడం, మెంబర్సును కాల్‌ఫర్ చేయడం జరుగుతున్నది . మండల్ పరిషత్తు అయితే మండలపరిషత్తు అధ్యక్షునికి సంబంధించిన ఎంపిటిసిసభ్యులకు సంబంధించిన ఫంక్షన్స్‌కు కాల్‌ఫోర్ చేయడం జరుగుతున్నది . In consultation with the Minister in charge of the district or MLAs. తో కలిసి ఫంక్షన్స్ నిరవహించవలసి వుంది . ఇటీవల రాష్ట్రప్రభుత్వం ఎంఎల్ఏలను ఇతర

రాష్ట్రాలకు పంపించి అభివృద్ధి కార్యక్రమాలు చూసి, వాటిని ఇంప్లిమెంటుచెయాలనే ఉద్దేశ్యంతో పంపించడం జరిగింది . మా నియోజకవర్గానికి సంబంధించి, అధికారులతో సంప్రదించకుండా , పేపరులో ప్రకటనలు చేసి అది కూడా ఆషాడమాసం, అమావాస్య రోజున అనేక శంకుస్థాపనలు చేశారు .

ఉ.10.40

జులై 4వ తేదీన ప్రభుత్వ కార్యక్రమాల శంఖుస్థాపనకు సంబంధించి ప్రభుత్వం ఏర్పాటు చెయ్యాలి. గవర్నమెంట్‌కు సంబంధించిన ఫంక్షన్ కనుక స్టేట్ గవర్నమెంట్ కానీ, కలెక్టర్ కానీ, సంబంధిత మంత్రులు కానీ వారి ద్వారా పిలవాలి. కానీ ఇక్కడ చూస్తే అనధికారికంగా ప్రజలచే తిరస్కరించబడిన వ్యక్తి, పైరవీలు చేసే వ్యక్తి ప్రకటన చేశారు. ఈ కార్యక్రమాలను నిర్వహించేటప్పుడు నియోజక వర్గంలోని ప్రజాప్రతినిధులకు, సర్పంచ్‌లకు, ఎం.పి.టి.సి, జడ్.పి.టి.సిలకు సంబంధించిన వారికి టెలిగ్రామ్‌లు ఇచ్చారు. ముఖ్యమంత్రిగారికి, కలెక్టర్‌కు, అక్కడ గల అధికారులకు కూడా టెలిగ్రామ్‌లు ఇచ్చారు. మంత్రుల పర్యటనల గురించి కానీ, ప్రభుత్వ కార్యక్రమాల గురించి కానీ అధికారికంగా ప్రకటన ఇవ్వాలి. కానీ కనీసం సర్పంచ్‌లకు, ఎం.పి.టి .సి, జడ్.పి.టి.సి సభ్యులకు కానీ ముందుగా చెప్పకుండా ఆ రోజున టెలిగ్రాం ఇచ్చారు.

(ఇంటరప్షన్స్ )

MADAM SPEAKER: How much time you want to take? చెప్పండి. ప్రతి దానికీ ఏమిటిది? పద్ధతి ఉండాలి కదా? మినిస్టర్ ఫర్ రెవెన్యూ.

( కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం)

SRI P. ASHOKGAJAPATHI RAJUః The Government, time and again, has repudiated protocol violation. We are strictly following protocol. The Hon'ble Speaker has given instructions with regard to protocol.

(ఇంటరప్షన్స్)

మేడమ్ స్పీకర్ః వినండి వారేం చెబుతున్నారో. వారి అవకాశం ఇచ్చాను. ఎంత సేపు చెబుతారు?

శ్రీ డి. నాగేందర్ః మీరు మా రెస్క్యూకి రావాలి మేడమ్. మీరు రూలింగ్ ఇచ్చినా, పాటించడం లేదు.

శ్రీ జక్కంపూడి రాంమోహన రావు(కడియం)ః ఇచ్చిన రూలింగ్స్ ఇంప్లిమెంట్ కావడం లేదు.

శ్రీ జె. కృష్ణమూర్తిః ఈ శిలాఫలకాల మీద ఎవరి పేర్లున్నాయి?

మేడమ్ స్పీకర్ః అన్నీ వదిలి ఇదే చర్చించుదామా? చెప్పండి. నేను టైం ఇస్తాను. ఏం పద్ధతండీ ఇది? ఎంత సేపు ఇవ్వాలి? మీకు అవకాశం ఇచ్చాను.

శ్రీ జె. కృష్ణమూర్తిః నేను కొత్తగా వచ్చాను....

మేడమ్ స్పీకర్ః కొత్తగా వచ్చారు కనుకనే అవకాశం ఇచ్చాను. వినండి. తొందరగా ముగించాలి. మీరు కూర్చోండి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ డి. నాగేందర్ నుండి అంతరాయం)

Nagender, what is this running commentary?

శ్రీ డి. నాగేందర్ః మీరు మా రెస్క్యూకి రావాలి.

మేడమ్ స్పీకర్ః అరవడం కాదు. ఇది అసెంబ్లీ. కూర్చోండి.

శ్రీ జె. కృష్ణమూర్తిః శిలాఫలకాలకు సంబంధించి చూడండి. వాటి మీద ఎవరి పేర్లు ఉన్నాయో చూడండి. చంద్రమోహన్ రెడ్డిగారు సమాచార శాఖ మంత్రిగారు, పుష్పరాజ్‌గారు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు ఉన్నారు. గురజాలను దత్తత తీసుకున్న వ్యక్తి, మాజీ శాసన సభ్యుడు ఎ. రాజేంద్రప్రసాద్ ఉన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు నన్నపనేని రాజకుమారి గారి పేరు కూడా ఉంది. వారు ప్రజాప్రతినిధులా?

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి ''షేమ్, షేమ్'' )

అదే కాకుండా వేర్ హౌసింగ్‌కు సంబంధించిన వ్యక్తి రమేష్ నాయుడు, నెడ్‌క్యాప్‌కు సంబంధించిన వ్యక్తి నారాయణయ్య పేర్లు ఉంటే, అది ప్రభుత్వ కార్యక్రమమా, తెలుగు దేశం పార్టీ కార్యక్రమమా అని అడుగుతున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి ''షేమ్, షేమ్'' )

శాసన సభ్యుడిగా గుర్తించబడాలంటే, శాసన సభ్యుడుగా ఉండాలంటే, కులం, బలం, వోట్ల మెజారిటీని బట్టి గుర్తిస్తారా? అయితే ఆ విషయం సభాముఖంగా ప్రకటించమనండి. దీని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది.

మేడమ్ స్పీకర్ః ఏమిటండీ ఇది? ఎంత టైం తీసుకుంటారు? మినిస్టర్ ఫర్ రెవెన్యూ.

(ఇంటరప్షన్స్)

SRI P. ASHOKGAJAPATHI RAJUః We are governed by the bulletin issued by the Hon'ble Chair. On 22.2.2001 the Hon'ble Speaker was pleased to issue bulletin No.64. It governs Zero-Hour mention. The last sentence is: "All the Members are requested to keep in mind the above guidelines while making Zero-Hour mention". Madam Speaker, now, your bulletin has been violated in toto. The issue has been noted. No protocol violation will be encouraged. From time to time the Hon'ble Speaker has, also, been giving directions to the Government on protocol. Protocol violation will not occur anywhere. It is our responsibility. If any specific cases are brought to our notice we will take necessary action on

any protocol violation. But, if the Hon'ble Member thinks that the Ministers and other MLAs should take prior permission I think he is highly mistaken. We are in democracy.

మేడమ్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి. పార్థసారధిగారూ మాట్లాడండి. I will give ruling.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

( ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యుడు శ్రీ జె. కృష్ణమూర్తి పోడియం వద్దకు వచ్చి కూర్చున్నారు.)

శ్రీ జె. కృష్ణమూర్తి: ఇన్‌ఛార్జి మంత్రిగారు ఉన్నారు. వారిని చెప్పమనండి. నేను ఎం.ఎల్.ఎను కాదా?

(కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

మేడమ్ స్పీకర్: ఏమిటండీ ఇది? I will give ruling. Please go to your seats. please resume your seats. I will give ruling.

(పోడియం వద్ద గల సభ్యులు తిరిగి వారి స్థానాలకు వెళ్లడం జరిగింది.)

(కాంగ్రెస్ పార్టీ సభ్యుడు శ్రీ జె. కృష్ణమూర్తి 'వెల్' లో నిలబడి మాట్లాడసాగారు.)

శ్రీ జె. కృష్ణమూర్తి: సంబంధిత మంత్రిగారిని చెప్పమనండి. ఇది న్యాయమా? బలం ఉంటే, కులం, మెజారిటీ బట్టి చూస్తారా చెప్పండి. ఒక మాజీ ఎం.ఎల్.ఎ పెత్తనం చేస్తారా?

మేడమ్ స్పీకర్: నేను ప్రొటోకాల్ మీద రూలింగ్ ఇస్తానని చెప్పాను కదా ! వినకపోతే ఎట్లా? What is this?

శ్రీ జె. కృష్ణమూర్తి: ప్రజల చేత తిరస్కరించబడిన వ్యక్తి అల్లకల్లోలం చేస్తున్నారు. ఇదేం విధానం? ఇదెక్కడి న్యాయం? మేము గెలిచాము. మేము ప్రజాప్రతినిధులము. మాజీలు కూర్చోడానికి వీలు లేదు.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి: మేడమ్, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మేడమ్ స్పీకర్: జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటండీ? మీరు శాసన సభ్యులు. మీకు తెలుసు. నేను ప్రొటోకాల్ మీద రూలింగ్ ఇస్తానని చెప్పాను. కూర్చోండి. ఈ సెషన్ అయ్యే లోపల రూలింగ్ ఇస్తాను. కూర్చోండి మైసూరా రెడ్డిగారూ.

(ఇంటరప్షన్స్)

శ్రీ జక్కంపూడి రాంమోహన్‌రావు: మేడమ్ ఇది మీకే అవమానం. మీరు ఇచ్చిన రూలింగ్‌ని ఎందుకు అమలు చెయ్యడం లేదు?

మేడమ్ స్పీకర్: ప్రొటోకాల్ మీద రూలింగ్ ఇస్తానంటే వినరే. రూలింగ్ అవసరం లేదా? Then do as you like. What is this? మీకు అజెండా అక్కర లేదు. ఏం కావాలండీ?

శ్రీ ఎన్. దివాకర రావు(లక్సెట్టిపేట్)ః ( వారి స్థానం నుండి ముందుకు వచ్చి) తెలుగు దేశం ఎం.ఎల్.ఎ గెలిచిన చోట కాంగ్రెస్ మాజీ ఎం.ఎల్.ఎను పిలుస్తారా? ఈ రకంగా ఎందుకు చేస్తున్నారు? ఎందుకు పిలుస్తున్నారు?

(ఇంటరప్షన్)

ఉ. 10.50

MADAM SPEAKER: You can do as you like. What is this? You do not want issues. You do not want agenda.

(Continued interuptions)

I cannot say. This is Zero Hour. You cannot expect answers from the Minister. You give a notice. I will refer it to the Privileges Committee. This is Zero Hour. I will not allow anybody. On your notice I will refer it to the Privileges Committee. Otherwise, I will give a ruling.

(Continued interruptions)

(శ్రీ జె. కృష్ణమూర్తి, శ్రీ వనమా వెంకటేశ్వర రావు, శ్రీ ఆర్. శ్రీనివాస్, డా. ఎం . తిప్పెస్వామి గార్లు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి కూర్చున్నారు)

(జిల్లా ఇన్‌ఛార్జ్ మినిస్టర్ గారితో రిప్లయ్ ఇప్పించాలి అంటూ శ్రీ జె. కృష్ణమూర్తి డిమాండ్ చేయసాగారు)

Tea Break for ten minutes.

(The House then adjourned for Tea Break at 10.54 a.m.)

(సభ తిరిగి ఉదయం 11.45 నిమిషములకు సమావేశమైనది)

(శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు)

...........

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, జె. కృష్ణమూర్తిగారి విషయంలో దురదృష్టకరమైన విషయం జరిగింది. ఇంతకు ముందు స్పీకర్‌గారి దగ్గర అన్ని పార్టీల లీడర్స్ కూర్చుని ఒక అవగాహనకు రావడం జరిగింది. ప్రివిలేజ్ కమిటీ ఇచ్చిన ప్రోటోకాల్ సక్రమంగా ఫాలో చేయగలిగితే ఈ సమస్యలు వచ్చేవి కావు . నియోజక వర్గం ఇన్ ఛార్జెస్ అని అధికారపార్టీలకు సంబంధించిన

వాళ్లు ప్రభుత్వ ఫంక్షన్స్‌లో కానీ, కృషియల్ బ్యాలెన్సెస్‌లో కానీ, ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమాలలో కానీ, పి.ఎం. సడక్ యోజన కార్యక్రమాలలో కానీ వీళ్లు రాజ్యాంగేతర శక్తులుగా తయారై అక్కడ ఈ ఫ్లేక్స్‌లో కానీ, ఫౌండేషన స్టోన్స్ మీద కాని వాళ్ల పేర్లు వ్రాయడం జె. కృష్ణమూర్తిగారి నియోజక వర్గంలో జరిగింది. ముఖ్యంగా ఆయన బలహీన వర్గాలకు సంబంధించిన ప్రతినిధి. ఆయన నియోజక వర్గంలో జరిగిన కార్యక్రమంలో నన్నపునేని రాజకుమారిగారి పేరు కుడా అక్కడ వుండడం జరిగింది. ఆమె ఎక్స్ ఎం.ఎల్.ఏ. మాత్రమే.

(ప్రధాన ప్రతిపక్షం నుంచి ''షేమ్, షేమ్'' )

చాలా అన్యాయమైన పరిస్థితి అక్కడ ఏర్పడింది. ఇలాంటి పరిస్థితులు రాకుండా చూడాలని మేము స్పీకర్‌గారిని గట్టిగా కోరడం జరిగింది. మరల, మరల ఇలాంటి విషయాలు జరగకుండా స్పీకర్‌గారి గైడ్‌లైన్స్ ఖచ్చితంగా ఫాలో ఆయ్యేటట్లు చూస్తామని ప్రభుత్వం కూడా హామీ ఇచ్చింది. ఎలాంటి ఫంక్షన్స్ అయినా హాండ్‌బుక్స్ ఫర్ మెంబర్స్‌లో వున్న మేరకు ఇస్తామని చెప్పి చెప్పారు. సంబంధిత ఎంఎల్ఏకు యాంపుల్ టైమ్ వుండే విధంగా సమాచారం యివ్వాలి. ముఖ్యంగా ఎం.ఎల్.ఏ., అసలు దేశంలో లేనప్పుడు ఆయనకు తెలియకుండా చేయడం జరిగింది కాబట్టి ఇలాంటి పరిస్థితులు ఇక ముందు జరగకుండా చూస్తామని, ప్రభుత్వం తరపున ఆ విషయాన్ని రెవిన్యూ మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Sir, there was an allegation with regard to protocol violation. The Hon'ble Chair has given clear instructions with regard to the same and simultaneously the Government have also given instructions. Therefore, if any specific violation is there, it shall be looked into by the Government. Sir, that is one angle of it. But the more important thing is to prevent such recurrences. Therefore, we are time again reiterating its importance and doing our best to see that such things do not repeat again.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట):- అధ్యక్షా, ప్రోటోకాల్ విషయంలో చాలా మందిమి చాలాసార్లు చెప్పాము. ఆఫీసర్స్ ఫాలో కావడం లేదు. నా నియోజక వర్గంలో కూడా ఎక్స్ ఎం.ఎల్.ఏ.లు, పార్టీకి సంబంధం లేని వాళ్లు వచ్చి ఇనాగురేట్ చేశారు. కాబట్టి ఆఫీసర్స్ ఎవరైతే వున్నారో వాళ్లను రెస్పాన్సిబుల్ చేసి వాళ్ల మీద యాక్షన్ తీసుకోవాలని నేను కోరుతున్నాను. దాని మీద మేము ప్రివిలేజ్ మోషన్ ఇస్తాము. ఇది అందరికి వర్తిస్తుంది కాబట్టి ఎవరైతే ఆఫీసర్స్ రెస్పాన్సిబుల్ వుంటారో వాళ్ల మీద యాక్షన్ తీసుకున్నట్లయితే ముందు, ముందు ఆ రకంగా జరగకుండా వుంటుందని కోరుతున్నాను.

ఉ.11.50

శ్రీ డి. శ్రీనివాస్(నిజామాబాద్): అధ్యక్షా, రెవిన్యూ మినిస్టర్ గారు ఎంతో కీలకమైన యిస్యూ పైన చాలా జాగ్రత్తగా, పద్ధతిగా, మర్యాదగా చెప్పారు. చెప్పేంతవరకు అది బాగానే వుంది. యాజ్ పర్ ది యిన్‌స్ట్రక్షన్స్ అండ్ గైడ్‌లైన్స్ ప్రొటొకాల్ రూల్స్ యిస్యూ చేశామని అన్నారు. రూల్స్ యిస్యూ చేసింది అవలంబించడానికా లేకపేపర్ పైన వుండడానికి మాత్రమేనా? ఏదో ఒక యిన్సిడెంట్ జరిగింది, తరువాత రెక్టిఫికేషన్ జరిగిందంటే, అది వేరు. రూల్స్ బుక్స్‌కి మాత్రం పరిమితమై ఎప్పుడూ యిదేమాదిరిగా ఉల్లంఘన జరుగుతూ వుంటే , రూల్స్ యింప్లిమెంటేషన్ పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందా అనే అనుమానం కలుగుతోంది.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

## జీరో అవర్

డా. యం .యస్. పార్థసారధి(కదిరి): అధ్యక్షా, ఇది వ్యవసాయ శాఖ మంత్రిగారికి సంబంధించిన అంశం . అనంతపురం జిల్లాలో ప్రతి సంవత్సరం వేరుశనగ పంట నష్టపోవడం జరుగుతోంది. గత మూడు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం యిన్‌పుట్ సబ్సిడీ యిచ్చి ఆదుకుంటున్న విషయం వాస్తవమే అయినా కొంత డిస్పారిటీ వుంది. ముఖ్యంగా యిన్సూరెన్స్ కట్టిన వారికి, యిన్సూరెన్స్ స్కీములో వున్న లోటుపాట్ల కారణంగా వారు కట్టిన డబ్బు మొత్తం వాపస్ రాని పరిస్థితి వుంది. ఐదు సంవత్సరాల ఈల్డ్ యావరేజ్ అనే పద్ధతి కారణంగా ఒక్కొక్క రైతు రు. 10 వేలకుగాను రు. 3,000 యిన్సూరెన్స్ కడితే రు. 300 కూడా వాపస్ రాని పరిస్థితి వుంది. అటువంటి వారికి యిన్‌పుట్ సబ్సిడీ కూడా యివ్వడం లేదు. ఆ రైతులంతా ఎంతో బాధపడుతున్నారు. ప్రత్యేకించి అనంతపురం జిల్లాలో వున్న పరిస్థితి ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ, మీ అందరికి బాగా తెలుసు.
గతంలో ప్రభుత్వం యిన్సూరెన్స్ తక్కువగా వస్తున్న వారికి, ప్రభుత్వం యిచ్చే యిన్‌పుట్ సబ్సిడీ నుండి డిఫరెన్స్ ఆఫ్ దిఎమౌంట్ యిస్తామని హామీ యివ్వడం జరిగింది. అందువల్ల ఈ సంవత్సరం ఆ విధంగా యివ్వవలసిందిగా కోరుతున్నాను. వ్యవసాయ శాఖ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కలుగజేసుకొని బ్యాలెన్స్ ఆఫ్ ది ఎమవుంట్ యిన్‌పుట్ సబ్సిడీ నుండి యిప్పించవలసిందిగా కోరుతున్నాను. అంటే రు. 3000 యిన్సూరెన్స్ కట్టిన వారికి రూ. 500 యిన్సూరెన్స్ ఎమవుంట్ వచ్చిందనుకుంటే మిగతా రు. 2,500 యిన్‌పుట్ సబ్సిడీ నుండి యిప్పించవలసి వుంటుంది. ఆ విధంగా యిప్పించి రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యస్. చంద్రమోహన్ రెడ్డి: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి అందజేయడం జరుగుతుంది.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, భద్రాచలం నియోజకవర్గంలోని నూగూరు, వెంకటాపురం నియోజకవర్గాల్లో, వెంకటాపురం

جناب سید سجاد- محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ وزیر اوقاف کی توجہ مبذول کروانا چاہتاہوں کہ میرے اسمبلی حلقہ کے اندر قلعہ گولکنڈہ کے پاس عیدگاہ کی کھلی زمین ہے جو اوقاف کی زمین ہے- اس زمین پر قلی قطب شاہ والے ایک پارک تعمیر کر رہے ہیں- اس ایوان میں اس مسئلہ کو میں نے کئی بار اٹھاچکاہوں مجھے یہ تیقن دیا گیا تھا کہ اس زمین کامعائنہ کرنے کیلئے وزیر اوقاف اور وزیر سیاحت دونوں ملکر دورہ کرینگے لیکن آج تک بھی دورہ نہیں کررہے ہیں- یہاں پر جو کام چل رہاہے وہ ہمارے شریعت کے خلاف ہے مسلمانوں کی دل آزاری کررہے ہیں- قلی قطب شاہ اتھاریٹی یہ کہتی ہے کہ یہ زمین گورنمنٹ کی زمین ہے ہم یہ کہتے ہیں کہ یہ زمین اوقاف کی ہے- اس زمین کے تعلق سے وقف ٹربیونل کورٹ نے status quo آرڈر دیا ہے اس کے باوجود قلی قطب شاہ والے اس آرڈر کی تعمیل نہیں کررہے ہیں بلکہ اپنے کام کو جاری رکھے ہوئے ہیں- لینڈ گرابرس بھی وہاں پر ایک علیشان کامپلکس بنارہے ہیں- ہڈکو کو حکومت کوئی پیسہ نہیں دے رہی ہے مسٹر آنند اڈمنسٹریٹر نے قلی قطب شاہ کی پراپرٹی کو رہن رکھ کر دوسروں سے لون لے کرپارک کی تعمیر کررہے ہیں- جب کبھی بھی میں منسٹر صاحب سے کہتاہوں تو مجھے مسٹر فاروق صاحب کہتے ہیں کہ سرینواس صاحب نہیں مل رہے ہیں جب میں سرینواس صاحب سے دورہ کرنے کیلئے کہتاہوں تو وہ کہتے ہیں کہ فاروق صاحب نہیں مل رہے ہیں- اس طریقہ سے دونوں ملکر ٹال رہے ہیں- اور مجھے بارہا تیقن دے رہے ہیں کہ ضرور ہم لوگ ایک بار دورہ کرینگے - میں سمجھتاہوں کہ یہاں سے صرف دو تاپانچ کیلو میٹر دور بھی نہیں ہے وہ دورہ کرنے سے کیوں گریز کررہے ہیں -میں اس تعلق سے ہر سیشن میں پوڈیم کے پاس آکر آپ سے نمائیدگی کیا آپ نے بھی دورہ کرنے کی ہدایت دی اس باوجود دونوں منسٹرس دورہ کرنے سے قاصر ہیں- اس وقت کام کو روکنے کیلئے کہا گیا تھا لیکن آج تک بھی کام کو روکا نہیں جارہاہے-مسٹر آنند اڈمنسٹریٹر قلی قطب شاہ یہ سمجھ رہے ہیں کہ وہ گورنمنٹ کے مالک ہے- میڈیم اسپیکر صاحبہ میں پھر ایک بار آپ سے خواہش کرتاہوں کہ آپ دونوں منسٹرس کو ہدایات دیں کہ وہ جلد سے جلد اس مقام کا معائنہ کرنے کیلئے دورہ کریں-

جناب این محمد فاروق- سید سجاد صاحب نے دورہ کرنے کیلئے کہاہے میں اور سرینواس صاحب دونوں ملکر دو یا تین کے اندر دورہ کرینگے -

---

తాలూకా కేంద్రం కూడా. అక్కడ 1985-86 సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నడపబడింది. తదుపరి ఆ జూనియర్ కళాశాలను జిల్లా కేంద్రమైన ఖమ్మానికి తరలించడం జరిగింది. వెంకటాపురంలో ప్రతి సంవత్సరం 200 మంది విద్యార్థులు పదవ తరగతి ఉత్తీర్ణులై, కాలేజ్ చదువులకు దూరం వెళ్లలేక చదువులు మానుకునే పరిస్థితి ఏర్పడుతోంది. వెంకటాపురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను యివ్వవలసిందిగా ప్రభుత్వ దృష్టికి, సభ దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. వాగేడు, చర్ల, వెంకటాపురం మొదలైన ప్రాంతాల నుండి భద్రాచలం చదువుకోసం రావాలంటే చాలా యిబ్బంది. వెంకటాపురం తాలూకా కేంద్రం కూడా. ఈ విద్యా సంవత్సరంలో అయినా యిక్కడ జూనియర్ కళాశాలను తప్పక యివ్వవలసిందిగా కోరుతున్నాను. నా నియోజకవర్గంలో వెంకటాపురంలో తప్ప మిగతా మిగతా మండలాలలో జూనియర్ కళాశాలలు వున్నాయి. వెంకటాపురంలో జూనియర్ కాలేజ్ యివ్వవలసిందిగా సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం . దామోదరరెడ్డి( కమలాపూర్): గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. చర్యలు తీసుకుంటాను.

శ్రీ కె. మోహనరావు(పాతపట్నం): అధ్యక్షా, ఇది యిరిగేషన్ శాఖా మంత్రిగారికి సంబంధించిన అంశం . శ్రీకాకుళం జిల్లాలోని వంశధార, మహేంద్ర, నాగావళి నదులపై 17 ఎత్తిపోతల పథకాలు వుండగా, అందులో రెండు మాత్రమే పని చేస్తున్నాయి. 15 పనిచేయడం లేదు. కరెంట్ బిల్స్ లక్షల రూపాయలు పెండింగ్ వున్నాయి. రైతులు చాలా యిబ్బందులకు

గురియగుచున్నారు.  కోఆపరేటివ్ కేంద్రంలో రైతులు అప్పు తెచ్చి డబ్బు కట్టడం జరిగింది.  పెదపద్మాపురం గ్రామంలో ఎత్తిపోతల పథకం 1994లో ఓపెన్ అయినప్పటికీ, యిప్పటికీ పనిచేయడం లేదు.  ప్రభుత్వం యిప్పటివరకు దానికి సంబంధించి చర్యలేవీ తీసుకోలేదు.  దయచేసి యిరిగేషన్ శాఖ మంత్రిగారు ఆ 17 ఎత్తిపోతల స్కీములు పనిచేసే విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. ప్రభాకర్:  గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.  తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఆర్. పాపారావు:  అధ్యక్షా, నేను ప్రతి శాసనసభ సమావేశాల్లో సిరిసిల్లకు సంబంధించిన అతి ప్రధాన సమస్య అయిన చేనేత, పవ ర్‌లూం కార్మికుల ఆత్మహత్యలను గురించి, ప్రభుత్వం తీసుకోవలసిన నివారణ చర్యలను గురించి అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది.  ఇప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోగా , వారానికి ఒక అత్మహత్య జరుగుతున్నా నివారించలేకపోతోంది.  1997లో 33 వేల ధోవతులు, చీరలను చేనేత  సొసైటీల ద్వారా  ఆప్కోక్సుకు సరఫరా చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్స్ కార్పొరేషన్ నుండి  రు. 44 లక్షలు వీరికి రావలసి వున్నది.  గత ఐదు సంవత్సరాలుగా రు. 44 వారు చెల్లించకపోవడం వల్ల చేనేత కార్మికుల బ్రతుకులు బజారుపాలయ్యాయి.  ఆప్కోకు డ్యూస్ క్లియర్ చేసిన విధంగా , ఆప్టెక్స్‌కు సంబంధించిన డ్యూస్‌ను కూడా ప్రభుత్వం క్లియర్ చేసి , చేనేత కార్మికులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.  ప్రభుత్వం ఈ విషయంలో త్వరగా స్పందించి డ్యూస్ క్లియర్ చేసి, చేనేత కార్మికులు ఆత్మహత్యలుచేసుకోకుండా కాపాడవలసిందిగా కోరుతున్నాను.  ముందుగా చేనేత కార్మికులకు ప్రభుత్వ ఖజానా నుండి డబ్బు చెల్లించి, తదుపరి ఆప్టెక్స్ నుండి రియంబర్స్‌మెంట్ పొందవచ్చు.  ప్రభుత్వం ఉదారంగా ముందుకువచ్చి, ముందుగా  చేనేత కార్మికులకు పేమెంట్ చేసి , సంస్థ ఆస్థులు అమ్మి రాబట్టుకునే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పడాల భూమన్న:  అధ్యక్షా, గౌరవసభ్యులు పాపారావుగారు చెప్పింది నోట్ చేసుకున్నాను.  పరిశీలించి అతిత్వరలో చర్యలు చేపడతాము.

మ.12.00

శ్రీ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (నందికొట్కూరు):- అధ్యక్షా, 17వ విడత జన్మభూమి సందర్భంగా జిఓఆర్‌టి నంబరు 295, ప్లానింగ్ డిపార్టుమెంట్ ద్వారా గ్రామ సభల నిర్వహణకు గాను నోడల్  టీమ్ అనౌన్స్ చేశారు. నా నియోజకవర్గంలోని  చాల గ్రామాల్లో  పబ్లిక్ కాంట్రిబ్యూషన్‌ను డి.డి.ల రూపంలో కలెక్టరుగారికి అందచేయడం జరిగింది.  కాని ఈ జిఓ 16వ విడత జన్మభూమికి సంబంధించినది కాబట్టి, దాని ప్రకారం 17వ విడత జన్మభూమి క్రింద వర్క్స్ శాంక్షన్ చేయమని అక్కడి ప్లానింగ్ ఆఫీసర్ చెపుతున్నారు.  ఈ జి.ఓ. ప్రకారం  మాకు శాంక్షన్స్ రావలసి ఉంది.  కాబట్టి వెంటనే ఆ జిఓ ప్రకారం శాంక్షన్ చేసి, వర్క్స్ టేకప్ చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు :-  అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాను.  ఈ విషయాన్ని ప్లానింగ్ మినిస్టర్ దృష్టికి తీసుకొని వెళ్లతాను.

## అర్జీల  సమర్పణ

శ్రీ కె. హనుమంతురావు(నూజివీడు) :- అధ్యక్షా, చేనేత వస్త్రాల కొనుగోలు చేయడం కోసం రెండు మాసాల క్రితం ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొన్నప్పటికీ, అధికారులు ఇంతవరకు కొనుగోలు చేయలేదు. చేనేతకారులు ఇప్పటికే ఎన్నో

సమస్యలతో సతమవుతున్నారు. కాబట్టి చేనేత వస్త్రాలను కొనుగోలు చేయించి, వారిని ఆదుకోవలసిందిగా కోరుతూ, ఈ పిటీషన్‌ను సమర్పిస్తున్నాను.

(పిటీషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి ( వాకిటి):- అధ్యక్షా, ఈ పిటీషన్ హైదరాబాద్ కెమికల్ అండ్ ఫెర్టిలైజర్స్‌కు సంబంధించినది. దీనిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఈ పిటీషన్‌ను మీకు అందచేస్తున్నాను.

(పిటీషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MADAM SPEAKER: All Papers are deemed to have been laid on the table of the House.

1. A copy of G.O.Ms.No.224, Panchayat Raj and Rural Development (RD.IV), dt. 15-06-2002 in which the A.P. Wter, Land and Trees Rules, 2002 were issued, as required under Section 45(2) of A.P. Water, Land and Trees Act, 2002.

2. A copy in each of the Notifications issued in G.O.Ms.Nos.266, 267, 268, 269, 270, 271 and 272, Industries and Commerce (ip), dt. 27-06-2002, as required under Section (29(2) of the A.P. Industrial Single Window Clearance Ordinance, 2002.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2002, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలు కలిగించు (సవరణ) బిల్లు

SRI P. ASHOK GAJAPATHI RAJU (Deputising the Hon'ble Chief Minister): Madam Speaker, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2002. "

MADAM SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2002. "

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

### 2. 2002, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (రెండవ సవరణ)

(ప్రవేశపెట్టబడినవి)

SRI N. MD. FAROOK: Madam Speaker, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 2002. "

MADAM SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 2002. "

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

## అనధికార తీర్మానము

## నీటిపారుదల ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేయుట గురించి

శ్రీ నోముల నర్సింహయ్య :- అమ్మా ఇవ్వాళ ప్రయివేట్ మెంబర్స్ బిజినెస్ ఉంది.

మేడమ్ స్పీకర్ : మూవ్ చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను ఈ క్రింది తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను:

'' నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయుటకు తగినన్ని నిధులను కేటాయించుటకు, పెండింగులో ఉన్న ప్రాజెక్టులకు కేంద్రం నుండి అనుమతిని పొందుటకు, గోదావరి నదిపై వీలున్న ఎత్తిపోతల పథకములన్నిటికీ క్లియరెన్సును పొందుటకు తెలంగాణాతో సహా అన్ని వెనుకబడిన ప్రాంతాలకు సాగునీరు అందించడానికి గాను వీలైనంత త్వరగా ప్రాజెక్టులను పూర్తి చేయుటకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ సభ తీర్మానిస్తున్నది. ''

మేడమ్ స్పీకర్ : మోషన్ మూవ్డ్.

( శ్రీ ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

ఛైర్మన్ : డిస్కషన్ ఈజ్ పోస్ట్‌పోన్డ్. మొదటి 304 తీసుకొందాం .

శ్రీ నోముల నర్సింహయ్య : లేదు సార్, మూవ్ చేయడం వరకే ఎట్లా అవుతుంది? ఇప్పుడు ఒక అరగంటో, గంటో ఇది తీసుకొని తరువాత 304 తీసుకోండి.

ఛైర్మన్ : నో....నో...... మిస్టర్ నరేంద్రకుమార్ ....

శ్రీ నోముల నర్సింహయ్య :- ఇదేమిటండీ? This is mandatory and it is our right on Friday. మా రైట్ కాదంటే ఎట్లా? ఇంతకు ముందే మేడమ్‌గారి ఛాంబర్స్‌లో కూడ చెప్పడం జరిగింది. మూవ్ చేసి, కొద్దిసేపు అయినా చెప్పకపోతే ఎట్లా?

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : చెప్పనీయండి సార్.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించి చాల ప్రాణప్రదమైన సమస్య. ప్రత్యేకించి ఆంధ్ర దేశం అంతా అనేక రకాలైన ఇబ్బందులు పడుతున్న సమయం ఇది. నూటికి డెభై మంది ఇంకా నీటిపారుదల ప్రాజెక్టుల మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు. వివిధ నీటిపారుదల ప్రాజెక్టుల గురించి 2001-02 వ సం .లో 19.2 శాతం బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తే, 2002-03 వ సం .లో 18.34 శాతం అంటే దాదాపు ఒక శాతం తగ్గిస్తూ కేటాయించారు. మరి ముఖ్యమంత్రిగారు ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రాప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని ఒక వైపున చెపుతున్నారు.

అధ్యక్షా, రాష్ట్రంలో 4 వేల టి.ఎం .సి. ల నీటి లభ్యత ఉంటే అందులో 2746 టి.ఎం .సి.ల నీటిని వాడుకోవడానికి మనకు హక్కు ఉంది. అయితే అందులో మనం ప్రస్తుతం వాడుకుంటున్నది 1800 టిఎంసిలు కాగా, ఇంకా 946 టిఎంసిల నీరు వాడకంలోకి రాలేదు. ఈ నీటిని కూడ సాగులోకి తీసుకొని రావాలంటే, ఇంకా 40 వేల కోట్ల రూపాయాలు అవసరమవుతుందని ఇంతకు ముందు బడ్జెట్‌లో ప్రభుత్వం చెప్పింది. విజన్ 2020 ప్రకారం, 2005 వరకు 15 లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని చెప్పారు. మరి అంత డబ్బు ఏ రూపకంగా మనకు వస్తుందో మాకు మాత్రం అర్థం కావడం లేదు. ప్రత్యేకించి ఈ పెండింగ్ ప్రాజెక్టుల గురించి తమరి ద్వారా ఒక్క విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొని రాదలచుకున్నది ఏమిటంటే, సుమారుగా 16 పెద్ద ప్రాజెక్టులకు సంబంధించి, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 1955 లో శంఖుస్థాపన చేస్తే ఇప్పటి వరకు ఖర్చు పెట్టింది 1017 కోట్ల రూ.లు . ఈ సంవత్సరం 52 కోట్ల రూ.లు కేటాయించారు. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి.......

శ్రీ కాగిత వెంకట్రవు :- అధ్యక్షా, నిన్ననే చాల టైమ్ వేస్ట్ అయింది. నిన్నటి సెకండ్ 304 ఈవేళ తీసుకొందామంటే ఈ రోజు కూడ టైమ్ వేస్ట్ అవుతున్నది. నాన్ అఫీషియల్ డే నాడు రెజుల్యూషన్ మూవ్ చేస్తే సరిపోతుంది. దాని మీద డిస్కషన్‌ను పోస్ట్‌పోన్ చేసుకోవచ్చు.

శ్రీ నోముల నర్సింహయ్య :- సార్ ఇది అన్యాయం కాదా ! నేను పది నిమిషాలే తీసుకొంటాను. ఎందుకు వెంకట్రావుగారు, మీ స్వరూపం బయటపడుతుందనా మీ బాధ?

అధ్యక్షా, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టును 1956 సం . నుండి 1964 వరకు మొదటి దశగాను, ఆ తరువాత 1996 నుండి రెండవ దశగాను పనులు చేపట్టారు. ఇప్పటి వరకు దీనికి గాను 1687 కోట్ల రూ.లు మాత్రమే ఖర్చు పెట్టారు. దీనికి 3122 కోట్ల రూ.లు ఖర్చు పెట్టవలసి ఉంది. కాని ఈ సంవత్సరం 255 కోట్ల రూ.లు మాత్రమే కేటాయించారు. ఎస్ఆర్ఎస్‌పి రెండవ దశకు సంబంధించి నల్గొండ జిల్లాలో తిరుమలగిరి వద్ద ముఖ్యమంత్రిగారు ముచ్చటగా రెండవసారి శంఖుస్థాపన చేసి వచ్చారు. ప్రతి సంవత్సరం ఈ ప్రాజెక్టుకు 25 కోట్ల రూ.లు కేటాయిస్తున్నట్లుగా పేపర్ మీద ఉంటున్నది, పని మాత్రం ఏమి జరగడం లేదు. అదే విధంగా తెలుగుగంగకు సంబంధించి 1983లొ ఆరంభశూరత్వంతో ప్రారంభించాం . ఈ ప్రాజెక్టుకు 2347 కొట్ల రూ.లతో అంచనాలు వేశారు. ఈ సంవత్సరం ఇచ్చింది రూ.83.60 కోట్లు .

అదే విధంగా శ్రీశైలం ప్రాజెక్టు విషయానికి వస్తే, కుడి కాలువకు సంబంధించి దీనిని 1981 లో ప్రారంభించారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువకు సంబంధించి మరీ అధ్వాన పరిస్థితులున్నాయి. 1230 కోట్ల రూ.లు ఖర్చు పెడతామని చెప్పి, కేవలం 377 కోట్ల రూ.లు మాత్రమే ఖర్చు పెట్టారు. అదే కుడి కాలువకు వచ్చేసరికి 826 కోట్ల రూ.లు ఖర్చు పెట్టారు. మా ప్రాంత ప్రజలు ఏమి అన్యాయం చేసుకున్నారు అధ్యక్షా? ఈ వ్యత్యాసం ఎందుకో ప్రభుత్వం ఆలోచించాలి. ఇప్పుడు 90 కోట్లరూ.లు ఎడమ

కాలువకు కేటాయిస్తే, కుడి కాలువకు 133 కోట్ల రూ.లు కేటాయించారు. ప్రాజెక్టులు పూర్తి చేస్తామనే మంత్రిగారు చెపుతున్నారు. చేయమని ఏ రోజూ చెప్పలేదు. అయితే ఇన్ని డబ్బులు ఎక్కడ నుండి తెస్తారు? అందుకని ఈ విషయాన్ని ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రత్యేకించి శ్రీరామ్‌సాగర్ వరద కాలుకు సంబంధించి 1993 లో 1331 కోట్ల రూ.ల అంచనాలతో ప్రారంభించారు. దానికి ఈ సంవత్సరం 50 కోట్ల రూ.లు మాత్రమే కేటాయించారు.
ను.12.10

గాలేరు నగరికి సంబంధించినంత వరకూ ఇది గాలేరు, నగరి ప్రాజెక్టు గానే మిగిలిపోయింది. దీనికి ఈ సంవత్సరం రూ.17 కోట్లు ఇచ్చారు గానీ పని మాత్రం కావడం లేదు. హంద్రీ-నీవా మరీ అధ్వాన్నమైన పరిస్థితి. 1996లో దీన్ని మొదలు పెట్టారు. రూ.1478.74 కోట్లు ఖర్చు అవుతాయని చెప్పి రూ. 27 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఈ సంవత్సరం రూ.17 కోట్లు ఖర్చు చేస్తామన్నారు. వెలిగోడుకు సంబంధించి, 1996లో మొదలుపెట్టి, రూ.978 కోట్లు కేటాయించి, ఇప్పటికి ఒక పైసా కూడా విడుదల చేయలేదు. అలాగే రాజోలిబండ మళ్లింపు స్కీముకి రూ.12 కోట్లు ఖర్చవుతాయని చెప్పి రూ.2 కోట్లు మాత్రమే ఇచ్చారు. పులివెందుల బ్రాంచి కెనాల్‌కు రూ.98 కోట్లు ఖర్చు అవుతాయని అన్నారు. రూ.45 కోట్లు ఖర్చు చేశారు. ఈసారి రూ.8 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఈ పరిస్థితులన్నీ ఇలా ఉంటే ఈ ప్రాజెక్టులు ఎలా పూర్తవుతాయి? చివరకు దేవాదుల గురించి ఒక విషయం. జూన్ 10వ తేదీ, 2001న ముఖ్యమంత్రి గారు మండల, జడ్‌పి ఎన్నికల ముందు గొప్పగా శంకుస్థాపన చేశారు. దీనికి 50 టిఎంసి నీరు వాడతామని అన్నారు. కరీంనగరు, వరంగల్, నల్గొండ, మెదక్ జిల్లాలకు సంబంధించి 5 లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేస్తామన్నారు. రూ.1800 కోట్లు అంచనా అన్నారు. దేవాదుల ఎత్తు 90 మీటర్లు పొయ్యాలన్నారు. దురదృష్టం ఏమిటంటే, పోయిన శాసనసభలో కూడా సాంకేతికపరమైన ఏ రకమైన మంజూరు రాలేదని, వస్తే వెంటనే చేపడతామని అన్నారు.

నేను మనవి చేసేది, ఈ తీర్మానం ప్రవేశపెట్టిన ఉద్దేశం ఏమిటంటే, ప్రభుత్వానికి తగిన విధంగా చిత్తశుద్ధి లేకపోవడం వల్ల ఈ ప్రాజెక్టులన్నీ ఆగిపోతున్నాయి. వీటిని ఎప్పటికప్పుడు మనం ఆలోచించి, వీటిని పూర్తి చేయగలిగితే తప్ప నష్టం జరిగే ప్రమాదం ఉంది. ప్రత్యేకించి తుంగభద్ర ఎడమ కాలువ మొదటి దశ ద్వారా ఈరోజు ఆర్తనాదాలు చేస్తున్న అనంతపురం, కడప జిల్లాలకు సంబంధించి 1,18,925 ఎకరాలకు నీరు ఇవ్వడానికి వీలుంది. రెండవ దశ ద్వారా అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలకు సంబంధించి 2.24 లక్షల ఎకరాలకు నీరిచ్చే అవకాశం ఉంది. అయినప్పటికీ అది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుంది. అనంతపురం జిల్లా లో మాత్రం ఆత్మహత్యల పరంపర కొనసాగుతోంది. అనంతపురం జిల్లాలో పెన్నా, అహోబిలం ఆనకట్ట నిర్మాణం పూర్తి అయినప్పటికీ దానికి నీళ్లు ఇవ్వడానికి సర్కారు తగిన ఏర్పాటు చేయలేదు. ధర్మవరం కాలవ, పెండేకుల రిజర్వాయరు లింకు కాల్వలు పూర్తి కావలసివుంది. వీటి విషయంలో ప్రభుత్వానికి తగిన ఆలోచన లేదు. తెలుగుగంగ పనులు పూర్తి చేస్తే కర్నూలు, కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో 5 లక్షల ఎకరాలు సాగు కావడానికి అవకాశం ఉంది. శ్రీకాకుళం ఉత్తరాంధ్ర మొదటి దశ వంశధార రెండవ దశ ద్వారా లక్ష ఎకరాలను స్థిరీకరించడానికి వీలుంది. ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపించడం లేదు.

ఈరోజు ప్రభుత్వం పరిస్థితి చూస్తే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుంది. మేము చేస్తామని చెబుతారు, తీరా చేయాల్సివచ్చినపుడు చిత్తశుద్ధి లేదు. నేను ప్రత్యేకించి ఒకటి రెండు విషయాలు చెప్పాలనుకుంటున్నాను. దేవాదులకు సంబంధించి 5 లక్షల ఎకరాలన్నారు. దీనికి ప్లాను లేదు. సుద్దవాగు ఆదిలాబాదు జిల్లాకు సంబంధించింది. దీనికి రూ.48 కోట్లు ఖర్చు చేస్తామన్నారు. ఇప్పటికి రూ. 2.59 కోట్లు ఖర్చు చేశారు. ఇంక దెబ్బ తిన్న ప్రాజెక్టుల పరిస్థితి అయితే మరింత అధ్వాన్నంగా ఉంది.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

అధ్యక్షా, అరుపులు కేకలు కాదు. ఆంధ్రదేశంలో సాగునీరు లేక అల్లాడుతున్న ప్రజానీకం వంక ఒకసారి చూడాలి. ప్రత్యేకించి ఈనాడున్న పరిస్థితిని గమనిస్తే, ప్రభుత్వం స్వర్ణాంధ్రప్రదేశ్ అని, విజన్ 2020 అని వాటిని ముందుకు పెట్టుకుని పోతోంది. కాని తగిన విధంగా వెళ్లాలంటే ఈ పెండింగులో ఉన్న ప్రాజెక్టులను ముందు పూర్తి చేయాలి. ప్రత్యేకించి రూ.40 వేల కోట్లు ఖర్చు అవుతుంది. దీనికి తగిన కార్యరూపం లేకుండా వెనుకబడిన ప్రాంతాలను వదలివేస్తున్నారు. మొన్న దుమ్ముగూడెం వద్ద గోదావరి పొంగిపోయి సముద్రంలో కలిసింది. ఆంధ్రప్రదేశ్ అల్లాడిపోతోంది. ప్రత్యేకించి తెలంగాణా ప్రాంతంలో నీళ్లు లేని పరిస్థితి. ఇక్కడ లిఫ్ట్ పెడతామని అన్నారు. దానికి దిక్కు లేదు. అరుపులు కేకలతో ప్రజల ఆర్తనాదాలను ఆపలేము. నీటి గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఈ అనధికార తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాము.

CHAIRMAN: Now, further discussion is postponed. Let us take up 304.

## 304 వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## హైదరాబాదు జిల్లాలో మెట్రిక్ అనంతర విద్యార్థి వేతనాల మొత్తాలను దుర్వినియోగ పరచుట గురించి

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు):- అధ్యక్షా, మన రాష్ట్రంలో ఈ మధ్య జరిగిన అతి పెద్ద కుంభకోణాల్లో ఇది ఒకటని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. నేను ముఖ్యంగా అన్ని రాజకీయ పార్టీల సభ్యులకు, గౌరవ ప్రతిపక్ష నాయకులకు అందరికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. సమాజంలో 50 శాతం పైగా జనాభా కలిగిన వివిధ వర్గాల సంక్షేమానికి సంబంధించిన సమస్య ఇది. ఎవరికైనా సరే ఆ వర్గాల పట్ల కనక నిజమైన శ్రద్ధ, వారి సంక్షేమం పట్ల ఆసక్తి ఉంటే మనం చేసే చర్చ కూడా ఆదర్శవంతంగా ఉండి, ఎవరైతే తప్పు చేశారో ఆ వ్యక్తికి కఠిన శిక్ష పడే విధంగా ఉండాలి గానీ, వ్యక్తిగతమైన ఆరోపణలకు గాని, విమర్శలకు గానీ తావు లేని విధంగా ఈ చర్చ జరగాలని నేను ముందుగా అన్ని రాజకీయ పార్టీల సభ్యులను అందరి ప్రతిపక్షనాయకులను కోరుతున్నాను.

ఎందుకంటే, ఈనాడు స్వాతంత్ర్యం వచ్చేక మన భారతదేశంలో ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పటికీ, ఎవరైతే సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజానీకం ఉన్నారో వారి యొక్క అభివృద్ధి కోసం, వారి యొక్క సంక్షేమం కోసం కార్యక్రమాలు తీసుకోవలసిన బాధ్యత ఆ ప్రభుత్వాల మీద ఉంటుంది. అదే కాకుండా, ఎవరైతే సమాజంలో సామాజికంగా గాని, ఆర్థికంగా గాని, రాజకీయంగా గాని, వెనుకబడిన తరగతులుగా ఉన్నారో ఆ వర్గాల సంక్షేమం కోసం కార్యక్రమాలు తీసుకుని వారికి కూడా సమాన స్థాయిని కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంటుంది. ముఖ్యంగా ఈనాడు దళితులు గాని, గిరిజనులు గాని, వెనుకబడిన తరగతుల ప్రజలు గాని ఎవరైతే మిగతా వర్గాలతో సమానంగా అవకాశాలు లేకుండా వెనుకబడిపోయి వున్నారో వారికి సరైన అవకాశాలు కల్పించాలి. వారికి ఒక స్థానాన్ని కల్పించాలనే ఉద్దేశంతో మనం కార్యక్రమాలు తీసుకుంటున్నాం. దానికోసం కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వాలు ఖర్చు చేస్తున్నాయి.

ఈ ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం ఉంది. సంక్షేమం, అభివృద్ధి అనేవి రెండు కళ్లు అని ఈ ప్రభుత్వం నమ్ముతోంది. ఈనాడు సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం శ్రద్ధ తీసుకుని అందుకు అత్యధిక నిధులు కేటాయించి, ఈ తెలుగు దేశం ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ముందుకు పోతోంది. మనం పలు బడ్జెటు సమావేశాలు జరుపుకుంటున్నాము. బడ్జెటులో ఒకసారి చూస్తే ఈనాడు సాంఘిక సంక్షేమం గాని, వెనుకబడిన తరగతుల, గిరిజన వర్గాల సంక్షేమం కోసం గాని దాదాపు రూ.1300 కోట్లకు పైగా విద్యావకాశాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నాము. ప్రణాళికాపరంగా దాదాపు రూ.8 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాము. అందులో 1/6 వ వంతు ఈ వర్గాల సంక్షేమం కోసం ఖర్చు

చేస్తున్నాము. ఈ ఖర్చు చేసే రూ. 1300 కోట్లులో 75 శాతం ఆ వర్గాల విద్యావసరాలు, దానికి సంబంధించిన మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.

మ . 12 . 20

స్కాలర్‌షిప్స్ కావచ్చు, ట్యూషన్ ఫీజులు కావచ్చు, రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుచేయడం కావచ్చు . వీటన్నింటికోసం ఈ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి కొన్ని వందల కోట్ల రూపాయలు ఈ కార్యక్రమాల మీద ఖర్చు చేస్తున్నాము . ఈ డబ్బు ఏదయితే అణగారిన వర్గాల ప్రజలు వారి ఉన్నత విద్య, సౌకర్యాలు కలిగించడానికి, వారి సామాజిక పరిస్థితులు గమనించి వారు చదువుకునేందుకు అవకాశం కలిగించి, వారు ఉన్నతవిద్య నభ్యసించి, సమాజంలో వారి వర్గానికి గుర్తింపు తెచ్చేవిధంగా ఈ కార్యక్రమం రూపొందించడం జరిగింది . ఈ ప్రభుత్వ హయాంలో తీసుకున్న కార్యక్రమాల గురించి ఒకసారి ఆలోచిస్తే, ఈ వర్గాల పట్ల శ్రద్ధ ఉంది కాబట్టి రాష్ట్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్స్ పనితీరు మెరుగుపరచడం జరిగింది . రెసిడెన్షియల్ స్కూల్స్‌కు సంబంధించి కూడా ఈనాడు కొత్త స్కూల్స్ ఇవ్వడంతో పాటు ఎన్నో సౌకర్యాలు కలిగించి, ఆ హాస్టల్స్‌తో చదువుకున్న విద్యార్థులు బయట ప్రైవేటు స్కూల్స్‌లో చదువుకున్న విద్యార్థులతో పోటీపడే స్థాయికి ఈ రోజు ప్రభుత్వం తెచ్చింది . మనం కూడా చూశాము . రాష్ట్రంలో 10వ తరగతి అత్యధిక ర్యాంకు సాధించిన విద్యార్థి సంక్షేమ హాస్టల్స్‌లో ఉండి చదువుకోవడం జరిగింది . ప్రభుత్వం ఈ రకమైన కార్యక్రమాలు చేపట్టి ముందుకు తీసుకుపోతున్న పరిస్థితిలో సంక్షేమ శాఖలో పనిచేస్తున్న వ్యక్తులు, ప్రభుత్వం ఏదయితే మంచి ఆలోచనతో, మంచి చేయాలనే ఉద్దేశ్యంతో చేసిన కార్యక్రమాలను తమ వ్యక్తిగత స్వార్థం కోసం కొంతమంది వ్యక్తులతో అవినీతికి పాల్పడబట్టి ఈ విషయం ఈనాడు చర్చకు రావడం జరిగింది . హైదరాబాదు జిల్లాలో జరిగిన స్కామ్ సాంఘిక సంక్షేమ అధికారులు, బ్యాంకర్లు కావచ్చు, ఇతర శాఖలలో ఉన్న అధికారులు కావచ్చు కుమ్మక్కై, దాదాపు రు 20 కోట్లు పైబడి స్కామ్ చేయడం ఎంతో విచారకరం . వీరిని గురించి ఈ సభలో ప్రతి ఒక్కరు ఆలోచించవలసి ఉంది . ఎన్నో కోట్ల రూపాయలు సంక్షేమం కోసం ఖర్చుచేస్తున్నాము . ఎన్నో కోట్ల రూపాయలు ఈ సభ ద్వారా బడ్జెట్ పాస్ చేసుకుంటున్నాము . ఆ ఫలితాలు ఆ వర్గాలకు చేరకుండా అడ్డుకుని అవినీతికి పాల్పడిన వ్యక్తులకు తగిన శిక్ష పడేవిధంగా ప్రభుత్వానికి తగు సూచనలు ఇచ్చి ముందుకు తీసుకుని పోవాలి . పేద విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం కోసం, కొన్ని నిర్ణయాలు చేశాము . హైదరాబాదు జిల్లాలో జరిగిన ఈ స్కాము కేవలం 1, 2 రోజులలో జరిగింది కాదు . వారికి ఆ శాఖలలో ఉన్న అవగాహన, లోపాలు వీటన్నింటిని ఆధారం చేసుకుని కొన్ని సంవత్సరాలుగా ఈ స్కామ్‌కు పాల్పడడం జరిగింది . క్రిందిస్థాయి అధికారులు, ట్రెజరీలో ఉన్న ఉద్యోగులు కావచ్చు, సాంఘిక సంక్షేమ శాఖలో ఉన్నవారు కావచ్చు, బ్యాంకు అధికారులు కావచ్చు వీరంతా కుమ్మక్కయ్యారు కాబట్టి స్కామ్‌కు ఆస్కారం ఏర్పడింది . ఈనాడు ప్రభుత్వంలో మనం కొన్ని నిర్ణయాలు చేస్తున్నాము . ప్రజల సౌలభ్యం కోసం కొన్ని నిర్ణయాలు చేస్తున్నాము . మనం చేసిన నిర్ణయాలు వారు వారి స్వార్థం కోసం వినియోగించుకున్నారు . అణగారిన వర్గాల విద్యార్థులు, గిరిజనులు గానీ, దళితులు గాని, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు గతంలో స్కాలర్‌షిప్స్ స్కూల్స్‌లో సరిగా ఇవ్వడంలేదనే ఆరోపణలు వచ్చాయి . కొంతమంది అధికారులు అవినీతికి పాల్పడినట్లుగా కూడా ఆరోపణలు వచ్చాయి . దీని నేపథ్యంలో, ప్రభుత్వం సరైన సమయంలో స్కాలర్‌షిప్స్ అందించాలనే ఉద్దేశ్యంతో కాలేజీ ప్రిన్సిపాల్స్‌కు డ్రాయింగ్ పవర్ ఇచ్చారు . సౌలభ్యం కోసం చేసిన నిర్ణయాలు ఫోర్జరీ డాక్యుమెంట్లు ఉపయోగించి, పత్రాలు పెట్టి ప్రిన్సిపాల్ సంతకం దగ్గర నుండి ఉన్నతాధికారుల సంతకాల వరకు ఫోర్జరీ చేసి స్కాంకు కారకులు అయ్యారు . రాష్ట్రంలో ఎవరయితే ఎస్, సి, ఎస్ టి విద్యార్థులున్నారో వారందరికీ స్కాలర్‌షిప్స్ ఇవ్వాలనే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం, మంచి ఆలోచనతో ప్రభుత్వం చేసిన నిర్ణయాలను కొంతమంది తమ స్వార్థానికి వాడుకున్నారు . గౌరవ ప్రతిపక్ష నాయకులు, చైనాలో ఇటువంటి జరిగితే , అవినీతికి పాల్పడిన వారికి ఉరిశిక్ష వేస్తారు అన్నారు . మన ప్రజాస్వామ్యంలో దానికి అవకాశం లేకపోవడం వలన ఎవరయితే నిందితులు ఉన్నారో వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను . మనం కూడా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నాము . మన ప్రజాస్వామ్యంలో మనకు కొన్ని

విలువలు ఉన్నాయి . మనం చేసిన విధానపరమైన నిర్ణయాలు అమలుచేయడానికి కొన్ని యంత్రాంగాలు వున్నాయి . వాటికి లోబడి యంత్రాంగం వ్యవహరించనందున ఈ పరిస్థితి ఏర్పడింది . వ్యవస్థను పరిరక్షించవలసిన వ్యక్తులు దానిని ఆసరా చేసుకుని దీనికి కారణభూతులయ్యారు . ముఖ్యంగా వ్యవస్థలో ఎక్కడయితే లోపాలు ఉన్నాయో వాటిని మనం సరిచేసుకోవలసిన అవసరం ఉంది . స్కాంలో దీనికి సంబంధించిన ఎడ్యుకేషన్, సోషల్ వెల్ఫేర్ వంటి వివిధ స్థాయిల మధ్య, శాఖల మధ్యన సమన్వయం లేని విషయం స్పష్టంగా కనిపిస్తున్నది . దానిని సరిచేసుకోవలసిన అవసరం ఉంది . కేవలం డబ్బులు ఇచ్చాము, వారు ఖర్చుచేస్తున్నారు అనే విధానం కాకుండా ఇచ్చిన డబ్బు సరైన విధంగా ఖర్చుచేస్తున్నారా ? లేదా చూడాల్సిన బాధ్యత ఈ శాఖల మీద ఉంది . పర్యవేక్షణాధికారులు ఎప్పటికప్పుడు వీటిని సరిచేసుకుంటూ ముందుకు పోవలసిన పరిస్థితిలో అటువంటి పర్యవేక్షణ పూజ్యం అయిన పరిస్థితి కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నది . వివిధ శాఖలకు సంబంధించి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఆడిట్ జరిగితే ఇటువంటివి వెంటనే వెలుగుచూచే అవకాశం ఉంటుంది . మన అసెంబ్లీకి కూడా కాగ్ లాంటి రిపోర్టులు ఇస్తున్నారు . ఎక్కడయితే ఈ విధంగా రీ కన్సిలియేషన్ కాని డిపార్ట్‌మెంట్స్ ఉంటాయో వాటికి నిధులు ఇవ్వని విధంగా చర్యలు తీసుకోవలసి ఉంది . ఎప్పుడయితే ఈ విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందో వెంటనే గౌరవ సంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు వెంటనే స్పందించి స్కామ్‌కు బాధ్యులైన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించినందుకు నేను ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను . దీనికి సంబంధించి హైదరాబాదు సిటీపోలీసులతో, డి సిపి స్థాయి అధికారితో ప్రత్యేకమైన సెల్‌ను ఏర్పాటుచేయడం జరిగింది . మొత్తం 24 మంది నిందితులు ఉంటే 21 మందిని అరెస్ట్ చేయడానికి ఆస్కారం ఏర్పడింది . వారికి సంబంధించి రు 40 కోట్లను స్థంభింపచేశారు . దేశంలో పెద్ద పెద్ద స్కాంలు జరిగాయి . హర్షద్ మెహతా, బోఫోర్స్ రకరకాల కుంభకోణాలు జరిగినా, ఇంతత్వరగా గుర్తించి నిందితులను అరెస్ట్‌చేయడం, వారి ఆస్థులు స్థంభింపజేయడం ఎక్కడా జరగలేదని గుర్తు చేస్తున్నాను . నిందితులను శిక్షించడానికి ఒక ప్రత్యేక కోర్టు ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యను మనస్పూర్తిగా అభినందిస్తున్నాను . ఏ ఏ శాఖలకు ఇందులో ప్రమేయం ఉందో, వాటిలో ఉన్న లొసుగులను సరిచేసేందుకు తగు సూచనలు చేయవలసిందిగా ఒక హై పవర్ కమిటీని ఏర్పాటుచేసినందుకు , ప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను . ఈ స్కాముకు సంబంధించిన నిందితులు గానీ, ఇందులో ప్రమేయం ఉన్న వారిని గానీ కఠినంగా శిక్షించేవిధంగా చర్యలు చేపట్టవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను .

మ.12.30

ఈనాడు మనం కంప్యూటీకరణ గురించి చెబుతున్నాము. రాష్ట్రంలో అన్ని జిల్లాలలో కూడా స్టూడెంట్స్ పేర్లతో సహా అన్ని వివరాలనూ కంప్యూటీకరణ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అంతే కాకుండా ఇంటర్నల్ ఆడిట్ కాని, ఎక్స్‌టర్నల్ ఆడిట్ కాని, అకౌంట్స్ కాని, ఇవన్నీ ఎప్పటికప్పుడు సమీక్షించే విధంగా డిపార్ట్‌మెంట్‌లో ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ స్కామ్స్ గురించి ఆలోచిస్తే, డిపార్ట్‌మెంట్‌లో క్రింది స్థాయిలో కొందరు అధికారులు, అదే ప్రాంతంలో సంవత్సరాల తరబడి పనిచేస్తున్నారు కాబట్టి వారు నిబంధలను, పద్ధతులను వారికి అనుకూలంగా మార్చుకుంటున్నారు.

అందువల్ల రెగ్యులర్‌గా రెండు సంవత్సరాలకు ఒకసారి కాని, మూడు సంవత్సరాలకు ఒకసారి కాని డిపార్ట్‌మెంట్‌లో విధిగా ట్రాన్స్‌ఫర్స్ వుండే విధంగా ఒక విధాన నిర్ణయం చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ విధంగా హైదరాబాదులోనే కాదు, మిగిలిన అన్ని జిల్లాలలో కూడా ఎక్కడెక్కడ ఇటువంటి సంఘటనలు జరిగాయనేది పరిశీలించాలని కూడా నేను కోరుతున్నాను. కొన్ని విద్యా సంస్థలలో బోగస్ విద్యార్థులను చూపించి స్కాలర్‌షిప్‌లను డ్రా చేయడం మనం

చూస్తున్నాము. వీటన్నిటిపైనా ప్రభుత్వం దృష్టి సారించి ప్రభుత్వ ధనాన్ని రక్షించవలసిందిగా గౌరవ మంత్రి గారిని నేను కోరుతున్నాను.

ఈ వ్యవస్థలో వున్న లోపాలను గుర్తించి తిరిగి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా వ్యవస్థలో ఎటువంటి మార్పులైతే అవసరమవుతాయో వాటిని వెంటనే చేపట్టి రాబోయే రోజులలో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరుతున్నాను. ఎందుకంటే, వీరు పేద విద్యార్థులు. పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్కామ్‌లకు పాల్పడే వ్యక్తులకు ఎటువంటి అవకాశాన్ని ఇవ్వకూడదు. ప్రభుత్వం ఏ ప్రభుత్వమైనా కావచ్చు, ఇది మనకందరికీ ఒక కనువిప్పు లాంటిది.

మనమందరమూ ఆలోచించి రాబోయే రోజులలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకుని, కావలసిన మార్పులను సమూలంగా తీసుకొచ్చి, మరింత పగడ్బందీగా అమలు చేసి, ట్యూషన్ ఫీజులు కాని, స్కాలర్‌షిప్‌లు కాని, అణగారిన వర్గాల విద్యార్థులకు చెందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఈ అవకాశాన్ని ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా, ముఖ్యంగా ప్రభుత్వం 'ఎడ్యుకేషన్ ఫర్ ఆల్' అని చెబుతుండే సమయంలో ఇటువంటి సంఘటనలు జరగడం చాలా దురదృష్టకరమైన విషయం. మొట్టమొదట స్కాలర్ షిప్‌లు ఏ విధంగా ఇస్తారు, దీని ప్రొసీజర్ ఏమిటి అనేది తెలుసుకోవలసిన అవసరం వుంది. ముందర నోటిఫై చేస్తారు. చేసిన తరువాత స్టూడెంట్ అప్లై చేస్తాడు. చేసిన తరువాత ప్రిన్సిపాల్ ఒక లిస్ట్ తయారు చేసి సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌కు పంపిస్తారు. ఆయన ఫిజికల్‌గా వారిని ఐడెంటిఫై చేసి, వారితో మాట్లాడి, తరువాత డి.ఎస్.డబ్ల్యు.ఒ.కు పంపిస్తారు. ఆ తరువాత అది పి.ఎ.ఒ. ఆఫీసుకు వెళుతుంది. అక్కడ నుంచి చెక్ వచ్చి, కాలేజ్ ప్రిన్సిపాల్ అకౌంట్‌కు వచ్చిన తరువాత చెక్ డిజ్‌బర్స్ అవుతుంది.

ఇన్ని ప్రొసీజర్స్ పెట్టుకుని కూడా ఈ స్కామ్ జరిగింది. ముఖ్యంగా, ప్రభుత్వం ఇచ్చిన ఆన్సర్‌లో పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల స్కామ్ గురించి మాట్లాడారు. ఇది ఒక్కటే కాదు వుండేది. ఇది హైదరాబాదు జిల్లాలో జరిగింది. 20 నాన్ ఎగ్జిస్టింగ్ కాలేజెస్ – అంటే పూర్తిగా కాలేజెస్ లేకుండా, వాటిని పేపర్‌పై సృష్టించి –9 సంవత్సరాల నుంచి రు.19.5 కోట్లను డ్రా చేసారని స్టేట్‌మెంట్‌లోనే ఇచ్చారు. అంటే బోగస్ బిల్స్ పెట్టి అమౌంట్ డ్రా చేసారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, పి.ఎ.ఒ. ఆఫీసు, బ్యాంకులు, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వారు – వీరందరూ కలసి ఇది చేసారు. ఇందులో 24 మంది అక్యూజ్డ్ వుండగా, 21 మంది అరెస్టెడ్, ముగ్గురు అబ్‌స్కాండింగ్. సంతోషమే. అయితే మంత్రిగారు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల గురించి చెబుతున్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లలో మరొక స్కామ్ జరిగింది. ఫాల్స్ స్కూల్స్‌కు రు.4 నుంచి 5 కోట్ల రూపాయల మేరకు స్కామ్ జరిగినట్లుగా రిపోర్ట్ అయి వుంది. మంత్రిగారు దాని గురించి కూడా సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. ఎందుకంటే ఇదే వ్యక్తులు అక్కడ కూడా డబ్బు డ్రా చేసుకున్న పద్ధతి కనపడుతోంది. ఇవి రెండూ కాక ట్యూషన్ ఫీజుల స్కామ్ ఇంకొకటుంది.

ఈ ట్యూషన్ ఫీజులలో ఎంత దారుణమంటే గవర్నమెంట్ ఒక ఆర్డర్ పంపిస్తే, డెప్యూటీ డైరక్టర్‌కు దానిని క్లారిఫికేషన్‌కు పంపిస్తే, 'ఫర్ కమీషనర్' అని సంతకం పెట్టి, నలుగురు అధికారులు కలసి, మీరు ఏదైతే మామూలు ఒ.సి. స్టూడెంట్స్‌కు కలెక్ట్ చేస్తున్నారో, ఎస్.సి. స్టూడెంట్స్‌కు కూడా అదే అమౌంట్ కలెక్ట్ చేయండని చెప్పారు. ఆ ప్రకారంగా రు.2500, రు.4000, స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం జరిగింది. అది మంత్రిగారి రిప్లయ్‌లో లేదు. ఇది కూడా దగ్గర దగ్గర రు.12.00 కోట్ల దాకా స్కామ్ జరిగిందని అన్ని పేపర్లలో వచ్చాయి. దీనికి కూడా సమాధానం మంత్రిగారు చెప్పాలి. ఈ మూడూ తీసుకుంటే, పోస్ట్ మెట్రిక్

స్కాలర్‌షిప్‌ల స్కామ్, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల స్కామ్, కలుపుకుంటే రు.36.00 కోట్లు కేవలం హైదరాబాదు జిల్లాలోనే జరిగిందంటే, ఏ విధంగా జరుగుతోందనేది ఆలోచన చేసుకోవలసిన అవసరం వుంది.

ట్యూషన్ ఫీజ్ స్కామ్‌లో కమీషనర్‌కు కూడా లేని అధికారం ఉపయోగించి, రు.4 నుంచి 5 కోట్లు అదనంగా ప్రతి సంవత్సరమూ బడ్జెట్ నుంచి ఎక్కువగా డ్రా చేసారంటే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు పోకుండా, ఫైనాన్స్ మినిస్ట్రీకి పోకుండా రు.4 నుంచి 5 కోట్ల రూపాయలను ప్రతి సంవత్సరమూ డ్రా చేసారంటే ప్రభుత్వం ఏమి చేస్తోందని ప్రశ్నిస్తున్నాను. మామూలుగా ఫైనాన్స్ మినిస్టర్ గారు ఎప్పుడూ చెబుతూ వుంటారు. Every rupee spent will be meaningfully spent and it will go to the targetted group. ఈ రు.40.00 కోట్లు టార్గెటెడ్ గ్రూప్‌కు పోయిందాండి ? కేవలం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటే కాదు, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో కూడా దీని హస్తం వుంది.

అధ్యక్షా, ట్యూషన్ ఫీజ్ స్కామ్స్ విషయంలో ఆల్‌రెడీ పేపర్స్ మొదలు పెట్టాయి. గవర్నమెంట్ సీరియస్‌గా లేదు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లో తీసుకుంటున్నంత తీవ్రంగా ఇందులో చర్యలు తీసుకోవడం లేదు. ఈ 3 స్కామ్‌లనూ కలిపి ఎంక్వైరీ చేసి పటిష్టవంతమైన చర్యలు తీసుకునే ప్రయత్నం చేయండి. వీటిపైన పేపర్లలో వచ్చిన వాటిని ఒక పెద్ద పుస్తకం ప్రింట్ చేయవచ్చు. అలా చేస్తే, అది 200 పేజీల వాల్యూమ్ అవుతుంది. ఇది వాస్తవమా, కాదా అనేది మంత్రిగారు చెప్పాలి. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల గురించి మంత్రిగారు రిప్లయ్ ఇచ్చారు. మిగతా రెండింటి గురించీ చెప్పాలి. ఇవన్నీ అయిన తరువాత సి.ఎం. గారు, ఫైనాన్స్ మినిస్టర్ గారు, సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు, ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు, బి.సి. వెల్ఫేర్ మినిస్టర్ గారు రెవ్యూ చేసారు. మీరు ముందర ఏమి చేస్తున్నారు ? ముందరే మీటింగ్స్ పెట్టి రెవ్యూస్ ఎందుకు చేసుకోలేదు. సి.ఎం. గారు చాలా కఠినంగా చెప్పారు.

సి.ఎం. గారి స్టేట్‌మెంట్‌లో ఏమి చెప్పారంటే I have a doubt that it has spread to the districts also. Take immediate action. You see that all the district accounts will be inspected immediately. అని చెప్పారు. అంటే, కేవలం హైదరాబాదుకు సంబంధించి దగ్గర దగ్గర రు.36 నుంచి 40 కోట్లు బయట పడింది. బయట పడనిది ఇంకా చాలా వుంది. ఇందులో 24 మంది అక్యూజ్డ్‌లో 21 మంది అరెస్ట్ చేయబడ్డారు, ముగ్గురు అబ్‌స్కాండింగ్‌లో వున్నారన్నారు. మంచిదే. ఇది ముందర ఎప్పుడు వచ్చింది అనేది ఆలోచించాలి. ఇప్పుడే మిత్రులు నరేంద్ర కుమార్ గారు చెప్పారు. ఆయన సి.ఎం. గారిని అభినందించారు. నాకు కూడా అభినందించాలని వుంది. అసలు ఎప్పుడు ఈ స్కామ్ నోటీస్ అయింది? మీరు చెబుతున్నట్లుగా జూన్ 15 నాడు కాదు. 2000 సంవత్సరంలోనే సంతోష్ కుమార్ అనే అతను రు.6.00 కోట్లకు 'కుమార్ టాకీస్' అనే ఒక సినిమా థియేటర్‌ను కాచిగూడాలో కొన్నాడని ఇన్‌కమ్ టాక్స్ వారు రెయిడ్ చేసారు. అప్పుడు కూడా స్టేట్ గవర్నమెంట్ కళ్లకు గంతలు కట్టుకుంది. ఇన్‌కమ్ టాక్స్ వారు రెయిడ్ చేసిన తరువాత ఇప్పుడు డి.జి.పి. గా వున్న రాములు గారు అప్పుడు ఎ.సి.బి. డైరక్టర్ జనరల్‌గా వున్నపుడు రెయిడ్ చేయడం జరిగింది. అప్పుడు రు.5.92 కోట్లు ఎక్సెస్ ఇన్‌కమ్ వుంది అని తేల్చడం జరిగింది.
మ.12.40

దీంట్లో కుమార్ థియేటర్‌లో నాలుగు కోట్లకు పైన, పది బ్యాంక్ అకౌంట్లు, ఆరు లాకర్లు, 9 ప్లాట్లు, 30 కె.జి.ల బంగారము వంటివి తేలాయని ఒక స్టేట్‌మెంట్ ని ఎ.సి.బి. డైరెక్టర్ జనరల్ గారు ఇచ్చారు. ఆ స్టేట్‌మెంట్ కాపీని మీకు పంపిస్తాను. ఇన్‌కం ట్యాక్స్ వారు రెయిడ్ చేసిన తరువాత మన ఎ.సి.బి. మేలుకొంది. ఆ కేసు ఏమైంది. ఆ కేసులో ఉన్న సంతోష్ కుమార్ అప్పడు అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసరుగా ఉన్నారు. ఇప్పుడు ఆయన పోస్టు ఏమిటి? డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అయ్యారు. ఆయనకు ప్రమోషన్ కూడా వచ్చింది. ఆయన ప్రయిమ్ ప్లేస్‌లో ఉండి, యాక్టింగ్ డెప్యూటీ డైరెక్టరుగా ఉన్నారు. ఇది ఎట్లా జరిగిందో ఆలోచన చేయాలి. ఇది మీ బాధ్యత కాదా అని అడుగుతున్నాను. మీరు ఆ రోజు సక్రమంగా కేసుని ఇన్‌వెస్టిగేట్ చేయించి ఉంటే ఈ స్కామ్ అసలు జరిగేదే కాదు. ఈ స్కామ్ బయటకు వచ్చే పరిస్థితి ఉండేది కాదు. మీరు సస్పెండ్ చేసి,

అతనిని డిస్మిస్ చేస్తే ఈ స్కామ్ బయటకి వచ్చేది కాదు. ఈ విషయంలో పూర్తి బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని చెప్పక తప్పదు. రమేష్ నాయుడు అనే సి.ఐ. మంచి ఆఫీసరు. ఆయన ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు. ఆయన మంచి ఆనెస్ట్ ఆఫీసరని నేను డిపార్ట్‌మెంట్‌లో విచారించగా తెలిసింది. నాలుగు సంవత్సరాల 8 నెలలు పనిచేసిన తరువాత ఆయన ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు. ఆయన ఎందుకు ఆత్మహత్య చేసుకొన్నారన్న విషయాలు తెలియాలంటే హోం మంత్రి గారు ఇన్వెస్టిగేషన్‌కి ఆదేశించాలి. అది హౌజ్‌లో కూడా చెప్పాలి. ఆయన ఉన్నతాధికారుల వేదింపులకు ఆత్మహత్య చేసుకొన్నారా? లేక ఈ కేసులో ఉన్న వారు ఆయన్ని థ్రెటెన్ చేస్తే ఆత్మహత్య చేసుకొన్నారా అని తేల్చాల్సిన అవసరం ఉంది. ఈనాడు, టైమ్స్ ఆఫ్ ఇండియా, హిందూ పేపర్స్‌లో కూడా వచ్చింది. ఆ పేపర్ కటింగ్స్‌ని మీకు పంపిస్తాను.

మోత్యానాయక్ ఈ వ్యక్తి ఎవరు? ఆయన తెలుగుదేశం ......

(అంతరాయం )

I am sorry. ఈయన సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో హాస్టల్ వార్డెన్. ఆయన పోయిన సారి జరిగిన ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి తెలుగుదేశం పార్టీ టిక్కెట్టు కోసం అప్లయి చేసుకొన్నాడు. అప్లయి చేయడమే కాదు, ముఖ్యమంత్రి గారు పాల్గొన్న సభలో, ముఖ్యమంత్రి గారు స్టేజీపై ఉన్నప్పుడు వేదికపై నుండి మాట్లాడారు. ఈ ఉద్యోగి ముఖ్యమంత్రి గారి డయాస్ షేర్ చేసి మాట్లాడారు. మూడు సంవత్సరాల ముందు ఈయన తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. కానీ ఇప్పటికీ ఆ రాజీనామా అక్సెప్ట్ చేశారో లేదో తెలియదు. ఇదే వ్యక్తి టి.ఆర్.ఎస్. పార్టీ తరఫున జడ్.పి.టి.సి. గా పోటీ చేశారు. ఈ ప్రభుత్వం ఏ విధంగా పనిచేస్తోందో మీరు ఒకసారి ఆలోచించుకోవాలి.

(అంతరాయం )

డబ్బులు తింటున్న వారి విషయంలోనూ మీరు సమర్థించుకొంటుంటే, ఈ రాష్ట్రాన్ని ఆ భగవంతుడే రక్షించాలి. ఒక తెలుగుదేశం నాయకుడికి రూ.20లక్షలు ఇచ్చారని పోలీసు వారికి ఇచ్చిన స్టేట్‌మెంట్ లో చెప్పారని టైమ్స్ ఆఫ్ ఇండియా పేపర్‌లో వచింది. ఈ విషయాన్ని ఇన్‌వెస్టిగేట్ చేయాల్సిన అవసరం ఉందా, లేదా? అది వాస్తవమైతే అటువంటి వారిపై మీరు చర్య తీసుకోవాలి. మీ మంత్రులు, లేకపోతే, పొలిట్ బ్యూరో సభ్యులు తీసుకొన్నారని మీకు ఇన్ఫర్మేషన్ ఉంది. ఇన్ఫర్మేషన్ ఉంటే మీరేమి యాక్షన్ తీసుకొన్నారు. ఈ స్కామ్‌పై విజిలెన్స్ వారు రిపోర్టు ఇచ్చారు. స్కాలర్ షిప్స్ విషయమై కనీసం ఎంత ఖర్చు అయింది అని రెవ్యూ కుడా చేయలేదు. స్కామ్ ఒకటి 9 సంవత్సరాలు, మరొకటి 4 సంవత్సరాలు, ఇంకోటి మూడు సంవత్సరాల క్రితం జరిగింది. మీరు డిస్ట్రిక్ట్ రెవ్యూ చేసుకొని ఎందుకు జరిగిందో తెలుసుకోవాలి కదా. మీరు స్టేట్ లెవల్ రెవ్యూ చేసుకొని ఎందుకు ఇంత ఖర్చౌతోందని తెలుసుకోవాలి కదా. మీకు అది తెలియదు. ఈ విధంగా ప్రభుత్వం నడిస్తే దీన్ని మంచి పాలన అంటారా? మీరే ఆలోచించుకోవాలి. ఏమన్నా అంటే మాది హైటెక్ ప్రభుత్వం అని, కంప్యూటర్ శ్యావి ప్రభుత్వమని, ట్రాన్స్‌పరెంట్ ప్రభుత్వమని, అకౌంటబిలిటీ గురించి చెపుతారు. ఆర్థిక శాఖ మంత్రి గారు every rupee will be spent meaningfully అని చెప్పారు. మీనింగ్ ఫుల్లీ అంటే ఈ రూ.40 కోట్లు వీరు భక్షించడానికా అని అడుగుతున్నాను. ప్రభుత్వం సక్రమమైన చర్యలు తీసుకొంటే ఇది జరిగేది కాదు. పేద ఎస్.సి. ఎస్.టి. బి.సి. విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్స్ రాక ఇబ్బంది పడుతున్న తరుణంలో ఈ స్కామ్ బయటకు రావడం జరిగింది. ఇది చాలా దురదృష్టకరం. ఇది జరిగేట్లు చేశారు. దీనిని మీరు ఆపాలని అనుకొంటే ఆ రోజే అపి ఉండవచ్చు. ఆ రోజే సంతోష్ కుమార్‌పై చర్య తీసుకొంటే ఇది జరిగేది కాదు. ఇప్పుడు మీరు స్పెషల్ సెషన్ కోర్టు పెడుతున్నామని చెప్పారు. సంతోషం. ఈ కేసుని స్పీడ్‌అప్ చేయడానికి ప్రయత్నం చేస్తామన్నారు. రూ.40కోట్లు విలువ గల ప్రాపర్టిని అయిడెంటిఫై చేశామన్నారు. అయిడెంటిఫై చేసి తొందరగా వీటిని అటాచ్ చేసి, చేసేట్లు చేస్తామని అన్నారు. ఆ రోజు రూ.6 కోట్లు దొరికినప్పుడే ఈ పని చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు.

మా మొదటి డిమాండ్ ఏమంటే, ఈ స్కామ్‌లో ......

(అంతరాయం)

మేము మాట్లాడేది ఒక్క హైదరాబాద్ జిల్లా కి సంబంధించిన సమాచారం గురించే, రాష్ట్ర మంతటా కలిపితే వందలాది కోట్ల రూపాయలకు వస్తుంది. అప్పుడు మీరు ముఖాలను ఎక్కడ పెట్టుకొంటారో మీరే ఆలోచించుకోండి. ఇప్పుడు ఇక్కడ అరిస్తే కాదు. ప్రజలు చూస్తున్నారు. ఒక్క జిల్లాలో రూ.40 కోట్లు వారు తింటే మీరు కళ్లకి గంతలుకట్టుకొని కూర్చొన్నారా? రాష్ట్రమంతటా ఇలా జరుగుతోందేమో అని ముఖ్యమంత్రి గారికే అనుమానం వచ్చింది. ఆయన అధికార్లను వెరిఫై చేయమన్నారని తెలిసింది. ఈ విషయం కుడా ఆలోచించండి. పోస్టు మెట్రిక్ స్కామ్, ప్రీ మెట్రిక్ స్కామ్, ట్యూషన్ ఫీ తదితర స్కామ్స్ అన్ని ఈ కోర్టు పరిధిలోకి వచ్చేట్లు చూడండి. మీరు పారదర్శకత గురించి చెపుతారు. మీకు మంచి పేరు రావాలంటే, మిమ్మల్ని అందరూ పొగడాలంటే ఒక అపోజిషన్ లీడర్‌ని, ఎమ్.ఎల్.ఏ.ని ఛైర్మన్‌గా పెట్టి ఒక హౌజ్ కమిటిని వేయండి. ఏ విధంగా ఇవి జరుగుతున్నాయో చెపుతారు. మీ పారదర్శకత తెలుస్తుంది. మీరు హౌజ్ కమిటీకి ఒప్పుకొంటున్నారా? ఏ విధంగా, ఎప్పటి నుండి, ఈ స్కామ్ జరుగుతోందో, ఎవరెవరికి సంబంధాలు ఉన్నాయో అన్న విషయాలు బయటకు వచ్చే పరిస్థితి ఉంది. ఈ స్కామ్‌కి సంబంధించిన ఇద్దరు ముగ్గురు అబ్‌స్కాండింగ్‌లో ఉన్నారు. ఒకరు మెదక్ జిల్లాలో ఒక థియేటర్‌ని కొన్నారట. ఒకరైతే ఎం.పి. గారి తమ్ముడని విన్నాము. అది వాస్తవమో కాదో తెలియదు. కొంత మందికి పార్టీతో గవర్నమెంట్‌తో లింకులు ఉన్నాయని తెలిసింది. అందుకని నిష్పక్షపాతముగా, ట్రాన్స్‌పరెన్సీగా ఉండాలంటే మీరు ఒక హౌస్ కమిటిని అపోజిషన్ లీడర్‌ని ఛైర్మన్‌గా పెడుతూ వేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.సత్యనారాయణ :- అధ్యక్షా, సమాజములో అట్టడుగు వర్గాలైన, ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఇ.బి.సి. లకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కుగా పరిగణించి స్వాతంత్ర్యము వచ్చిన తరువాత, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, అన్ని ప్రభుత్వాలు ఈ బీద వారిని ఆదుకోడానికి అనేక రకాలైన నిధులను సమకూరుస్తూ ఉంటే, గాదెలను పందికొక్కులు మేసినట్లుగా సంపూర్ణముగా కొంత మంది డబ్బుని స్వాహా చేయడం క్షమించరాని నేరం. బీద వారికి ఇవ్వాల్సిన డబ్బుని తిన్న వారు ఎంతటి వారైనా కఠినముగా శిక్షించాల్సిన అవసరం ఉంది.

మ. 12.50

నేను కూడా గతంలో ఈ శాసన సభ ద్వారా ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది . పేద ప్రజల కోసం డిమాండు చేసి ప్రభుత్వాన్ని అడిగి స్కాలర్‌షిప్స్ మంజూరు చేయించుకుంటూ ఉంటే , ఈ విధమైన మోసం, దగా, దోచుకోవడం వంటి చర్యలు జరిగినట్లు తెలిసి నేను చాలా దిగ్భ్రాంతిని పొందాను. ఈ నాడు ఈ స్కాం బయటకు రాగానే గౌరవ మంత్రి గారు చాలా తీవ్రంగా స్పందించారు. వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. అటువంటి చర్యలు బాగానే జరుగుతున్నాయి. వాటిని ఇంకా స్పీడప్ చేయాలి. హైదరాబాదుకు సంబంధించి కాకుండా మొత్తం ఆంధ్ర రాష్ట్రంలో అన్ని జిల్లాలలోనూ ఇలా జరుగకుండా సమగ్రమైన విచారణ జరపాలి. ఎక్కడైనా స్కాం జరిగినట్లయితే అందుకు కారకులైన దోషులను విచారించి శిక్షించాలని కోరుతున్నాను.

ఈ నాడు సామాన్య ఉద్యోగిగా ఉన్న మోత్యా నాయక్, శంకర రావు , ఇంకా అనేక మంది ఉద్యోగులు కోట్లాది రూపాయల ఆస్తులను కూడబెట్టుకుని హైదరాబాద్ వంటి నగరాలలో విలాసవంతమైన జీవనం గడుపుతున్నారు. పారదర్శకత్వం,

హైటెక్ ప్రభుత్వం అనే ముఖ్యమంత్రి గారు ఇలా జరుగుకుండా ముందుగానే తగు సమీక్ష చేసినట్లయితే ఈ నాడు ఈ స్కాం జరిగే పరిస్థితులు వచ్చేవి కాదు. ఈ రోజు ఈ స్కాం ఒక్కటే వెలుగులోకి వచ్చింది . గానీ అనేక డిపార్ట్‌మెంట్స్‌లో ఇటువంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఎప్పటికప్పుడు ప్రభుత్వం ఈ విధమైన స్కామ్‌లు జరుగకుండా కంట్రోలు చేయాలి.

బోగస్ కాలేజీలను క్రియేట్ చేసి డబ్బులు తీసుకున్నారు. కాలేజీలు ఉన్న చోట్ల కూడా మోసాలు చేశారు. ఈ విషయాలను తమరు ఆలోచించాలి . ఏదో ఊరికే ప్రభుత్వాన్ని నిందించడం కాదు. ముందుగా ఇది ఎక్కడ మొదలైనదీ, ఏ విధంగా మొదలైనదీ , ఎలా జరిగినదీ , అందుకు కారణమైన శక్తులు , వ్యక్తులు ఎవరు అన్నది గుర్తించాలి. నిజానికి ఇది ఈనాటిది కాదు ఎన్నో సంవత్సరాలుగా , ఎన్నో విధాలుగా ఇలా జరుగుతున్నదని స్పష్టంగా తెలుస్తున్నది.

ఈ రోజు ఒక పేపర్లో రూ. 30 కోట్లు, మరో పేపర్లో రూ. 50 కోట్లు , ఇంకో పేపర్లో రూ. 80 కోట్లు అనీ స్కామ్‌ను గురించి వచ్చింది. ఈ విధంగా వచ్చిందంటే ఇది చాలా కాలంగా జరుగుతున్నదని తెలుస్తూనే ఉంది. కనుక తప్పకుండా ప్రభుత్వం దానిపై తగు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాన్ని కోరేది , గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి లెక్కలను ఆడిట్ చేయాలి. విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలి . స్కాలర్‌షిప్స్‌కు సంబంధించిన, ఇతర విషయాలకు సంబంధించి తప్పకుండా చర్యలు తీసుకోవాలి. దానికోసం ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేస్తారా? లేక కమిషన్‌ను వేస్తారా? హౌస్ కమిటీని వేస్తారా?

సమాజంలోని పేద వర్గాలకు ఇవ్వబడుతున్న స్కీమ్స్‌పై క్లియర్‌గా ఉండాలని ముఖ్యమంత్రి గారు ఆశించింది తప్పకుండా నెరవేరే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. మోసానికి పాల్పడిన వ్యక్తులను, శక్తులను వదలకుండా తగు విధంగా శిక్షించినట్లయితే , వారి ఆస్తులను జప్తు చేసినట్లయితే భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు ఎవరూ పాల్పడరు. కనుక నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి. క్రిమినల్ కేసులను పెట్టి బీదవారికి జరిగిన అన్యాయాన్ని ఎదుర్కోవాలనీ, రాబోయే తరాల వారికి మంచి చేసే విధంగా చేయమని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

బోగస్ కాలేజీల పేరిట స్కాలర్‌షిప్స్‌ను డ్రా చేశారు. అటువంటి అధికారులకు తగు శిక్షపడే విధంగా చర్యలను వేగవంతం చేయాలని , సమాజంలోని పేదలకు న్యాయం చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా ఈ ప్రభుత్వ హయాంలో సమాజంలో మంచి ఫలితాలు వచ్చాయి. చాలా చక్కగా చేస్తున్నది అనే పేరు రావాలంటే , స్కామ్స్‌కు సంబంధించి డ్రాగాన్ చేయవద్దు. స్కామ్‌కు పాల్పడినవారిని ఎవరినీ వదిలే సమస్యే లేదని చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హౌస్ కమిటీని గానీ, స్పెషల్ కోర్ట్‌ను గానీ , లేక స్పెషల్ సెల్‌ను గానీ వేసి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. పాపారావు :- అధ్యక్షా, మన బడ్జెట్‌లో అత్యధిక శాతం సాంఘిక సంక్షేమం కోసం కేటాయిస్తూ , పేద బలహీన వర్గాల పిల్లల అభ్యున్నతికి , వారి చదువులు, ట్యూషన్ ఫీజుల కోసం ప్రభుత్వం బడ్జెట్ నిధులు విడుదల చేస్తూ స్వర్ణాంధ్ర వైపు పయనిస్తోందని ఊహిస్తే , ఈ రోజు ఈ విధంగా స్కామ్ బయటపడటం విచారకరం . హైదరాబాదులో రూ. 50 కోట్ల స్కామ్ బయటకు రావడం జరిగింది. ఇది ఇంతటితో పరిమితం కాకుండా మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో అన్ని జిల్లాలలో ఉండవచ్చు. స్కాలర్‌షిప్స్, ట్యూషన్ ఫీజులే కాదు , సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్స్‌లో పిల్లలకు పెట్టే భోజనం, వారికి కప్పుకునేందుకు ఇచ్చే దుప్పట్లు, సబ్బులు, ఇతర సదుపాయాలు, వసతులు కల్పించడంలో కూడా ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయి. ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లు , ఇతర కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ అనేక సార్లు ముఖ్యమంత్రి గారు పారదర్శక ప్రభుత్వం అని , హైటెక్ ప్రభుత్వమనీ చెబుతూ ఉంటారు.

అయినప్పటికీ ఈ విధంగా జరగడం ఈ ప్రభుత్వం యొక్క అసమర్థతగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే దాదాపు లక్ష లేక రెండు లక్షల ఓటర్లతో ఎన్నుకోబడిన శాసన సభ్యులు, మంత్రులుగా నియమించబడిన మంత్రివర్యులు కూడా తమకు ఏలాంటి స్వంత నిర్ణయం తీసుకునే అధికారం లేదని చెప్పడం ఈ రోజు మనం వార్తా పత్రికలలో చూస్తున్నాము.

ఒక మంత్రి గారు మాట్లాడుతూ తనకు ఒక ఛాంబర్, అటెండరు, ఒక వెహికల్ తప్ప ఎటువంటి నిర్ణయాధికారాలు లేవని చెప్పడం వాస్తవంగా జరుగుతున్నదేనని తెలియజేస్తున్నాను. ఎందుకంటే బయట లాబీలోనూ, ఆఫీసులోనూ, సెక్రటేరియట్‌లోనూ ఎక్కడయినా ప్రస్తుత ప్రజా ప్రతినిధులకు ఈ విధమైన గౌరవం ఈ ప్రభుత్వంలో ఉంది.

మ.1.00

ప్రజాప్రతినిధులకు అధికారాలు ఇవ్వకుండా వారిని భాగస్వామ్యం చేయకుండా అధికారులకు అనేక అధికారాలు ఇవ్వడంవల్లనే ఇలాంటి స్కామ్‌లు జరగడానికి అవకాశం ఉంది. ఇలాంటి స్కామ్‌లు జరగకుండా ఉండే విధంగా వీటిని పర్యవేక్షణ చేయడానికి స్థానిక శాసన సభ్యునికి, జడ్‌పిటిసి, మండల అధ్యక్షునికి, మున్సిపల్ కౌన్సిలర్, అవకాశం కల్పించి చెక్‌అప్ పెడితే అవకతవకలు జరిగే పరిస్థితి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు ఎలాంటి భాగస్వామ్యం లేకుండా అధికారులకు విపరీతమైన అధికారాలు ఇవ్వడం, జిల్లా కలెక్టర్లుకు మోయలేని భారం పెట్టి, అనేక పనులతో సతమతంఅవుతూ వీటిని సరిగా చెక్‌అప్ లేకపోవడంవల్లనే ఇవి జరుగుతున్నాయి. నేను ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమంటే కనీసం ఇప్పటికైనా ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు వీటి అన్నిటిని చెక్‌చేయడానికి వాళ్లను భాగస్వామ్యులను చేయండి. మా నియోజకవర్గంలో ఎవరికైన ఒల్డేజి పెన్షన్ , రేషన్ కార్డు కావాలన్నా పిటీషన్ ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకొనివస్తే ఇది నిజమా?అబద్ధమా?అని ఎంఆర్‌ఒ, ఆర్.ఐ., గ్రామాధికారి ద్వారా కౌంటర్ చెక్‌చేసే పరిస్థితిలో ఉన్నారు. ఈ స్కామ్ జరుగుతా వుంటే అధికారులు ఏ విధంగా వ్యవహరిస్తున్నారో అనేది దీనిని బట్టే తేటతెల్లం అవుతుంది. మాజి మంత్రిని అడ్డుకొనే అధికారుల లాబి స్కాలర్‌షిప్ స్కామ్‌లో మరొక మలుపు. సాంఘిక సంక్షేమ శాఖకు కొత్తగా వచ్చిన మంత్రి గారు ఈ శాఖలో జరిగే అవకతవకలు బయటపెట్టడానికి ఎన్ని ప్రయివేటు కళాశాలలు సిటీలో ఉన్నాయి, ఎక్కడెక్కడ ఉన్నాయి అవి అన్నీ వివరణ సమర్పించమని అధికారులను కోరితే ఇప్పటికి కూడా వాళ్లు అడ్డుకొని సమాచారం మంత్రిగారికి రాలేదు. ఈ ప్రభుత్వం యొక్క పనితీరు, మంత్రులకు ఉన్న అధికారం ఏపాటిదో దీనిని బట్టే తెలుస్తోంది. ఇప్పుడు డిజిపిగా ఉన్న రాములుగారు ఎసిబి డైరక్టరుగా ఉన్నప్పుడు 39 ఐఎఎస్ అధికారులపై కేసులు రిజిష్టరు చేయడానికి ముఖ్యమంత్రిగారిని పర్మిషన్ అడిగితే ఇప్పటికి కూడా పర్మిషన్ ఇవ్వకపోవడంవల్లనే అధికారులు చెలరేగిపోయి వాళ్ళు అనుకున్న ఆట, పాడింది పాట అనే రూపకంగా ఈ ప్రభుత్వంయొక్క పరిస్థితి నడుస్తుంది. ఎంతో కష్టపడి రైతులు, పేదవాళ్లు కట్టిన డబ్బును ఈ విధంగా కొంతమందికే పరిమితమైన వీళ్లు కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేసుకుంటూ బినామీ ఆస్థులు ఏర్పాటు చేసుకుంటున్నారు. జ్యూబిలి హిల్సు, బంజార హిల్సులో అనేక అంతస్థులు భవనాలు కడతావుంటే ఇన్‌కంమ్ ట్యాక్సీ వాళ్లు , మున్సిపల్ కార్పొరేషన్ వాళ్లు ఏమి చేస్తున్నారు. వీళ్లకి ఈ ఇన్‌కంమ్ ఎక్కడ నుంచి వస్తావున్నది చెకింగ్ అనేది లేకపోవడంవల్లనే ఇవి అన్నీ జరుగుతున్నాయి. ట్యూషన్ ఫీజ్ స్కామ్‌లో ఉన్నతాధికారి సూత్రధారి అని ప్రెస్‌లో వచ్చింది. తరువాత అతనికి మళ్లీ ప్రమోషన్ ఇచ్చి 6 సంవత్సరాల నుంచి ఒకే ప్లేస్‌లో ఉంచడంవల్లే ఈ విధంగా అధికారులు చెలరేగిపోయారు. ప్రభుత్వ సొమ్ము ఇష్టారాజ్యంగా వినియోగించుకుంటూ , వాళ్లయొక్క పలుకుబడిని ఉపయోగించుకుంటూ ప్రభుత్వానికి ప్యారలల్ ప్రభుత్వంగా వాళ్లు తయారు అయినారని అనిపిస్తావుంది. ముఖ్యమంత్రిగారికి నిజంగా చిత్తశుద్ధి వుంటే ఇలాంటి స్కామ్‌లు ఇకముందు జరగకుండా ప్రభుత్వం చర్య తీసుకుంటే ప్రజలకు సందేహం పోతుంది. దీనికి సభా సంఘాన్నివేసి ప్రతిపక్షపార్టీకి చెందిన శాసన సభ్యుడను చెర్మన్‌గా వేయాలని కోరుతున్నాను. శాసన సభ్యునికి ఆ నియోజకవర్గ పరిధిలో ఉన్న కాలేజిల లిస్టు పంపిస్తే విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ చెక్ చేయడానికి అవకాశం ఉంటుంది. విద్యార్థులకు బ్యాంకు ద్వారా స్కాలర్‌షిప్పు పేమెంటు చేయాలంటే బ్యాంకర్సు

వెయ్యి రూపాయలు డిపాజిట్ చేయాలని అడుగుతున్నారు. కరీంనగర్ జిల్లాలో కలెక్టరు బ్యాంకర్సు సమావేశం ఏర్పాటు చేసినపుడు ఈ విషయం బ్యాంకర్సు దృష్టికి తీసుకురావడం జరిగింది. బ్యాంకర్సు కేవలం వంద రూపాయలు డిపాజిట్ చేస్తే వాళ్లయొక్క స్కాలర్‌షిప్పు ను డిపాజిట్ ఎకౌంటులో వేసుకొనే విధంగా చర్య తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ పరంగా కూడా అలాంటి నిర్ణయం తీసుకొని బ్యాంకర్సుకు ఈ విషయం తెలియచేయాలని ఈ సందర్భంగా తెలియచేస్తు ఈ అవకాశం ఇచ్చినందకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, కాలజీలలోని విద్యార్థులకు స్కాలర్‌షిప్పు అని చెప్పి అటువంటి పరిస్థితులలో ఈ కుంభకోణం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు వారిని అడుగుతున్నాను. అసలు కాలేజిలు మంజూరు కావడానికి కావలసినటువంటి రిపోర్ట్సు ఏమిటి? అసలు కాలేజి వుందా? లేదా అని చెప్పి తనిఖీ చేయవలసిన అధికారులు ఎవ్వరు? అసలు వాస్తవంగా కాలేజీ కావాలనే వాళ్లకు సంవత్సరాల తరబడి కావడం లేదు. వీరికేమో కాలేజి లేకున్నా కాలేజి వస్తుంది, ఏ అధికారి దీనిని సర్టిఫై చేయడం వల్ల కాలేజి ఉంటుంది. అందుకని కాలేజి లేని దానికి స్కాలర్‌షిప్ వచ్చింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, వారు కొంత స్టడీ కూడా చేసినట్లు లేదు, దానివల్లనే వీరు ఈ విధంగా మాట్లాడుతున్నారు. మంత్రిగారు ఎక్స్ ప్లయిన్ చేసిన తరువాత దానిపైన చర్చలో సొల్యూషన్సు వస్తాయి. రాబోయే రోజుల్లో సిస్టమ్‌కి ఇంప్రూవ్‌మెంటుకు అవకశాం ఉంటుంది. వాస్తవంగా ఈ స్కామ్ వచ్చిన వెంటనే ముఖ్యమంత్రిగా నేను, మంత్రిగారు రెవ్యూ చేశాము. చాలా డిసిషన్సు తీసుకున్నాము. డిసిషన్ తీసుకున్నప్పటికి టైమ్ టు టైమ్ రెవ్యూ చేస్తున్నాము. మా పార్టీ సభ్యుడే ఇప్పుడు రైజ్ చేశారు, ఒకసారి మినిస్టర్‌గారిని ఎక్స్‌ప్లయిన్ చేయనీయండి, వివరాలు విని దాని పైన చర్య తీసుకుందాము. పాపారావుగారు సక్సెస్‌పులుగా మీ జడ్‌పిటిసి గానే కంటెస్టు చేశాడు, తిరిగి మీరు మా మీదే బురద చల్లివేస్తున్నారు. బి.జె.పి. వాళ్లు ఎట్లా మాట్లాడినారు. ఎవరు ఏ అద్దాలు పెట్టుకొని చూస్తే ఆ కలరే కనిపిస్తుంది. దయచేసి దీనిని కూడా రాజకీయం చేయవద్దు అండీ. మేమే ఇన్షియేట్ తీసుకొని చేశాము. మీరు పేపర్లు కూడా రిఫర్ చేస్తున్నారు. పేపర్లో రాసిన వార్తలు అన్నీ కరెక్టు అయితే దానికీ చాలా ఉన్నాయి. కొన్ని పేపర్లు అదేపనిగా పెట్టుకొని రాస్తున్నారు, వారు ఆనంద పడితే చాలా సంతోషం . అది కనీసం వారికి ఆనందం కల్గిస్తావుంది. నేను మాట్లాడను కాని మంత్రిగారు ఎక్స్‌ప్లయిన్ చేసిన తరువాత వాస్తవాలు తెలుసుకొని దానిపైన డిస్‌కస్ చేస్తే కొంత సొల్యూషన్ వస్తుంది.

డా.ఎం .వి.మైసూరారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబితే మీకు డౌట్సు వుంటే మళ్లీ చర్చ ఫలవంతంగా వుంటుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు రెవ్యూ చేసి 16 కోట్ల రూపాయలకు 40 కోట్లరూపాయల ఆస్థులు సీజ్ చేశారు. మంత్రిగారు సమాధానం చెప్పే ముందర మోత్యానాయక్‌తో ముఖ్యమంత్రిగారు దిగిన ఫోటో, ఎం .పి. గారితో దిగిన ఫోటో, హోం మంత్రి దేవేందర్‌గౌడ్‌తో దిగిన ఫోటో పత్రికల్లో వచ్చాయి. దీనికి సమాధానం చెప్పమనండి.

(పేపరును ప్రదర్శించారు)

మ.1.10

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: సర్, తమరు అనుమతిస్తే ఒక అయిదు నిమిషాల్లో అన్ని విషయాలు తెలియచేస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అతను నాతో ఫోటో తీయించుకుంటే చాలా సంతోషపడ్డారు. మీ జైపాల్‌రెడ్డి గారితో ఇంకా పెద్ద ఫోటో దిగారు, లామినేషన్ చేయించిన ఫోటో అది. ఎంతసేపైనా బురద ఎట్లా చల్లాలి అనేదే ఆలోచిస్తున్నారు తప్ప

సమస్య పరిష్కారం కోసం, న్యాయంచేయటం కోసం ఆలోచించటంలేదు. జైపాల్‌గారితో దిగిన ఫోటో కావాలంటే ఇప్పుడే చూపిస్తాను.

( శ్రీ సయ్యద్ యూసఫ్ అలీ సభలో ఫోటో ప్రదర్శించారు)

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. సభలో లేని వ్యక్తులమీద ఆరోపణలు చేశారు. మోత్యానాయక్‌గారు వార్డెన్. ఒక వార్డెన్‌గా ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రిగారితో ఫోటో దిగింది లెఖ్ఖా లేక అధికారంలో కూడా లేని ఒక ఎమ్.పి.గారితో దిగింది లెఖ్ఖా? అధికారంలో ఉంది మీరు. ఆయన ఏవిధంగా అడ్డుపడ్డారు?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: గౌరవసభ్యులు ఫోటోగురించి మాట్లాడుతూ ఒక న్యూస్‌పేపర్లో వచ్చిన వార్తగురించి చెప్పారు. అధ్యక్షా, ఫోటోలన్నీ రాంగ్ అని మేము చెప్పటంలేదు. అతను నాతో ఉన్నట్లు ఒక ఫోటో చూపించారు, that I want to clarify. నేషనల్ ఎస్.సి., ఎస్.టి. కమిషన్ ఛైర్మన్, కర్ణాటక మంత్రిగారు మన రాష్ట్రానికి వచ్చినప్పుడు ఒక సమావేశం ఏర్పాటుచేశారు. బంజారా మిత్రులు తమకు సమస్యలు ఉన్నాయని అప్పుడు నన్ను కూడా ఆ సమావేశానికి ఇన్‌వైట్ చేశారు. నేషనల్ ఎస్.సి., ఎస్.టి. కమిషన్ ఛైర్మన్, కర్ణాటక మంత్రిగారు కూడా ఆ సమావేశానికి వస్తున్నారని తెలిసి నేను కూడా హాజరయ్యాను. ఆ సమయంలో అతను నా ప్రక్కన కూర్చుని ఒక ఫోటో దిగారు. I must clarify this. సిస్టమ్‌లోని డిఫెక్ట్స్ గురించి ఇప్పుడు మనం కళ్లు తెరిచి మాట్లాడుకుంటున్నాము. ఈ చర్చను మా పార్టీ తరపున మేమే పెట్టాము. సిస్టమ్‌లోని డిఫెక్ట్స్ కారణంగా ఈవిధంగా స్కామ్స్ జరుగుతున్నాయని చెబుతున్నాము. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా చెప్పిందేమంటే దీనిని పొలిటికల్‌గా చూడకుండా డిఫెక్టివ్ సిస్టమ్‌వల్ల ఎంతటి క్రైసిస్ క్రియేట్ చేసినదో గమనించాలన్నారు. అందుకు దీనిని ఒక ఎగ్జాంపుల్‌గా చెప్పదలచాము. ఈ సిస్టమ్‌ను ఇంకా ఏవిధంగా స్ట్రెంగ్థెన్ చేయాలనేదానిపై పాజిటివ్‌గా ఒక కన్‌స్ట్రక్టివ్ డిబేట్ జరుగుతుందని, ఫలితాలు వస్తాయని ఆశించాము. ఈవిధంగా రాజకీయం చేస్తూ ఎదుటివారిపై బురదచల్లటం సరికాదు. ఎంతోమందితో ఎన్నో రకాలైన ఫోటోలు ఉంటాయి. పబ్లిక్ లైఫ్‌లో ప్రతిరోజు వందలాదిమందితో ఫోటోలు దిగుతుంటాము. వారితో ఎందుకు ఫోటోలు దిగారు, ముందు దీనికి సమాధానం చెప్పాలని పట్టుపడితే సమస్య ప్రక్కకు పోతుంది, బురదచల్లే కార్యక్రమం చర్చకు వస్తుంది. ఆవిధమైన చర్చ చేయకపోవటం మంచిది. మైసూరారెడ్డిగారూ, ఫోటోల్లో మీరు ఉండవచ్చు లేకపోతే ముఖ్యమంత్రిగారు ఉండవచ్చు. పబ్లిక్ లైఫ్‌లో రకరకాలైన వ్యక్తులతో ఫోటోలు దిగుతూంటాము. దానిని ఇక్కడ హైలైట్ చేసి అసలు విషయాన్ని ప్రక్కనపెట్టటం బాగుండదు.

SRI P.ASHOKGAJAPATHI RAJU: I would like to mention the procedure being adopted with regard to the matters posted under Rule 304. Initially, in the matters posted under Rule 304, first the concerned Minister used to explain. Then the Members used to debate. After that, the Minister used to give replies. This was the old procedure. In order to save time, we evolved a system wherein first Members used to initiate discussion and lateron, the Ministers were giving replies. Even by adopting this system, we could not make much headway. Today, the Hon'ble Speaker interacted with all of us and her instructions were that from Monday onwards, in the matters posted under Rule 304, first the Member who moves the Motion on 304 would speak on the subject. Then the concerned Minister would give reply and each party will be getting chance to seek for single clarification. This decision was taken to complete the matters posted under Rule 304. Even if we want to go back to the earlier practice wherein the Minister would first speak also, we can go ahead. We can do it.

CHAIRMAN: Let the Hon'ble Speaker decide.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: నా పేరు చెప్పారు. నేను అడిగేది సొల్యూషన్. స్పీకర్ సర్, దయచేసి ఒక్కమారు ఓపికగా వినండి. మంత్రులు, ముఖ్యమంత్రివద్ద వార్డెన్‌గా ఉన్న వ్యక్తి వచ్చి ఫోటోలు దిగవచ్చు. దానిని ఆసరాగా తీసుకుని ఇటువంటి స్కామ్స్ చేసే విధానానికి అడ్డుకట్ట వేయాలి. దానిపైన కూడా చర్చ జరగాలి. ఒక వార్డెన్ వచ్చి ఎందుకు ఫోటోలు దిగాడంటే దానికి సమాధానం చెప్పకుండా ఏవేవో మాట్లాడితే ఎట్లా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మైసూరారెడ్డిగారినే సమాధానం చెప్పమనండి. ఫోటోలు దిగవద్దని అంటున్నారు. ఆల్ ఎమ్.ఎల్.ఎ.లు, మినిస్టర్స్, ముఖ్యమంత్రులు ఎవరూ ఎవరితో ఫోటోలు దిగవద్దా? బ్యాన్ చేద్దామా?

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: సొల్యూషన్ అడిగారు కదా సర్, చెప్పాలి కదా? శాసనసభ్యులు వేరు, ఎమ్.పి.లు వేరు. వారికి తెలిసినా, తెలియకపోయినా అవసరం లేదు. కాని ఇక్కడ ఫోటోల్లో కనపడుతున్న వ్యక్తులు రాష్ట్రానికి ముఖ్యమంత్రి మరియు హోంమంత్రి. వారికి కావలసిన ఇంట లిజెన్స్, కనుక్కునే అధికార యంత్రాంగం ఉన్నది. ఈవిధంగా జరగటంవలన దుర్వినియోగం అవుతున్నది కదా? ఇది కాదంటే ఎట్లా? మంత్రిగారికి, హోంమంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి ఉన్న వనరులు వేరు ఎమ్.పి.లకు ఉన్న వనరులు వేరు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మైసూరారెడ్డిగారు చెప్పిన ట్లు నేనుగాని, హోంమినిస్టర్‌గాని మావద్దకు వచ్చినవారి వివరాలు కనుక్కోవాలంటే ఇంకో డిపార్ట్‌మెంట్ క్రియేట్ చేయాలి. ఇక్కడ మాట్లాడుకోవలసినది అది కాదు. దయచేసి సబ్జక్టను డైవర్ట్ చేయకుండా దీనిపైన సజషన్స్ ఇవ్వాలి. ఇది మరలా పునరావృతం కాకుండా పకడ్బందీగా ఏవిధంగానైతే చర్యలు తీసుకోగలమో చెప్పాలి. లేదంటే అసలు చేసినవారు ఎస్కేప్ అవుతారు. నరసింహయ్యగారూ, మీరు కూడా పట్టింపులకు పోకుండా మినిస్టర్‌గారిని ముందు ఎక్స్‌ప్లెయిన్ చేయమనండి. ఎక్స్‌ప్లెయిన్ చేసిన తరువాత ఫస్ట్ మీరే అడగండి, మీకు సమాధానం ఇస్తాము.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, మంత్రిగారిపైన బురదచల్లే ఆలోచన నాకు లేదు. స్కాలర్‌షిప్స్ మంజూరుచేసేప్పుడు ఆయా స్కూల్స్‌కు సంబంధించిన హెడ్‌మాస్టర్స్‌ను కమిటీకి సంబంధించిన వారితో లింకప్ చేసి తదనంతరం మంజూరుచేసినట్లయితే బాగుంటుంది. హైస్కూల్స్ హెడ్‌మాస్టర్స్‌తో ఒకటికి రెండుసార్లు చూడాలి. మీరు ఆ రకమైన చర్య తీసుకోలేదు. ప్రభుత్వంపై బురద చల్లటం లేదు, ఉన్న లొసుగులను చెబుతున్నాను. గత సంవత్సరం మంచిగానే ఉన్నది. అంతకుముందు సంవత్సరం బి.సి., ఎస్.సి.లకు సంబంధించిన స్కాలర్‌షిప్స్ అర్హులైన వారికి రాకుండా పోయాయి. ఇక్కడి ఇన్‌ఫ్లుయెన్స్ తీసుకుని బయటపడటానికి ప్రయత్నించారు. ఎవరైతే శాంక్షనింగ్ అథారిటీ ఉన్నదో ఆ శాంక్షనింగ్ అథారిటీకి ఈ ప్రొసీడింగ్స్ ముందే పోతున్నాయి. స్టేట్ వైడ్‌గా ఉన్న స్ట్రెంగ్త్ ఎంత, అసలు ఉన్న స్కాలర్‌షిప్స్ ఎన్ని, అవి ఏయే మెంబర్స్‌కు వెళుతున్నాయనేది వెరిఫై చేయకుండా శాంక్షన్ చేస్తున్నారనేది నాకున్న అభిప్రాయం. నేను స్టడీ చేయకుండా చెప్పటంలేదు. ఇంటర్మీడియేట్ కాలేజెస్ లేవనేది పత్రికల్లో వచ్చింది. మంత్రిగారినే నేను పర్సనల్‌గా అడిగాను, వారే చెప్పారు.

మ.1.20

అధ్యక్షా, నేను చెప్పేదేమంటే ఈ స్కాలర్‌షిప్స్ మంజూరు విషయంలో సరైన స్ట్రేటజీ ఎవాల్వ్ చేయలేదు. సరైన ప్రణాళిక తయారు చేయలేదు కాబట్టి ఇటువంటి విషయాలలో దొంగలు ఎస్కేప్ అయ్యారు. ఈ స్కాలర్‌షిప్స్‌ను విద్యార్థులకే పర్సనల్‌గా చెక్స్ ఇచ్చే ఏర్పాటు చేయాలని కూడా కొంతమంది చెప్పారు. కాని దాని వల్ల కూడా సమస్యలు వస్తాయి. అందుకే ఎంఆర్ఓ ద్వారా కౌంటర్ చెక్ చేయిస్తే కొంతవరకు అక్రమాలను అరికట్టడానికి అవకాశం వుంది. ఈ విషయం గురించి మా జిల్లా కలెక్టర్‌కు

చెప్పాం . మాజిల్లాలో ఎంఆర్ఓల కౌంటర్ చెక్ ద్వారా ఇప్పించడం వల్ల అవి సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఇంకొక విషయం ముఖ్యమంత్రిగారు ఆలోచించవలసిన అవసరం వుంది. గతంలో కూడా ఎస్సి విద్యార్థుల స్కాలర్‌షిప్స్‌కు సంబంధించిన డబ్బు దుర్వినియోగం జరిగినపుడు అప్పుడు డిఐజి గా వున్న ఇప్పటి డిజిపి గారు కాంకరెంట్‌గా వ్యవహరించి ఛార్జ్‌షీట్ కూడా ఫైల్ చేశారు. అప్పటి మహిళా ఐఎఎస్ అధికారి రంజీవ్ రంజన్ ఆచార్య ఆధ్వర్యంలో సుమారు 98 లక్షల రూపాయల దుర్వినియోగం జరిగినప్పటికీ, అప్పటి మినిస్టర్‌గారికి కనీసం ఆమెను వివరణ అడిగే పరిస్థితి కూడా లేకపోయింది. దీనికి కారణం లాంగ్ స్టాండింగ్ వలన వాళ్లు అక్కడ పాతుకుపోతున్నారు. అందుకే అధికారులను ఒక పోస్టులో మూడేళ్లకు మించి కొనసాగించరాదని కోరుతున్నాను. మరి మనకెందుకు ఐదేళ్లకొకసారి ఎన్నికల పరీక్షకు నిలబడుతున్నాం? మన పరిస్థితిని బట్టే ప్రజలు ఓట్లు వేస్తారు.

ఇక ఫోటోల సంగతి మాట్లాడారు. ఈ తప్పుడు పనులు చేసే వాళ్లు కొంతమంది పలుకుబడి గల పెద్దలతో ఫోటోలు దిగి వాటికి కలరింగ్ ఇచ్చి తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తుంటారు. ఈమధ్య వండర్ వరల్డ్, వండర్ గ్యాస్‌కు సంబంధించిన విషయాలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఇలాంటి వాళ్లు పెద్ద వాళ్ల ఫోటోలను, వాళ్ల పేర్లనుపయోగించుకుని తమ పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నిస్తారు. ఇలాంటివి బయట పడనంత వరకూ వారి కార్యకలాపాలు నిరాటంకంగా కొనిసాగిస్తారు. ఇలాంటి వారు దొరికితేనే దొంగలు. ఇప్పుడు ఈ స్కాలర్‌షిప్స్‌కు సంబంధించిన స్కాము కూడా అటువంటిదే. ప్రత్యేకించి సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో బాగా జరిగేది. మెస్ ఛార్జీలను బోగస్ పేర్లతో క్లెయిమ్ చేసుకుని భోం చేసిన విషయం మనకందరికీ తెలుసు . ఇలాంటి వాటిని అరికట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. ముఖ్యంగా ఇలాంటివన్నీ జరగడానికి కారణం అధికారులు లాబీగా తయారు కావడం . దీనికి ఉదాహరణగా సూర్యాపేటలో భద్రాద్రి అనే వార్డెన్ చిట్టీల వ్యాపారం నడుపుతున్నందుకు సస్పెండ్ అయ్యాడు. చిట్టీల వ్యాపారంలో భాగంగా తన కౌంటర్‌లో పెద్ద మొత్తంలో ప్రాంసరీ నోట్లను మెయిన్‌టెయిన్ చేసే వాడు. అతన్ని ఈ విషయంపై సస్పెక్ట్ చేస్తూ సస్పెండ్ చేసినా చట్టంలోని లొసుగుల వల్ల అతను తిరిగి సర్వీసులో కొనసాగుతున్నాడు. తప్పుడు పనులు చేసే వారిని ఇలాంటి అధికారులు ఎప్పటికపుడు వెనకేసుకరావడం వల్లనే ఇలాంటివి కొనసాగుతున్నాయి.ఇలాంటి వాటిని అరికట్టడంలో వైకేరియస్ లయబిలిటీ వుంటుంది.

అధ్యక్షా, ఈ జూనియర్ కాలేజీలనేవి ఎక్కడో లేవు. ఎంఎల్ఏ ల పరిధిలోనే వున్నాయి. కాబట్టి ఈ స్కాలర్‌షిప్స్ పంపిణీకి సంబంధించి కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీలలో శాసనసభ్యులను ఛైర్మన్‌లుగా కాకపోయినా కనీసం మెంబర్స్‌గా చేసినట్లయితే ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు. ఈ స్కాముకు సంబంధించి కొన్ని చోట్ల పది కోట్లని, ఇంకొక చోట పన్నెండు కోట్లని, మరొక చోట యాభై కోట్లని వచ్చింది. ఎంత జరిగినా దాన్ని కాన్ఫిస్కేట్ చేయగలిగారని చెప్పినప్పటికీ చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లుంటుంది. కాబట్టి ఇలాంటివి జరగకుండా అరికట్టడానికి ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవలసిన అవసరం వుంది. అన్నింటికీ అధికారుల పైననే ఆధారపడకుండా ఎంఎల్ఏ లను కూడా అందులో ఇన్వాల్వ్ చేయడానికి ఇబ్బందేమిటి? ఎంఎల్ఏ లను కూడా అందులో భాగస్వాములను చేయడం ద్వారా నియోజకవర్గాల వారీగా స్కాలర్‌షిప్స్ పంపిణీకి సంబంధించిన రెవ్యూ ఏర్పాటు చేయడం వల్ల ఈ దుర్వినియోగం అరికట్టబడుతుందని నా అభిప్రాయం . ఇది తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరిగిందనుకుంటే పొరపాటు. ఇంతకు ముందు నుంచి కూడా ఇది జరుగుతూనే వుంది. ఎటువంటి ఫెర్టిలైజర్స్ లేకుండానే ఒక వటవృక్షం లాగా పెరుగింది. అప్పుడు బాధ్యత అధికారిదే, ఇప్పుడు కూడా అధికారులదే బాధ్యత. కాబట్టి ఈ విషయాలను ఆలోచించాలని కోరుతున్నాను. దీనిని అరికట్టడానికి మంత్రిగారు నిర్మాణాత్మకమైన కృషి చేయలేదని నేను అనడం లేదు. వారు చేశారు. మన ప్రజాస్వామ్యం ఇంకా సజీవంగా వుంది కాబట్టి, మన అడ్మినిస్ట్రేషన్‌లోని అధికారుల మీద చర్య తీసుకున్నప్పటికీ వారు చట్టంలోని లొసుగులను ఆధారంగా చేసుకుని తప్పించుకుని బయటపడగలుగుతున్నారు. మళ్లీ యధేచ్ఛగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ఈ అధికారులు ఎవరు అధికారంలో వుంటే వారికి వంత పాడడం, కొమ్ముగాయడం జరుగుతున్నదే. మీరు (ముఖ్యమంత్రిని ఉద్దేశించి) అధికారంలోకి వచ్చే పరిస్థితి

లేదని భావించి ప్రతిపక్ష నాయకులైన రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి కాబోతున్నారని తెలుసుకుని ఆయన ప్రాపకం కోసం కొందరు అధికారులు వెంపర్లాడిన సంగతి మనకందిరికీ తెలుసిందే. కాబట్టి రాష్ట్రంలో బ్యూరోక్రసీ గతి తప్పకుండా, అవినీతి రాజ్యమేలకుండా తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. కావున ఇలాంటి స్కాంలు జరుగకుండా తీసుకోవలసిన చర్యల గురించి ఒక హౌస్ కమిటి వేయండి, అది చేసే పకడ్బందీ సూచనను అమలు పరచండని కోరుతూ, నాకు ఈ అవకాశాన్ని కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్: అధ్యక్షా, ఈ 304 నిబంధన మీద గౌరవ సభ్యులు డి. నరేంద్రకుమార్, ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి, సత్యనారాయణ, పాపారావు, నోముల నరసింహయ్య ప్రభృతులు మాట్లాడి కొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా నేను ఒక విషయం మనవి చేయాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం సమాజంలో అణగారిన వర్గాలైన దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు తదితరుల సంక్షేమం కోసం అండగా వుంటూ కోట్లాది రూపాయలు బడ్జెటులో కేటాయింపులు చేస్తూ పాటుపడుతున్నదని తెలియజేస్తున్నాను.

మ.1.30

ఈ ఆర్థిక సంవత్సరం చూస్తే దళిత వర్గాల కోసం రూ. 642కోట్లు, బి.సి. లకోసం రూ. 256కోట్లు, అదే మాదిరిగా ఎస్.టి. లకోసం రూ. 412కోట్లు మొత్తం కలిపి రూ. 1312కోట్లు ఈరోజు సంక్షేమ శాఖలలో దళితుల వర్గాల కోసం, పేద ప్రజలకు ఖర్చు చేస్తున్నామని మనవి చేస్తున్నాను. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ వర్గాల సంక్షేమం కోసం మరీ ముఖ్యంగా విద్యాపరంగా, ఆర్థికంగా వారిని పైకి తీసుకరావడమే గాకుండా ఈనాడు ఈ వర్గాలకు సామాజిక న్యాయం చేకూర్చడానికి కంకణం కట్టుకుని ఈ ప్రభుత్వం పని చేస్తోంది. ఎందుకంటే ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తోంది విద్యాపరంగా. ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించవలసిన అవసరం వుంది. గత సంవత్సరం చూస్తే, దేశంలో ఎక్కడా లేని విధంగా, ఈ రాష్ట్ర చరిత్రలోనే లేని విధంగా అపారమైన విజయాలు, రిజల్ట్స్ కూడా ఈ శాఖలో పిల్లలు సాధించడం జరిగిందని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. గతంలో ఎప్పుడూ లేదు, ఎవ్వరూ కూడా ఊహించి వుండరు. సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుకున్న పిల్లవాడు పదవ తరగతిలో స్టేట్ టాపర్‌గా నిలిచిన విషయాన్ని నేను ఈ సభలో సగర్వంగా చెబుతున్నాను. బి.సి. రెసిడెన్షియల్ స్కూల్స్, ఎస్.టి. రెసిడెన్షియల్ స్కూల్స్ గాని గణనీయమైన ప్రగతిని సాధించడమే గాకుండా అద్భుతమైన రిజల్ట్స్‌ను తెస్తూ ముందుకు పోతున్న తరుణంలో స్కాలర్‌షిప్స్ కుంభకోణం జరగడం, అది పేపర్లలో రావడం చాలా దురదృష్టం . హైదరాబాదు జిల్లాలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి 20 నాన్ ఎగ్జిస్టింగ్ కాలేజీల పేర రూ. 19.5కోట్ల నిధులు డ్రా చేశారని, నిధులు దుర్వినియోగం చేశారని పేపర్లలో వచ్చింది. గౌరవ ప్రతిపక్ష పార్టీలు చాలా వున్నాయి. వాళ్లంతా కూడా ఈరోజు చర్చ జరుగుతున్నపుడే మాట్లాడుతున్నారే తప్ప ఎవ్వరూ కూడా అప్పుడు నోరు మెదపలేదని ఈసందర్భంగా చెబుతున్నాను. పత్రికలలో చూడండి, ఈ విషయం గురించి ఎక్కడా కూడా వారు ప్రస్తావించలేదని మనవి చేస్తున్నాను.

పరిస్థితి ఈవిధంగా వున్న నేపథ్యంలో దీని పూర్వాపరాలు కూడా ఒకసారి తెలుసుకోవాలి. ఇదేదో 2002-2003 సంవత్సరంలో మాత్రమే జరిగినటువంటి విషయం కాదు. గత పది, పదిహేను సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి అవకతవకలు జరుగుతున్న సంగతి మనకందరికీ తెలుసు . ఇది గతంలో ఎలా వుండేదంటే, లేని విద్యార్థుల పేరిట, బోగస్ విద్యార్థుల పేరిట బిల్లులు సృష్టించి కుంభకోణాలకు పాల్పడేవారు. నాన్ ఎగ్జిస్టింగ్ స్టూడెంట్స్ పేర ఇంతవరకు కుంభకోణాలు చేస్తే, ఇంకా సులువైన మార్గాలను ఎన్నుకుని నాన్‌ఎగ్జిస్టింగ్ కాలేజీలను సృష్టించి వాటి పేర ఈనాడు స్కాలర్‌షిప్స్‌ను వాళ్లు డ్రా చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంగా నేను తెలియజేసేదేమంటే, మాకు ఒక సూడోనిమస్

పిటిషన్ రావడం జరిగింది. దాని మీద శాఖా పరంగా దర్యాప్తుకు ఆదేశిస్తే, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ బోర్డు రికార్డులు, పిఏఓ రికార్డులన్నింటినీ పరిశీలిస్తే నాన్ ఎగ్జిస్టింగ్ కాలేజీల పేరుతో రూ. 9.5కోట్లు అక్రమంగా డ్రా చేశారని మాకు రిపోర్టు వచ్చిన తర్వాత దాంతో ఆగకుండా దీని మాగ్నిట్యూడ్ ఎక్కువ వుండవచ్చని తదుపరి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు విషయాన్ని నివేదించడం జరిగింది. వారు దర్యాప్తు చేసి ఒక ప్రాథమిక రిపోర్టు ఇచ్చిన తర్వాత సిసిఎస్‌లో ఒక ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేసి దానికి ఒక సీనియర్ ఐపిఎస్ ఆఫీసర్‌ను పెట్టడం జరిగింది. వారు ఎంతో సమర్థవంతంగా వ్యవహరించి ఎప్పుడూ హైదరాబాదు సిటీ చరిత్రలో లేని విధంగా రికార్డు టైములో అతి తక్కువ టైములో ఈ కుంభకోణానికి సంబంధించిన కేసును ఒక లాజికల్ కన్‌క్లూజన్‌కు తీసుకొచ్చారని మనవి చేస్తున్నాను. ఈ కుంభకోణంలో 24 మంది ఎంప్లాయిస్ ఇన్వాల్వ్ అయ్యారు. ఏడుగురు పే అండ్ ఎకౌంట్స్ ఆఫీసర్స్, సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి నలుగురు, ఎస్.టి. వెల్ఫేర్‌కు సంబంధించి ముగ్గురు, బిసి వెల్ఫేర్‌కు సంబంధించి ఒకరు, జాతీయ బ్యాంకు సీనియర్ మేనేజర్స్ నలుగురు, ఇతరులు ఐదు మంది వున్నారు. 24 మందిలో 21 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. ఈసందర్భంగా నేను మనవి చేసేదేమంటే రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసుకు సంబంధించి మూడు రకాలైన చర్యలు తీసుకోవడం జరిగింది. నేరస్తులందరినీ అరెస్టు చేయడం జరిగింది. సర్వీసుల్లో వున్న 19 ఉద్యోగుల్లో ఒకరు పారిపోతే మిగతా 18 మందికి సంబంధించి శాఖాపరంగా చర్యలు తీసుకుని వారిని సస్పెండ్ చేయడం జరిగింది. ఈవిధంగా అరెస్ట్ చేయడం, సస్పెండ్ చేయడం ఒక భాగమైతే మనీ ని రికవరీ చేసే విషయంలో చాలా పకడ్బందీగా వ్యవహరించడం వల్ల రూ. 19.5కోట్ల స్కాలర్‌షిప్స్ స్కాము జరిగితే, గతంలో ఎక్కడా లేని విధంగా ఈనాడు రూ. 40కోట్ల పైచిలుకు ఆస్తులను ఐడెంటిఫై చేసి వాటిని ఎటాచ్ చేయడం జరిగింది. అంతేగాకుండా ఈనాడు వివిధ బ్యాంకు ఎకౌంట్లను స్తంభింప జేసి రూ. 2.5కోట్ల నగదును కూడా బ్యాంకుల్లో సీజ్ చేయడం జరిగింది. ఈవిధంగా ఒక స్కాముకు సంబంధించి 250 ప్రాపర్టీస్‌ను అదే మాదిరిగా వంద బ్యాంకు ఎకౌంట్సును స్తంభింప జేయడమన్నది ఈ హైదరాబాదు నగర పోలీసు చరిత్రలో ఎన్నడూ లేదు, ఎవ్వరూ ఊహించని విధంగా యాక్షన్ తీసుకోవడం జరిగింది. శాఖాపరంగా ఏవైనా లూప్‌హోల్స్ వుంటే వాటిని సరిచేయాలనే ఉద్దేశ్యంతో అటు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు గాని సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ , వెనుకబడిన తరగతుల సంకేషమ శాఖలు గాని వీటన్నింటికి ఫైనాన్స్ డిపార్టుమెంటుతో సమన్వయం ఏర్పరిచి మేము మీటింగులు నిర్వహించడమే గాకుండా, ఎప్పటికపుడు గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చే ఆదేశాలను పాటిస్తూ ఈ డిపార్టుమెంట్లను స్ట్రీమ్‌లైన్ చేసే విధంగా, స్కాలర్‌షిప్స్ శాంక్షన్, డ్రాయల్స్, డిస్‌బర్స్‌మెంట్లకు సంబంధించి ఒక యూనిఫార్మ్ ప్రొసీజర్ ఈ అకాడమిక్ ఇయర్ నుంచే అమల్లోకి వచ్చే విధంగా యాక్షన్ ప్లాన్‌ను తయారుచేసి ఒక కాంప్రహెన్సివ్ జీ.ఓ. ను జారీ చేయడం జరుగుతుంది. గతంలో వుండే దానికి భిన్నంగా ఈ డ్రాయింగ్ పవర్స్ అన్నీ కూడా డెప్యూటీ డైరెక్టర్స్‌కు, డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌కు, డిస్ట్రిక్ట్ బ్యాక్‌వర్డ్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌కు ఇవ్వడం జరిగింది. అదే మాదిరిగా విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ విషయంలో గతంలో మాదిరిగా కాకుండా చెక్ ద్వారా అందేలా చర్యలు తీసుకున్నాం . మూడు నెలలకు ఒకసారి స్కాలర్‌షిప్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నాం . స్కాలర్‌షిప్స్ మంజూరీ గాని, పంపిణీలో గాని పూర్తి పారదర్శకత వుంటుంది. బిల్స్‌ను కంప్యూటరైజ్ చేయడం , ఇంటర్‌నెట్‌లో పెట్టడం , బుక్‌లెట్స్ ప్రింట్ చేయడం జరుగుతుంది. వీటన్నింటిలో విద్యార్థుల పేరెంట్స్‌ను, ప్రజాప్రతినిధులను ఇన్వాల్వ్ చేసి, పబ్లిక్ పంక్షన్ ఏర్పాటు చేసి వారి సమక్షంలోనే ఈ చెక్కుల పంపిణీ చేయాలనే పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుని జీ.ఓ. ను త్వరలో జారీ చేయడం జరుగుతుంది. దీంతోబాటు ఈ స్కాలర్‌షిప్స్ కేసులన్నింటినీ ట్రయల్ చేయడానికి , సత్వరమే విచారణ జరిగేలా, నేరస్తులందరికీ కూడా శిక్షలు పడేలా చర్యలు తీసుకునే నిమిత్తం ప్రత్యేకంగా ఒక సెషన్స్ కోర్టును, దీని జూరీస్‌డిక్షన్ ఒక్క హైదరాబాదు వరకే గాకుండా రాష్ట్ర మొత్తానికి వుండేలా, రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. దీంతోబాటు మంచి పేరు ప్రఖ్యాతులున్న అడ్వకేటును స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పెట్టి ఎవ్వరూ కూడా శిక్ష నుంచి తప్పించుకోకుండా వుండే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మనవి చేస్తున్నాను.

మ. 1.40

ఈ కేసులో ముగ్గురు తప్పించుకొని తిరుగుతున్నారు. డి.శంకర్‌రావు, అతని బంధువులు ఈ దేశం నుండి ఇతర దేశాలకు పారిపోకుండా ఉండడానికి, ఇమ్మిగ్రేషన్ అధికారులను, ఇంటెలిజెన్సు బ్యూరో వారిని ఎలర్ట్ చేసి, కేంద్రంతో సంప్రదిస్తున్నాము. ఇది పేద ప్రజల స్థితిగతులను మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న డబ్బు. ఆ డబ్బు దుర్వినియోగం కాకుండా గౌరవసభ్యులంతా సూచనలివ్వాలని మనవి చేస్తున్నాను. దీనితో ఎవరికైనా సంబంధాలుంటే చాలా దురదృష్టకరం . ఫోటోలు ప్రస్తావన చేశారు. నేను రాజకీయాలకు అతీతంగా సూచనలు ఇస్తారని భావించాను. హోమ్ మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి సంబంధాలున్నాయని ఫోటోలు చూపిస్తూ చదివారు. నేను చెప్పదలచుకుంటే జైపాల్ రెడ్డిగారే కాకుండా, చిన్నారెడ్డిగారు, రవీంద్ర నాయక్ గారి గురించి కూడా రివీల్ చేయగలను. పాపారావుగారు మాట్లాడుతూ . . . . . .

( శ్రీ పాపారావు పేపర్‌లో ఫోటోలను ప్రదర్శించారు.)

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడుః దయచేసి అనవసరమైన ఆవేశాలకు పోయి, లేనిపోని ఆరోపణలు చేసి కేసును డైవర్ట్ చేయవద్దు. ఐ వాంట్ టు ప్లేస్ సమ్ మోర్ డీటెయిల్స్. మీకు కూడా ఒక అవగాహన వస్తుంది. ఈ కేసులో మొత్తం 20 బోగస్ కాలేజీలు క్రియేట్ చేశారు. ఆరు, ఏడు సంవత్సరాలలో రు.19.50 కోట్లు డబ్బులు డ్రా చేశారు. ఈ కేసులో బ్యాంకు వారు, పే అండ్ అకౌంట్సు వారు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్ కూడా కొల్యూడ్ అయ్యారు. నాలుగు నుండి ఐదు బ్యాంక్ అకౌంట్సు చూస్తే అర్థమౌతుంది. మామూలుగా అకౌంట్ ఓపెన్ చేయాలంటే ఇంట్రడక్షన్ ఇచ్చిన తరువాత ప్రొసిజర్ ఫాలో అయిన తరువాత బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేస్తారు. అది కూడా తీసుకోలేదు. దీనిలో నలుగురు సీనియర్ బ్యాంక్ ఆఫీసర్లు ఇన్‌వాల్వ్ అయ్యారు. వారిని అరెస్ట్ చేయడం జరిగింది. సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్ మూడు డిపార్ట్‌మెంట్సుకు సంబంధించిన డబ్బులన్నీ డ్రా చేశారు. క్లియర్‌కట్ అకౌంట్సు లేవు. బడ్జెట్‌లో లేవు. పే అండ్ అకౌంట్సుకు వెళ్లి పాస్ చేసి బ్యాంకుకు వెళ్లి వారితో కొల్యూడై డబ్బులు డ్రా చేశారు. పే అండ్ అకౌంట్సులో ఫార్మ్ నెం .103 విత్ రిగార్డ్ టు బడ్జెట్ ప్రొవిజన్స్ ఫిలప్ చేయకుండా ఖాళీగా పెట్టారు. ఆ విధంగా వారంతా ఇన్‌వాల్వ్ అయి డబ్బు డ్రా చేశారు. మోత్యా నాయక్‌కు 38 ప్రాపర్టీస్, 96 బ్యాంక్ అకౌంట్సు, శంకర్ రావుకు 64 ప్రాపర్టీస్, బ్యాంక్ అకౌంట్సు, వెంకటేశ్వరరావుకు 17 ప్రాపర్టీస్, బ్యాంక్ అకౌంట్సు, సంతోష్‌కుమార్‌కు 104 ప్రాపర్టీస్, అంజయ్యకు 9 ప్రాపర్టీస్, శాంబవికి 5 ప్రాపర్టీస్, బ్యాంక్ అకౌంట్స్ కలిపి ఆపరేట్ చేశారు. మొత్తం 250 ప్రాపర్టీస్ మోర్‌దేన్ 100 అకౌంట్సులో పెట్టి ఇవన్నీ డ్రా చేసే పరిస్థితికి వచ్చారు. సిసిఎస్ వారు, ఎసిబి వారు చాలా బాగా వర్క్ చేశారు. రు.40కోట్ల విలువ చేసే ఆస్తులను ఐడెంటిఫై చేశాము. వాటిని ఏ విధంగా అటాచ్ చేయాలో లీగల్‌గా చూస్తున్నాము. రు.2.5 కోట్లు డబ్బులను సీజ్ చేశాము. 24 మందిలో 21 మందిని అరెస్టు చేశాము. శంకర్‌రావు, అతని ఫ్యామిలీ మెంబర్స్ ఇద్దరు లేరు. వారి గురించి ఇమ్మిగ్రేషన్ వారికి చెప్పి టైటెన్ చేశాము. ఎక్కడా పర్మిషన్ లేకుండా అన్ని విధాల సేఫ్‌గార్డ్ చేస్తున్నాము. ఈకేసులో ఒకరిద్దరు కోర్టుకు వెళ్లి బెయిల్ కూడా తెచ్చుకున్నారు. కోర్టు వారికి కండిషనల్ బెయిల్ ఇచ్చింది. అందుకని ఈ కేసుకు సంబంధించి స్పెషల్ కోర్టు పెట్టి, వీరందరికీ అక్కడ ప్రాసిక్యూషన్ వచ్చేట్టు చేయాలని చూస్తున్నాము. రెండవ ప్రక్క రు.40కోట్ల ఆస్తులను అటాచ్ చేసి గవర్నమెంట్‌కు వచ్చేట్టు చేయాలని, గవర్నమెంట్ ఉద్యోగస్తులను సెక్షన్ 311 క్రింద వారిని డిస్మిస్ చేయాలని చూస్తున్నాము. 17.7.02తేదిన శంకర్‌రావు వేరే దగ్గర ఉంటే 12 సూట్‌కేసులను ఐడెంటిఫై చేయడం జరిగింది. ఇమ్మూవబుల్ ప్రాపర్టీస్ ఉన్నాయి. చిట్ ఫండ్స్‌లో ఇన్‌వెస్ట్ చేసినవి ఉన్నాయి. రు.5లక్షల క్యాష్, ఒక లాప్ టాప్ దొరికింది. స్పెషల్ ఇన్‌వెస్టిగేషన్ సెల్‌ను, సిసిఎస్‌ను పెట్టి అన్ని చర్యలు తీసుకుంటున్నాము. ఈ కేసును రాజకీయాలకు అతీతంగా లాజికల్ కంక్లూజన్ తీసుకుపోగలిగితే రేపు రాబోయే రోజులలో ఎవరికైనా భయం ఉంటుంది. ఏ మాత్రం చట్టంలో లొసుగులతో తప్పించుకోకుండా ఇంకా కొంతమంది చేసే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం డిటర్‌మైండ్‌గా ఉన్నాము. ఇప్పటికి నాలుగుసార్లు రెవ్యూ చేశాము. మినిస్టర్సందరిని కో ఆర్డినేట్ చేయమని చెప్పాము. ఇంకా ఉంటే చెప్పండి. ఇప్పటికే హౌస్

కమిటీలు చాలా వేసుకున్నాము. ఒక వేళ హౌస్ కమిటీ వేస్తే, వారొక రిపోర్టు ఇచ్చి, ఇన్వెస్టిగేషన్ రిపోర్టు ఇంకొకటి ఉండి లేని పోని ఆధారాలతో కల్ప్రిట్ తప్పించుకునే అవకాశం ఉంటుంది. నిన్న ఎలక్ట్రిసిటీకి సంబంధించి హౌస్ కమిటీ వేశాము. దానిని ఏ విధంగా లాజికల్ కంక్లూజన్‌కు తీసుకువెళ్లగలుగుతామో దయచేసి ఆలోచించి, ఆ విధంగా సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్: ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం తన అసాధారణ అధికారాలను వినియోగించి స్పెషల్ ప్రొవిజన్స్ ఇన్వోక్ చేసి క్రిమినల్ ఆర్డర్స్ 1944, 1946 ఆధారంగా ఈ ఆస్తులను అటాచ్ చేయడానికి చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. నిందితులెవ్వరినీ విడిచిపెట్టేది లేదు. ఈ రోజు ఎంక్వైరీ వేశారు. రిపోర్టు రాగానే ఆర్టికల్ 311 క్రింద ఉన్న ఎంప్లాయిస్ మీద చర్య తీసుకొని , డిస్మిస్ కాని, రిమూవల్ ఫ్రమ్ ది సర్వీస్ కాని చేయడం జరుగుతుంది. పారిపోయిన శంకర్‌రావు , అతనికి సంబంధించిన రు.25 లక్షలు, రు.40 లక్షల విలువ చేస్తే వాహనాలను సిసిఎస్ వారు జప్తు చేయడం జరిగిందనే ఇన్ఫర్మేషన్ ఇప్పుడే వచ్చింది. పేద ప్రజలకు ఉద్దేశించిన డబ్బు ప్రతి పైసా కూడా పిల్లలకు చేరే విధంగా సహకరించాలని, ట్రాన్స్‌పరెంట్ వేలో స్కాలర్‌షిప్స్ మంజూరు చేసి డిస్ట్రిబ్యూట్ చేయడానికి ప్రజాప్రతినిధులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ ఇంతటితో ముగిస్తున్నాను.

మ. 1.50

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ వీరికి సంబంధించి ఆస్తులను అటాచ్‌మెంట్ చేస్తామని చెప్పారు. కాని మంత్రిగారేమో ఎటాచ్‌మెంట్ చేసామని చెప్పారు. కొంత కాంట్రెడిక్షన్ వుంది కాబట్టి క్లారిఫై చేయాలి. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ మంజూరు చేసిన కాలేజీలు ఏవైతే వున్నాయో వాటిలో20 నాన్‌ఎగ్జిస్టింగ్ కాలేజీలు వున్నాయి. అదేవిధంగా ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ పొందుతున్న వాటిలో 30 సంస్థలను ఆల్‌రెడీ బ్లాక్‌లిస్ట్ చేయడం జరిగింది. వాటికి సంబంధించిన సమాచారం ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇక ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. ఇప్పుడు వున్న కాలేజీలకు గాని లేదా నాన్-ఎగ్జిస్టింగ్ కాలేజీలకుగాని ఇస్తున్న స్కాలర్‌షిప్‌లలో ప్రతి ఏటా ఎంత డిఫరెన్స్ వస్తోందన్న విషయం ప్రభుత్వ దృష్టికి తేవడానికి ప్రయత్నం చేస్తున్నాను. సమాజంలో ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న బడుగు, బలహీన వర్గాలకు సంబంధించి అంశం ఇది. వీరి కోసం సుమారు 1300 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నామని మంత్రిగారు చెప్పారు. అయితే దురదృష్టవశాత్తూ ఈ 1300 కోట్ల రూపాయలు బడుగు, బలహీ నర్గాలకు చెందకుండా ఎవరైతే మధ్యదళారులు తింటున్నారో వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. మేము ఇక్కడ మంత్రిగారి మీదగానీ లేక ముఖ్యమంత్రిగారి మీదగానీ వ్యక్తిగతంగా ఆరోపణలు చేయడం కాదు. ఇక్కడ ఎట్లాంటి దురదృష్టకరమైన వాతావరణం ఉందంటే ఏ విషయంలోనైనా సరే మేము చంద్రబాబుగారు అనేసరికి అక్కడినుంచి గావ్ మని అరుస్తారు. అంతే, సబ్జెక్ట్ డీవియేట్ అవుతుంది. మేము వారిగురించి మంచి చెపుతామా, చెడు చెపుతామా వినే పరిస్థితి కూడా లేదు. మేము చాలాసార్లు మంచి కూడా చెప్పాం, అది కూడా వినరు, చెడు కూడా వినరు. నేను ఇప్పుడు ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తేదలచుకొన్నాను. 1996-97 లోవిద్యార్థుల సంఖ్య 17,908 వుంటే అప్పుడు సుమారు 4.58 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. 1997-98 లో 16,830 మంది వుంటే 5.81 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. నేను స్పెసిఫిక్‌గా ఇంపార్టెంట్ పాయింట్స్ ప్రభుత్వ దృష్టికి తేవడానికి ప్రయత్నిస్తాను. నేను గవర్నమెంట్‌ను కానీ, వ్యక్తులను కానీ క్రిటిసైజ్ చేయడం కాదు. ఇన్ ది లార్జర్ ఇంట్రెస్ట్స్ ఆఫ్ ది కమ్యూనిటీ మాట్లాడతాను. ప్రతి ఏటా స్కాలర్‌షిప్‌ల క్రింద చెల్లించే మొత్తంలో ఎంత తేడా వుంటోందో చెపుతున్నాను. 1998-99 లో 17,825 మంది విద్యార్థులు వుంటే సుమారు 8.42 కోట్ల రూపాయలు. 1999-2000 సంవత్సరంలో 19 వేలు వుంటే 936 కోట్ల రూపాయలు, 2000-2001 సంవత్సరంలో 19 వేలు ఉంటే సుమారు 12, 13 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. 17 వేల మందికి 4 కోట్ల రూపాయలు ఖర్చయ్యే ఈ సాంఘిక సంక్షేమ శాఖలో ఇప్పుడు 19 వేల మందికి 13,000 కోట్ల రూపాయలు ఖర్చు అవుతోందంటే ఖర్చు ఇంత ఎందుకు ˇస్తోందనేది అధికారులు ఆలోచించారా? విద్యార్థుల

సంఖ్య సమారు రెండు వేలు పెరిగితే 8 కోట్ల రూపాయల తేడా రాదు. కోటి రూపాయలు లేదా 50 లక్షల వరకు డిఫరెన్స్ వచ్చింది అంటే వి వుడ్ హావ్ డిఫనెటిలీ ఎప్రిసియేటెడ్ ది గవర్నమెంట్.

ఇన్ని కోట్ల రూపాయలమేరక డిఫరెన్స్ వచ్చినా కూడా ఇంత డిఫరెన్స్ ఎందుకు వచ్చిందనే అవగాహన కూడా లేని పరిస్థితులలో ప్రభుత్వంగాని, ముఖ్యమంత్రిగారుగాని, మంత్రిగారుగాని స్టేట్‌మెంట్ ఇచ్చారు. దొంగలు పడ్డ ఆరు నెల్లకు ఏదో మొరిగినట్టు వారు ఏం చెప్పారంటే – ఈ స్కాం బయటపడిన తరువాత ఈ సిస్టంను కంప్యూటరైజ్ చేస్తాము, ప్రజలకు అందుబాటులో పెడతామని వారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. నాకన్నా ముందు మాట్లాడిన సభ్యులు కూడా చెప్పారు. గతంలో కూడా సంతోష్‌కుమార్ అనే వ్యక్తి మీద ఆరోపణలు వచ్చిఅతని వద్ద నుంచి 6 కోట్ల రూపాయలు ఎ.సి.బి డైరెక్టర్ సీజ్ చేసిన తరువాత, ఇన్‌కం టాక్స్ డిపార్ట్‌మెంట్‌కు ఇన్‌ఫర్మేషన్ ఇచ్చిన తరువాత ఆ వ్యక్తికి మళ్లీ ప్రమోషన్ రావడానికి కారకులు ఎవరు? అందుకు కారకులు ఎవరో మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది. అదేవిధంగా నిందితులలో శంకర్ అనే వ్యక్తి అబ్‌స్కాండింగ్‌లో ఉన్నారు.24 మంది మెంబర్స్‌లో ముగ్గురు అబ్‌స్కాండింగ్‌లో ఉన్నారని చెప్పారు. నేను అడిగేది ఈ శంకర్ అనే అతను ట్రాన్స్‌ఫర్ చేయబడ్డాడా , లేదా? అతనిని ట్రాన్స్‌ఫర్‌చేసి వుంటే మళ్లీ రిటెయిన్ చేయడానికి కారణం ఏమిటి?అతను 6 సంవత్సరాలనుంచి ఒకటే పోస్టులో కంటిన్యూ అవుతున్నారని విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌గాని, సి.సి.ఎస్.గాని చాలా కేటగారికల్‌గా, స్పెసిఫిక్‌గా రిపోర్టు ఇవ్వడం జరిగింది. అతను ఆరు సంవత్సరాలనుంచి ఒకే చోట కంటిన్యూ అవుతున్నారు, ఇంకా చాలా డిపార్ట్‌మెంట్లకు చెందిన వ్యక్తులు ఇందులో ఇన్‌వాల్వ్ అయివున్నారని చెప్పినా కూడా అనవసరంగా దీనిని మీరు మీమీద వేసుకొంటున్నారు. ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని గాని మేము క్రిటిసైజ్ చేయడంలేదు, ఇక్కడ వ్యక్తిగత ఆరోపణలకు తావు లేదు. రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి, ఎందుకంటే కోట్లాది రూపాయల డబ్బు గవర్నమెంట్ ట్రెజరీనుంచి పోతున్నది. దీనిగురించి ప్రజలకు చెప్పవలసిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై వున్నది . ఈనాడు ఏ అధికారులైతే కుమ్మక్కయి కోట్లాది రూపాయలు తింటున్నారో అలాంటి వారిమీద చర్య తీసుకోకుండా ప్రొద్దున లేవగానే మా మీద మీరు, మీమీద మేము బురద చల్లుకోవడమే సరిపోతోంది కాని ఏ వ్యక్తులైతే కుంభకోణాలకు పాల్పడుతున్నారో , ఏ వ్యక్తులైతే కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దోచుకొంటున్నారో అలాంటివారిమీద చర్యలు తీసుకోవలసిన ఈ సమయంలో ఒకరిమీద ఒకరు ఆరోపణలుచేసుకొని వారికి అవకాశం ఇస్తున్నాం . సంతోష్ కుమార్‌మీద చర్య తీసుకోలేదు, ఆయనమీద చర్య తీసుకోకపోగా మళ్లీ ఆయన డి.డి. ,సోషల్ వెల్ఫేర్‌గా ప్రమోషన్ పొంది అక్కడ కూడా కోట్లాది రూపాయలు తిన్న సందర్భాలు ఉన్నాయి. ఈరకంగా మీరు కేవలం హైదరాబాదు జిల్లాలోనే 20 నాన్–ఎగ్జిస్టింగ్ కాలేజీలను ఐడెంటిఫై చేసారు.స్టేట్‌వైడ్‌గా ఇలాంటివి ఎన్ని ఉన్నాయో ఐడెంటిఫై చేసారా? ఎవరిపై చర్య తీసుకొన్నారు? ........

చైర్మన్ : కంప్లీట్ చేయండి....

శ్రీ డి. నాగేందర్ : నన్ను కంప్లీట్ చేయనివ్వండి. సబ్జక్ట్‌నుంచి డీవియేట్ కావడంలేదు. అవినీతికి పాల్పడిన వ్యక్తులను శిక్షించవలసిన అవసరం ఉంది, ఈ బాధ్యత ప్రభుత్వంమీద ఉంది. ఈ విషయంలో హైదరాబాదులోని సి.సి.ఎస్. వారుగాని, పేర్వారం రాములుగానీ ఇమడియట్‌గా స్టెప్స్ తీసుకొన్నారు కాబట్టే 21 మందిని మనం పట్టుకోగలిగామని చెప్పకతప్పదు. అయితే కొందరు అమాయకులను కూడా పట్టుకవచ్చారు. భద్రుక కాలేజీలో చదివే ఒక విద్యార్థిని కూడా పట్టుకవచ్చారు. ఆయనకు దీనితొ ఎలాంటి సంబంధం లేదు. డి. శంకర్ అనే వ్యక్తి కొడుకుకు అతడు కాలేజ్‌మేట్ అని పట్టుకువచ్చి అరెస్టు చేసారు. వంద మంది నేరస్థులు తప్పించుకున్నా తప్పులేదు కాని ఒక అమాయకుణ్ణి శిక్షించే నైజం మన సమాజానికి కాదనే విషయం ఆలోచించాలి.వ నేరస్థులను శిక్షించండి, కాని కాలేజీలో చదువుకొనే పిల్లవాడిని పట్టుకుపోయి అరెస్టు చేయడం మంచిదికాదు. అతనిని హరాస్‌వ చేయడంలేదు కాని విషయం మీ దృష్టికి తెస్తున్నాను. నేను కోరేది ఒకటే, ట్యూషన్ ఫీజుల విషయంలోగాని, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల విషయంలోగాని ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రమోషన్ ఇచ్చి పంపిన సంతోష్ కుమార్‌పై ఏం చర్య తీసుకొంటారు? ఒక్క డిపార్ట్‌మెంటే కాదు, పే అండ్ ఎకౌంట్స్‌నుంచి మొదలుకొని, ఫైనాన్స్

డిపార్ట్‌మెంట్ మొదలుకొని బ్యాంకుల అధికారులు కూడా ఇందులో ఇన్‌వాల్వ్‌అయిన సందర్భాలు ఉన్నాయి. వారి మీద చర్యలు తీసుకోవాలి. నేను ఎవరిమీదా వ్యక్తిగత ఆరోపణలు చేయడంలేదు. స్కాలర్‌షిప్‌ల మొదలైన వాటికొరకు ఈ శాఖకు 1300 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఆ డబ్బు దుర్వినియోగమైంది కాబట్టి అలాంటి వ్యక్తులమీద చర్య తీసుకోవలసిందిగా కాంగ్రెస్ పార్టీ తరఫున మరొకమారు కేటగారికల్‌గా డిమాండ్ చేస్తున్నాం, మీరు హౌజ్ కమిటీని వేయండి, వాస్తవాలు బయటకు వస్తాయి.

మ. 2.00

••డా. జి . చిన్నారెడ్డి – అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్తుతూ, స్కాలర్‌షిప్పు స్కామ్‌లో ప్రధాన నిందితుడు అయిన శ్రీ మోత్యానాయక్ గారు మహబూబ్‌నగర్ జిల్లాలో వుండె కొంత మంది కాంగ్రెస్ నాయకులకు దగ్గర చనువు వుందని చెప్పారు . నా పెరుకూడా చెప్పారు . నేను మోత్యానాయక్ అంత పెద్ద మనిషితో చనువు వుండె అంత పెద్ద మనిషిని కాలేదు . ఆయన చాలా పెద్ద మనిషి కాబట్టే తెలుగుదేశంలో వుండె చాలా మంది పెద్దలకు ఈ స్కాలర్‌షిప్పు డబ్బులు ముట్టచెప్పారు . ఎన్నికలకు ముందు టికెట్ రావడానికి ఎన్ని లక్షల రూపాయలు జిల్లాలో వున్న సీనియర్ నాయకులకు, తెలుగుదేశం నాయకులకు , మంత్రులుగా వున్నవారికి ఇచ్చారు? ఎంత డబ్బు ఇచ్చారు – అది మంత్రిగారు బయట పెడితె బాగుంటుందని మనవి చేస్తున్నాను . శ్రీ జైపాల్ రెడ్డిగారు మోత్యానాయక్‌కు ద గ్గరగా వున్నారని అన్నారు . కావచ్చు కాదు అనడం లేదు . ఒకప్పుడు వుండవచ్చు. అయితే అతన్ని అరెస్టు చెయ్యడంలో జైపాల్ రెడ్డి గారు అభ్యంతరం చెప్పారు, వెంటనే అరెస్టు చేయవచ్చు కదా? ఎవరు అడ్డు రాలేదు కదా? ఎందుకు ప్రభుత్వం జాప్యం చెస్తున్నది? ఇవన్ని కథలు చెప్పకుండా మీరు సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా ను .

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి – అధ్యక్షా, ప్రభుత్వం ఏమో మొత్తం మీద చాలా కష్టపడ్డాం – మొత్తాన్ని బయటకు లాగాం – చాలా ఎఫెక్టివ్‌గా, చాలా సమర్థవంతంగా మా ప్రయత్నాలు వుండబోతున్నాయని చాలా గట్టిగా చెప్పారు . ఇంతగా చెప్పినా, ఈ ఒక్క ఇష్యూలోనే మీరు తయారుచేసిన నోటులో – ఈ హౌసులో చర్చ సందర్భంగా ఇచ్చిన నోటులో రెండు చోట్ల ఎంత క్యాలస్‌గా తయారు చేశారో చూడండి? పేజి నెంబరు రెండులో " So far 24 accused have been identified out of which 21 have been arrested and 3 are absconding." అంటారు ఇక్క డ. పేజీ నెంబరు 7లో , లాస్టు పేజీలో , సెకండు పేరాలో 5 వ లైనులో " All the culprits have been arrested ". చాలా కష్టపడి లాప్‌టాప్ కంప్యూటర్లు , హైటెక్ గవర్నెన్సు అంతా చేసి, ఇది అధ్యక్షా పరిస్థితి . ఒక్క చోట కుడా రాజకీయం చేయాలని ప్రయత్నం చేయడం లేదు మేము . We are only here to do our duty as a responsible opposition party. మొత్తం మీద ఈ కేసులో ప్రధానంగా మోత్యానాయక్, శంకరరావు, సంతోష్‌కుమార్ కాకుండా మిగతా వారు చి న్న దొంగలు కూడా కనబడతారు . దీంట్లో సంతోష్‌కుమార్‌కు సంబంధించి 104 ప్రాపర్టీస్‌ను ఐడెంటిఫై చేశామని, ఆ ప్రాపర్టీస్ అన్యాక్రాంతంగా వచ్చాయి కాబట్టి, సీజ్ చెసి, హండ్ ఒవర్ చెసె ప్రయత్నాలు చేస్తున్నారు – మంచిదే కాదు అనడం లేదు . కాని ఇది,సంతోష్‌కుమార్‌పై అప్పటి ఎసిబి . డైరెక్టరు జనరల్ శ్రీ పెర్వారం రాములు, ప్రెజెంటు డిజిపి వారు తెలిపిన ప్రకారం, వారంతట వారు సూమోటొగా రే డ్ చేయలేదు . అంతకు ముందు ఇన్‌కం టాక్సు వారు రేడ్ జరిపితే, దాని తరువాత ఎసిబి రేడ్ కూడా జరిగితే ఆరు కోట్ల రూపాయలు ఆస్థులు అప్పటికే ఇతనికి ఉన్నట్లు – సంతోష్‌కుమార్‌కు సంబంధించినట్లు కనుగొన్నారు . ఇది ది . 22.3.2002 న జరిగింది . నేను అడుగుతున్నాను . ఆ ఆరు కోట్ల రూపాయల ఆస్థులు ఎలా వచ్చాయి అనే విషయాన్ని గట్టిగా, కూపీ లాగి వుంటె మొత్తం బయటకు వచ్చేది కాదా? ఎందుకు ఈ కార్యక్రమం చేయలేకపోయారు . హైటెక్ గవర్నమెంటు జవాబు చెప్పాలి . ఇది ఏదో కెవలం ప్రిమెట్రిక్ స్కాలర్‌షిప్పులకు సంబంధించిన స్కామ్ మటుకు అయితే సంతోష్‌కుమార్ విషయంలో 19.5 కోట్లు అనుకుందాము . రెండు సంవత్సరాల క్రితం ఎఎస్‌డబ్లువొగా వుంటె, ఆరు కోట్ల రూపాయలు ఆస్థులు దొరికిన ఈ పెద్ద మనిషి ఈ రెండు సంవత్సరాలులో సెస్పండు కాలేదు, ట్రాన్సుఫర్ కాలేదు . ఎఎస్‌డబ్లువొ . నుంచి డిఎస్‌డబ్లువొ గా ప్రమోట్

•• As asterisk before the name indicates confirmation by the Member

అయ్యారు . అంత కంటె ఎక్కువగా డిప్యూటీ డైరెక్టర్‌గా డబుల్ ప్రమోషన్ ఇచ్చారు . ఎవరి దగ్గర అయినా ఆరు కోట్లు – ఒక చిన్న ఉ–ద్యోగస్థుని దగ్గర దొరికితే, రెండు సంవత్సరాలలో అతనికి ఏ విధంగా వచ్చిందనే విషయాన్ని గమనించాలి . కూపిలాగే ప్రయత్నంచేయకుండా డబుల్ ప్రమోషన్ ఇచ్చారు . ఈ సందర్భంగా నేను అడుగుతున్నాను . దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం ఎసిబి రిపోర్టు ఇచ్చింది . 39 మంది ఐఎఎస్, ఐపిఎస్‌కు సంబంధించి వీరి మీ ద కెసులు వున్నాయి, ప్రాసిక్యూట్ చేయడానికి పర్మిషన్ ఇవ్వాలని అడిగితే ఇవ్వలేదు . ఆ ఫైలును ఎందుకు తొక్కి పెట్టారు . తొక్కిపెట్టిన విషయం వాస్తవమాయని అడుగుతున్నాను . ఎందుకు ఇట్లా చేస్తున్నారు . వారిని ప్రాసిక్యూట్ చేయకుండా ప్రమోషన్స్ ఇస్తుంటె, ఎలా వుంటుందో ఆలోచన చేయాలి . మొత్తానికి, సంతోష్‌కుమార్, మోత్యానాయక్ మీకూ, వారికి వున్న లింకులు వింటుంటె, భయం వేస్తోంది అధ్యక్షా . శంకరరావు అనేవారు మీ దగ్గర, ఫార్మర్ సి .ఎం . పేషీలో నర్సింహారావుగారి దగ్గరి బందువు, బావమరిదో నాకు తెలియదు . తరువాత అంజయ్య అనే మరొకరు రాజయ్య , ఎంపి . గారి బ్రదర్ . ముఖ్యమంత్రిగారితోబాటు ఫొటోలు దిగడమె తప్పు – మీరు ఎక్కడ ఫొటోలు దిగడం లేదు అంటున్నారు . ముఖ్యమంత్రిగారితోబాటు మోత్యానాయక్ కూడా ఎలక్షన్ మీటింగులలో వున్నారు . He, being an employee had addressed the election meeting along with the Chief Minister. చెప్పండి అధ్యక్షా, ఒకచోట జోద్‌పూర్ సూటు, ఒకచోట సఫారి సూట్, బ్రహ్మాండమైన కళంకారి సిల్కు పంచా కట్టి, పైన ఒక పచ్చ కండువా వేసి మీ పక్కన ఎలక్షన్ మీటింగులో పాల్గొన్నారు . అది ఎందుకో స్కామ్ లో వుంటూ, చాలా దగ్గరగా వుంటారు . దొంగనోట్లు ముద్రించిన రామకృష్ణుడు సన్నిహితుడు కాదా,మీ పార్టీకి డబ్బులు ఇచ్చిన వారు కాదా? కొల్లా మోహన్ కూడా సైట్ మని పెమెంటు చెశారా లెదా? చార్మినార్ బ్యాంకు ఛైర్మన్ మి పార్టికి డబ్బులు ఇవ్వలెదా? వీరందరూ మీకు దగ్గరగా వుంటారు . ఇంత దగ్గరగా వుండడానికి కారణాలు ఏమిటి? 39 మంది ఐఎఎసం, ఐపిఎస్ అధికారులను ప్రాసిక్యూట్ చేయాలని ఎసిబివారు అడిగితే దాన్ని పట్టించుకోవడం లేదు . అవినీతిపరులకు మీరు సహాయం చేస్తున్నారు అనే విషయాన్ని మీరు చేసే కార్యక్రమాల వల్ల ప్రజలకు సిగనల్స్ పోతున్నాయి . దయచేసి గమనించండి? ప్రిమెట్రికం స్కాలంషిప్పులో రు . 19.5 కోట్లు , పోస్టుమెట్రిక్ లో మెరొక నాలుగు కోట్లు , ట్యూషన్ ఫిజులో 12 కోట్లు వున్నాయి . 2000 సంవత్సరంలో ఈ సంతోష్‌కుమార్ ను ఎసిబి రెడ్ చెసిన సమయంలో మొత్తం కూపీ లాగి వుంటె అప్పుడే తెలిసేది .
మ. 2.10

ఇప్పటికి తెలుస్తోందేమో, ఇదంతా కలసి ఒక జిల్లాలోనే ఇంత జరిగింది, మిగతా 22 జిల్లాలలో ఇంకెంత జరిగిందో అనేది ఇప్పుడు ఆరాకి ప్రయత్నం చేస్తున్నారట. అదెంత ఉందో దేవుడికి తెలియాలి. ఇవన్నీ తెలియడానికి, ముఖ్యమంత్రిగారికి డైరెక్ట్‌గా సంబంధం లేదని అనవచ్చు కానీ , మీ ప్రభుత్వానికి సంబంధించి ఇన్ని ఆరోపణలు వస్తున్నాయి కనుక వైకేరియస్ రెస్పాన్సిబిలిటీ లేదా? హెడ్ ఆఫ్ ది అడ్మినిస్ట్రేషన్‌గా తప్పనిసరిగా మీకు వైకేరియస్ రెస్పాన్సిబిలిటీ ఉంది. కనీసం మిమ్మల్ని మీరు క్లియర్ చేసుకోడానికి హౌస్ కమిటీకి ఎందుకు ఒప్పుకోరు? దీని వల్ల మీరు ఇప్పుడు చెబుతున్న, ఫాస్ట్ ట్రాక్ కోర్ట్, స్పెషల్ కోర్ట్, ఇంకేదయినా గట్టిగా పని చేయగలుగుతుందో దానిని హౌస్ కమిటీ సజెస్ట్ చేస్తుంది . మిగతా జిల్లాలలో ఇటువంటి పరిస్థితులు ఏవయినా ఉన్నా వాటిని కూపీ లాగవచ్చు లేదా మళ్లీ మళ్లీ ఇటువంటి కార్యక్రమాలు జరగడానికి వీలు లేకుండా రికమెండ్ చెయ్యవచ్చు. ఎట్టి పరిస్థితిలోను ప్రిస్టేజ్‌కు పోవద్దు. భేషజానికి పోవద్దు. ఈ రకంగా స్కామ్ చేసే వారు మీకు దగ్గరగా ఉంటున్నారు. మీకు, వారికీ మాగ్నటిక్ అట్రాక్షన్ ఏదో ఉండి ఉంటుంది. ఇటువంటి పరిస్థితులకు, అధికారంలో ఉన్న వారు దూరంగా ఉండవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది. హౌస్ కమిటీకి ఒప్పుకోవాలని మరొకసారి కోరుతున్నాను. స్పెషల్ కోర్టు కూడా ఖచ్చితంగా టైంబౌండ్ ప్రోగ్రాం ప్రకారం యాక్ట్ చెయ్యవలసి ఉంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, ఈ స్కామ్స్ విషయం మన దృష్టికి వచ్చింది. ఇంకా ఇటువంటివి మన దృష్టికి రానివి ఎన్ని ఉన్నాయో తెలియదు. ఒక సారి బయటకు వస్తే కానీ చాలా విషయాలలో దొరలుగా కనిపించే వారు దొంగలు అనే విషయం బయట పడితే తప్ప తెలియని పరిస్థితి. ముఖ్యమంత్రిగారు హౌస్ కమిటీకి సరేనని యాక్సెప్ట్ చేశారు.

(ఇంటరప్షన్)

మాట్లాడనివ్వండి. చెప్పారండీ? వెయ్యకపోతే వెయ్యలేదని వారు చెబుతారు. వారు ఇక్కడే ఉన్నారు కదా? హౌస్ కమిటీ అనేది స్పెషల్ కోర్టుకు అడ్డం రాకుండా ఉండాలి. సైమల్టేనియస్‌గా ఈ రెండూ జరిగేట్లుగా ఉంటేనే వెయ్యాలి. స్పెషల్ కోర్టుకు టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టి, వారికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసి, నిందితులకు పనిష్మెంట్ దొరికేలా చెయ్యాలని మా పార్టీ తరఫున కోరుతున్నాను. హౌస్ కమిటీ వేస్తే, స్పెషల్ కోర్టు ప్రొసీడింగ్స్‌కు అడ్డం రాకుండా చూడాలని మా అభిప్రాయం. అటువంటివి మిగతా డిపార్ట్‌మెంట్స్‌లో కానీ మిగతా చోట్ల ఎక్కడ స్కాలర్‌షిప్స్ ఉన్నాయో, వాటి విషయంలో ఒకేసారిగా ఆలోచించడానికి హౌస్ కమిటీకి టర్మ్స్ అండ్ కండిషన్స్ పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, రెండు, మూడు ఇష్యూస్ ఉన్నాయి. వివరాలు ఇచ్చాము. ఒకటి, సంతోష్ కుమార్ విషయంలో రకరకాలుగా మాట్లాడుతున్నారు. వాస్తవంగా ఇతనిపై 18.3.2000లో ఈ కేసు రిజిస్టర్ అయింది. తరువాత వేరియస్ ఎంక్వయిరీస్ అయిన తరువాత, అతను సుప్రీంకోర్టుకు వెళ్లాడు. ముందు మే, 2000లో హైకోర్టులో ఫైల్ చేశారు. అక్కడ నుంచి హైకోర్టులో స్టే వచ్చిన తరువాత వెకేట్ చేయించడం జరిగింది. 28, ఏప్రిల్, 01న హైకోర్టు క్వాష్ చేశారు. సెప్టెంబర్, 01లో మరొక క్రిమినల్ పిటిషన్ హైకోర్టులో వేశారు. ఎఫ్ ఐ ఆర్ డిస్మిస్ చెయ్యాలని వేశారు. ఆ పిటిషన్‌ను అక్టోబర్, 2001లో డిస్మిస్ చేశారు. 2002లో అతను స్పెషల్ లీవ్ పిషన్ ఎఫ్.ఐ.ఆర్ క్వాష్ చెయ్యాలని వేశారు. అక్కడ దాని మీద ఎ.సి.బి. వారు ఫైల్ చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నారు. రమేష్‌నాయుడు గురించి చెప్పారు. రాజకీయాలు మాట్లాడవచ్చు కానీ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే చాలా బాగుంటుంది. చాలా సందర్భాలలో చెప్పాము. ఎప్పుడు అవకాశం దొరికితే అప్పుడు ఏ విధంగా బురద జల్లాలి అనే ఏకైక కార్యక్రమ తప్ప మరేం లేదు. ఎం.ఎస్. రమేష్‌నాయుడు, ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎసిబి, సిటీ రేంజ్-11లో ఉంటే, ఈ కేసు ఇచ్చారు. ఆ మధ్యన ఆయనకు 15 రోజులు ట్రాన్స్‌ఫర్ అయితే, అ 15 రోజులు ఎవరికీ ఎలాట్ చెయ్యకుండా, ఈ కేసు వారి వద్దనే ఉంది. ఆ ఇన్ఫర్మేషన్ డిపార్ట్‌మెంట్‌కు ఉందో, లేదో తెలుసుకుని, ఎవరు ప్రమోట్ చేశారు, ఎవరు పోస్టింగ్ ఇచ్చారు అనేది తెలుసుకుని, యాక్షన్ తీసుకోవాలని సెక్రెటరీకి చెప్పాము. చర్య తీసుకుంటున్నాము. ఈ కేసు ఉంది. రాజశేఖర రెడ్డిగారు ఎంత తాపత్రయపడుతున్నారంటే, వారికి ఎప్పుడు బురద జల్లాలి అనే కార్యక్రమం తప్ప మరొకటి కనిపించదు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః ఇన్ని కోట్లు తింటే బురద జల్లే కార్యక్రమ అంటారేం.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః కూర్చోవయ్యా. కేసు నేను ఎంక్వయిరీ చేయించాను. కనీసం మీ పార్టీ వారు ఎవరూ కూడా దీని గురించి ప్రెస్‌లో మాట్లాడలేదు. అట్లాగని మీరు కొల్యూడ్ అయ్యారని నేను అనను. రాజశేఖర రెడ్డిగారు ఫోటోల గురించి చెప్పారు. అతనితో జైపాల్‌రెడ్డిగారు కూడా ఒక మీటింగ్‌లో ఉన్నారు. అతను అడ్రస్ చేశాడు. జడ్.పి.టి.సి సభ్యులుగా ఒకరు కంటెస్ట్ చేశారు. అతను రాజీనామా చేశారు. అది యాక్సెప్ట్ చెయ్యకుండానే జడ్.పి.టి.సికి పోటీ చేశారు. సిస్టమ్‌లోనే లొసుగులున్నాయి. వాటిని ఉపయోగించుకుని ఈ వ్యక్తులు ఈ విధంగా చేస్తే, మనందరం ఆలోచించి, ఏ విధంగా టైటెన్ చెయ్యాలనేది ఆలోచించాలి. హౌస్ కమిటీ వెయ్యండి, మీ మీద వచ్చింది అన్నారు. రాజశేఖర రెడ్డిగారు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. ఈ ప్రభుత్వం ఎక్కడ అవినీతి జరిగినా, ఎవరు చేసినా వదిలి పెట్టదు. మీరు ఒకవేళ సపోర్ట్ చెయ్యాలనుకున్నా, ఈల్డ్ అయ్యే పరిస్థితి లేదు. మీరు ద్వంద్వ వైఖరితో మాట్లాడుతున్నారు. ఎప్పుడంటే అప్పుడు కావాలని అంటున్నారు. ఈ కేసును డైల్యూట్ చెయ్యాలని చూస్తున్నారు. ఇంద్రసేనా రెడ్డిగారు బాగా చెప్పారు. కేసు డైల్యూట్ కారాదని అన్నారు. మేము కూడా కొన్ని రిఫార్మ్స్ తీసుకున్నాము. మంచి సజెషన్స్ వస్తాయని నేను కూడా కూర్చున్నాను. మంచి సజెషన్స్ వస్తే విని, వాటిని ఇంప్లిమెంట్ చేద్దామంటే,

డైల్యూట్ చెయ్యడానికి, బురద జల్లడానికి చూస్తున్నారు. ప్రభుత్వం చాలా సీరియెస్‌గా ఉంది. ఇప్పటికే కొన్ని రిఫార్మ్స్ చేస్తున్నాము. ఎస్.సి, ఎస్.టి, బి.సిల స్కాలర్‌షిప్స్ ఏ విధంగా.....

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా....

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః రఘువీరా రెడ్డిగారు వారి రన్నింగ్ కామెంటరీ తగ్గించాలి. వాస్తవాలు తెలుసుకోండి. రన్నింగ్ కామెంటరీ తగ్గిస్తే సభ్యతగా ఉంటుంది. ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము. ఈ కేసులో వారి ప్రాపర్టీస్ ఎటాచ్ చెయ్యాలని నిన్న కూడా హోం డిపార్ట్‌మెంట్ జి.వొ ఇచ్చింది. స్పెషల్ కోర్టుకు నేను పర్మిషన్ ఇచ్చాను. నియామకం చెయ్యాలని చెప్పాము. దానికి టైంబౌండ్ ప్రోగ్రాం పెడుతున్నాము. మూడు విషయాలు స్పష్టంగా చెప్పాము. పే అండ్ ఎకౌంట్స్, ఎస్.సి, ఎస్.టి డిపార్ట్‌మెంట్స్‌లో ఎవరయితే ఇన్‌వాల్వ్ అయి ఉన్నారో, వారి అందరి మీద చర్య తీసుకుని, సెక్షన్ 311 క్రింద ఉద్యోగాల నుంచి రిమూవ్ చెయ్యాలని చెప్పాము. ఆస్థులు ఎటాచ్ చెయ్యాలని చెప్పాము. ఇన్‌వాల్వ్ అయిన వారికి ఇంప్రిజన్‌మెంట్ రావాలి. క్రిమినల్ ప్రాసిక్యూషన్ చెయ్యాలని స్పష్టంగా చెప్పాము. ప్రభుత్వం ఓపెన్‌గా ఉంది. రాష్ట్రంలో ఉండే అన్ని కాలేజీలలో స్టూడెంట్స్‌ను కంప్యూటరైజ్ చెయ్యాలని చెప్పాము. వెల్‌ఫేర్ హాస్టల్స్‌లో బయో మ్యాట్రిక్ పరికరం పెట్టాము. 12, 20 కాలేజీలు అసలు లేకుండానే ఉన్నట్లు చూపుతున్నారు. కొన్ని చోట్ల కొందరు స్టూడెంట్స్ ఎన్‌రోల్‌మెంట్ లేకుండానే బోగస్ వచ్చే అవకాశం ఉందని, బ్యాంకుల ద్వారా చెక్స్ పంపాలని చెప్పాము. పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌ను బ్యాంక్ ద్వారా డిస్ట్రిబ్యూట్ చెయ్యడం, సోషల్ వెల్‌ఫేర్ హాస్టల్స్‌లో బయోమ్యాట్రిక్ పెట్టి ఫింగర్ ప్రింట్స్ తీసుకుని, ప్రతి రోజూ అటెండెన్స్ తీసుకోవడం, బోగస్ లేకుండా అవాయిడ్ చెయ్యడానికి అనేక చర్యలను ఈ రకంగా తీసుకోవాలని డిపార్ట్‌మెంట్‌కు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాము. ఈ రకంగా పైలెట్ ప్రాజెక్ట్ క్రింద 200 హాస్టల్స్ తీసుకున్నాము. 15 నుంచీ వర్కవుట్ అవుతుంది. 4000 హాస్టల్స్ ఉన్నాయి. అన్ని చోట్ల పెట్టాలని స్పష్టంగా చెప్పాము. స్కాలర్‌షిప్స్ శాంక్షన్ విషయంలో నర్సింహయ్య గారు చెప్పారు. ఎం.ఎల్.ఎలను పెట్టమన్నారు. అది వర్కవుట్ అవుతుందని అనుకోవడం లేదు. ప్రభుత్వానికి పట్టింపు లేదు.

మ. 2.20

ఎక్కడ అన్యాయం జరిగినా దానిపైన చర్యలు తీసుకోవాలనుకుంటున్నాము. వెల్‌ఫేర్ హాస్టల్స్‌లో కాని, స్కాలర్‌షిప్స్‌లో కాని ఇంకా మెరుగుపరచడం కోసం మీరు అందరూ కూర్చుని సూచనలు ఇస్తే తప్పకుండా హౌస్ కమిటీ వేసి ఆ రికమెండేషన్స్ తీసుకుని వాటిని అన్నిటిని ఇంప్లిమెంట్ చేస్తాము. ఒక పక్క హౌస్ కమిటీకి ఒప్పుకుంటున్నాము. ఇంకో పక్క స్పెషల్ కోర్టు ద్వారా ఎవరైతే ఉద్యోగులు ఉన్నారో వారి ఉద్యోగాలు పోవడమే కాకుండా, వారికి సీరియస్ పనిష్‌మెంట్ ఇచ్చి వారి ఆస్తులను మొత్తం రికవర్ చేసి, ఎవరు ఇన్వాల్వ్ అయి ఉన్నారో వారి అందరిపైన చాలా సీరియస్ యాక్షన్ తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను. దయచేసి సభ్యతగా ఉండండి. ఇంకా బురద చల్లే కార్యక్రమం మానుకోవాలని మరొకసారి మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

DR. Y.S. RAJASEKHAR REDDY: I want to clarify. The Government has come forward to constitute a House Committee. We are happy about it. దీనికి సంబంధించిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సెస్, ఎట్ ది ఎర్లియస్ట్ పూర్తి అయ్యేట్లు చూసి ఫ్యూచర్‌లో ఇలాంటివి జరగకుండా ఉండేట్లు తగు విధమైన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. దానితో బాటు 4 సంవత్సరాల క్రితం ఎసిబి ఫైల్ 39 మంది ఐఏఎస్, ఐపిఎస్ ఆఫీసర్స్ పైన ఉన్నదానిని కనీసం ఇప్పటికైనా బయట పెట్టమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఐఏఎస్ కాని, ఐపిఎస్ కాని లేకపోతే ఎవరైతే ఏసిబి ఎంక్వయిరీలో ఉన్నారో వాటి మీద ఎంక్వయిరీ జరుగుతున్నాయి. 39, 40 అని వారు చెబుతున్నారు. అది గవర్నమెంటాఫ్ ఇండియా ప్రొసీజర్. ముందుగా వాళ్లు ప్రిలిమినరీ ఇన్వెస్టిగేషన్ చేయాలన్నా గవర్నమెంట్ పర్మిషన్ తీసుకోవాలి. అది తప్ప ఇంకొకటి కాదు. ఐఏఎస్, ఐపిఎస్ మాత్రం ఏవైతే ఆ కేసులు వస్తున్నాయో వాటిని ఎప్పటికప్పుడు ఎంక్వయిరీ చేయమంటున్నాము. యాక్షన్ తీసుకుంటున్నాము. దానికి ప్రొసీజర్ ఉంది. ఆ ప్రొసీజర్ ప్రకారం యాక్షన్ తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను.

(అంతరాయం)

చైర్మన్:- గవర్నమెంటాఫ్ ఇండియా పర్మిషన్ కావాలి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:-ఆ ఫైలు మీ దగ్గర పెట్టమనండి.

(అంతరాయం)

SRI K. VIDYADHARA RAO: Point of order, sir. My good friend Mysoora Reddy also knows it. The opposition has demanded for a House Committee to enquire into the scam. The Leader of the House has readily agreed for a House Committee. The issue has ended and you should have adjourned the House. It is already 2.30 p.m. అల్సర్ పేషెంట్స్ చాలామందిమి ఉన్నాము. ఇంకా ఇబ్బంది పెడితే ఎలా? The issue is closed and where is the need for extending the scope of the discussion?

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- అధ్యక్షా, ఇదే హౌస్‌లో గతంలో ఒక ఐఏఎస్ అధికారి మీద నేను ఫైలు క్లియర్ చేస్తాను అని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. వారి దగ్గర లిస్టు లేకపోతే నా దగ్గర లిస్టు ఉంది. ఐఏఎస్, ఐపిఎస్ ఆఫీసర్స్ మీద. దానిని మీ వద్ద టేబుల్ మీద పెట్టమంటే పెడతాను.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య:- అయ్యా మీరు చెప్పింది ఏసిబి ఎంక్వయిరీకి సంబంధించి ఇంతకు ముందు రాములు గారు ఇచ్చింది క్లియర్ రిపోర్ట్ ఉంది. గవర్నమెంటాఫ్ ఇండియా ముందు ఈ ఎంక్వయిరీ కోసమని చెప్పి పర్మిషన్ కోసం అడిగారు. దాదాపు ప్రిలిమినరీ ప్రాసెస్ అయిపోయింది. కాని ఆ ఫైలు మాత్రం కదలడం లేదు అన్నది నిజం. ఇక్కడ ఏసిబి ఎంక్వయిరీ అయినప్పుడు రాములు గారు ఉన్నారు. వారిచ్చిన రిపోర్టులోనే రంజీవ్ ఆర్. ఆచార్య నేను పేరు కూడా మెన్షన్ చేశాను. ఆ వేసిన ఛార్జిషీటులో ఈ మాటలు పాయింటెడ్‌గా ఉన్నాయి. ఆ ఛార్జిషీటు కాపీ తమకు కావాలంటే పంపించమంటే పంపిస్తాను.

CHAIRMAN: The House is adjourned to meet at 8.30 a.m. on Monday, the 22nd July, 2002.

(Then the House adjourned at 2.25 p.m., to meet again at 8.30 a.m. on Monday, the 22nd July, 2002.)